**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల కోడ్ నేపధ్యంలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని విఐపి బ్రేక్‌లో దగ్గరగా వీక్షించే సిఫార్సులేఖలు రద్దుచేయడంతో ప్రముఖులు శ్రీవాణి ట్రస్ట్ విఐపి బ్రేక్‌పై ఆధారపడుతున్నారు. గతంలో ఆఫ్‌లైన్‌లో రోజువారీగా 500 టిక్కెట్లు మాత్రమే(శ్రీవాణి విఐపి బ్రేక్ 10వేలు రూపాయలు విరాళం, రూ.500టిక్కెట్)జారీచేసేవారు. మార్చి 15న కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల కోడ్ అమలుచేయడంతో పూర్తిగా టిటిడి సిఫార్సులేఖలు రద్దుచేసింది. వాటి స్థానంలో ప్రముఖులకు ఎలాంటి రాజకీయ సిఫార్సులతో సంబంధం లేకుండా శ్రీవాణి విఐపి బ్రేక్ టిక్కెట్లను అపరిమితంగా(రోజుకు ఎంతమంది భక్తులు వచ్చి అడిగినా )జారీచేసేలా టిటిడి నిర్ణయించింది. ఇందుకు తగ్గట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి క్రిందిస్థాయి ఉద్యోగులకు సూచనలుచేశారు. ఈ దర్శనాలు కలిగిన భక్తులను ఆనందనిలయంలో కులశేఖరపడి వద్దకు అనుమతించి ,శ్రీవారిని దగ్గరగా కన్నులారా సంతృప్తిగా దర్శనం చేసుకునే భాగ్యం కలిగింది. ఈ నేపధ్యంలో మార్చి 16వతేదీ నుండి పూర్తిగా దర్శనాలకు సంబంధించి సిఫార్సులు రద్దయ్యాయి. దీంతో ప్రముఖులు అందరూ శ్రీవాణి ట్రస్ట్ విఐపి బ్రేక్ దర్శనాలకు డిమాండ్ పెరిగింది. 15రోజులకుగాను 22,752మంది భక్తులు శ్రీవాణి బ్రేక్ దర్శనం టక్కెట్లు కొనుగోలు చేసినట్లు టిటిడి వర్గాల సమాచారం. ఈ టిక్కెట్ల కొనుగోలు ద్వారా టిటిడికి 22.75కోట్ల రూపాయలు అదనంగా ఆదాయం చేకూరింది. సిఫార్సులు రద్దు కావడంతో ప్రముఖులు, ఆర్థికంగా ఉన్న భక్తులకు స్వామివారి దర్శనాలు ఇబ్బంది లేకుండా చూసేలా టిటిడి శ్రీవాణి విఐపి బ్రేక్‌ను ఆఫ్‌లైన్‌లో అపరిమితంగా జారీచేసేలా తీసుకున్న నిర్ణయం సత్ఫలితాలనివ్వడమేగాక టిటిడికి అదనపు ఆదాయంకూడా తీసుకు వస్తోంది. రానున్న రెండునెలలు మరింతమంది శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఎన్నికల కోడ్ అమలుతో వెంకన్నకు ఆదాయం పెరిగింది.

## 25 నాటుతుపాకులను స్వచ్ఛందంగా పోలీసులకు అప్పగించిన గిరిజనులు

**కాజవొమ్మంగి, మార్చి 31, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల రెండు పోలీస్‌స్టేషన్ల పరిధిలో 25 నాటు తుపాకులను గిరిజనులు స్వచ్ఛందంగా పోలీసులకు అప్పగించారని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సన్యాసినాయుడు అన్నారు. ఆదివారం జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ టి.రఘునాధరావు అధ్యక్షతన జరిగిన పాత్రికేయులు సమావేశంలో సిఐ మాట్లాడుతూ మారేడుబాక, వంచంగి, ఒకుర్తి గ్రామాలకు చెంది 8 నాటుతుపాకులను ఆదివారం స్వచ్ఛందంగా పోలీసులకు అప్పగించారన్నారు. రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌లో ఇదే రోజున లక్కవరప్పాడు గ్రామానికి చెందిన రెండు తుపాకులను స్వచ్ఛందంగా రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్యకు అప్పగించారన్నారు. జిల్లా ఎస్పీతుహిన్ సిన్హా, రంపచోడవరం అడిసినల్ ఎస్పీ జగదీష్ అడహళ్ళిల వారి ఆదేశాలు మేరకు గ్రామాల్లో పోలీసులు విస్తృతంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాల ద్వారా 25 నాటుతుపాకులను అప్పగించినట్లు సిఐ సన్యాసి నాయుడు వెల్లడించారు. లైసెన్స్ లేని తుపాకులు, నాటు తుపాకులు ఇంకా ఎక్కడైనా ఉంటే అప్పగించాలని లేని యెడల వాటితో పట్టుబడితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో సిఐ సన్యాసినాయుడు, ఎస్ఐ టి.రఘునాధరావు, హెడ్‌కానిస్టేబుల్ సుబ్బారావు, రాజకుమార్, గోవిందరాజులు కానిస్టేబుల్ సురేష్ పాల్గొన్నారు.



జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐ సన్యాసినాయుడు

## అచ్చెన్నాయుడికి మాతృవియోగం



**శ్రీకాకుళం, మార్చి 31 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు మాతృమూర్తి, శ్రీకాకుళం పార్ల మెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు నాన్నమ్మ కళావతమ్మ (90) తన నివాసంలో వృద్ధాప్యం కారణంగా ఆదివారం నిమ్మాడలోని తన స్వగృహంలో ఆమె తుది శ్వాస విడిచారు. కళావతమ్మకు సంతానం ముగ్గురు ఆడపిల్లలు, నలుగురు మగపిల్లలు. కళావతమ్మ కుమారులు ఎర్రన్నాయుడు, హరివరప్రసాద్, ప్రభాకరరావు డిఎస్పీ, అచ్చెన్నాయుడు. కళావతమ్మ మృతితో ఆ కుటుంబంతో పాటు గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయింది. ఆమె భౌతికకాయానికి సోమవారం దహన సంస్కారాలు నిర్వహించనున్నారు.

## సామాజిక భద్రత కోసమే పింఛన్ : డిప్యూటీ సిఎం రాజన్నదొర

**సాలూరు, మార్చి 31 ప్రభాతవార్త :** టీడీపీతో పాటు ఆ పార్టీ అనుబంధ పార్టీలు ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వాలంటీర్లు పెన్షన్ లబ్దిదారులు ఇంటికి వెళ్ళి పింఛన్ ఇవ్వకూడదని ఆదేశాలు జారీ చేయడం చాలా దారుణమని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర వ్యాఖ్యానించారు. ఆదివారం ఉదయం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలోని లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో 66 లక్షల మందికి 22 రకాల పెన్షన్లు అందిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి వృద్ధులకు, వికలాంగులకు, అనారోగ్యంతో ఉన్నవారి ఇంటికి వద్దకు వెళ్ళి పెన్షన్ అందించే సౌకర్యాన్ని కల్పించారన్నారు. ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో టీడీపీ నాయకులు, ఆ పార్టీకి చెందిన అనుబంధ పార్టీల నాయకుల ఫిర్యాదు మేరకు ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయం వల్ల పెన్షన్ లబ్దిదారులు చాలా ఇబ్బందులు పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం హయాంలో వృద్దులు వికలాంగులు అనారోగ్యం పాలైన వారు పెన్షన్లు అందుకోవడానికి ఎం డలో రోజుల తరబడి వేచి ఉండా ల్సి వచ్చేదని దానికి బ్రేక్ వేస్తూ ఇప్పుడు జగన్ ప్రభుత్వంలో వాలంటీర్లు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్ళి అందించడం వల్ల ఏ ఇబ్బంది లేకుండా ఉందని తెలిపారు. ఎన్నికల కమిషన్ తీసుకున్న ఈ నిర్ణయం వలన మళ్ళీ పెన్షన్‌దారులు ఇబ్బందులు పడతారని, అందువల్ల ఎన్నికల కమిషన్ పునరాలోచించి వృద్దులకు వికలాం గులకు అనారోగ్యం పాలైన వారికి పెన్షన్ ఇంటి వద్ద తీసుకునే విధంగా ఆలోచన చేయాలని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం రాజన్నదొర డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఒడిశా సరిహద్దు కొటియా వివాదాస్పద గిరిజన గ్రామాలపై మన్యం జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర కోరారు. ఆంధ్రాకు సంబంధించిన గిరిజనులు నివాసం ఉంటున్న కొండ ప్రాంతంలో ఒడిశా అధికారులు మైనింగ్ కోసం తవ్వకాలు చేపట్టడం చూసి గిరిజనులు అడ్డుకుంటే వారిపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. దీనిపై జిల్లా కలెక్టర్, ఎస్పీ,

ఐటీడీఏ పీవో వెంటనే స్పందించాలని ఎందుకంటే ఎన్నికల సమయంలో ఇటువంటి వివాదాలకు తెరతీస్తున్న ఒడిశా అధికారులపై చర్యలు తీసుకునే విధంగా సుప్రీంకోర్టులో కేసులు వేస్తే వివాదాలు జరిగే ఆస్కారం ఉందని ఆయనన్నారు. గతంలో జరిగిన ఎన్నికలలో కూడా గిరిజనులు ఓటు వేయకుండా ఒడిశా పోలీసులు అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టి కంచెలు వేసి అడ్డుకున్నారన్నారు.

ఎన్నికలలో అటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా అధికార యంత్రాంగం ముందస్తుగా ఇక్కడ ప్రత్యేక పోలీసు బలగాలు (ఫోర్స్) ఏర్పాటు చేయాలని కోరారు. అవసరమైతే ఈ సమస్యను చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్ళే విధంగా లేఖ రాస్తానని రాజన్నదొర స్పష్టం చేశారు.



# అసోం సిఎస్‌గా తెలుగు ఐఎఎస్ రవి కోటా

### ఏరికోరి ఎంపిక చేసిన సిఎం హిమంతబిశ్వశర్మ



అసోం సిఎం హిమంతబిశ్వశర్మ



కొత్త సిఎస్ కోటా రవి

**గువాహతి, మార్చి 31:** అసోం రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా చిత్తశుద్ధి, నిజాయితీ పరుడుగా పేరొందిన ఐఎఎస్ అధికారి రవి కోటా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ రవి కోటాను ఎంపిక చేసుకున్నారు. ఆయన ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. మొట్టమొదటిసారిగా ఒక తెలుగు ఐఎఎస్ అధికారి అసోం ప్రభుత్వ కీలక పోస్టును చేపట్టారు. డాక్టర్ రవికోటా 1993 బ్యాచ్ అసోం మేఘాలయ కేడర్ ఐఎఎస్ అధికారి. అమెరికాలోని వాషింగ్టన్ డిసి భారత రాయబార కార్యాలయం నుంచి అతడిని రప్పించుకుని మరీ అసోం అత్యున్నత పాలనాపదవిలో నియమించారు. 30 సంవత్సరాల పాలనాపరమైన సేవల్లో అతని నిజాయితీ సమర్ధవంతమైన ట్రాక్‌రికార్డు కోసం ముఖ్యమంత్రి ప్రత్యేకించి రవి కోటాను ఎంపిక చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కోటపాడు గ్రామానికి చెందిన రవి కోటా అంకిత భావం, నిజాయితీతో అందించిన సేవలకుగాను గోలాఘాట్ రత్న అవార్డును కూడా అందుకున్నారు. 1998 నుంచి 2000 వరకూ రవి అసోంలోని గోలాఘాట్ జిల్లాకు డిప్యూటీ కమిషనర్‌గా పని చేసారు. ఆ సమయంలోనే ఆయన అందించిన అత్యున్నత సేవ లకుగాను ఈ పురస్కారం లభించింది. ఇక డైనమిక్ ముఖ్య మంత్రిగా పేరొందిన అసోం సిఎం హిమంత బిశ్వశర్మ నేతృత్వంలో ఇప్పటికే పలు సాహసోపేతమైన నిర్ణయాలు అమలు అవుతు న్నాయి. 34.22 శాతం ముస్లిం మైనార్టీలున్న రాష్ట్రం అసోంలో బాల్యవివాహాలను ఆపేందుకు 1935 నాటి అసోం ముస్లిం వివాహాలు, విడాకుల నమోదుచట్టాన్ని రద్దు చేసారు. 740 ప్రభుత్వ ముస్లిం మదర్సాలను సాధారణ విద్యాపాఠశాలలుగాను, లక్ష ప్రభుత్వ ఉద్యోగాలకు మార్చాలని నిర్ణయించారు. నిష్పక్ష పాతంగాను, పారదర్శకమైన ఎంపిక ప్రక్రియ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో ముఖ్యమంత్రి కృషిని ఇపుడు అసోం ప్రజలు మెచ్చుకుంటున్నారు.

ఈశాన్యప్రాంత అవసరాల కోసం అసోం ప్రజలు ఇపుడు పొరుగుదేశాలైన భూటాన్, బంగ్లాదేశ్, నేపాల్, మైన్మార్, థాయిలాండ్, చైనాలలో మార్కెట్లను అన్వేషిస్తున్నారు. అసోం ఈశాన్య భారత్‌కు ముఖద్వారం లాంటిది. ఒకపక్క డైనమిక్ ముఖ్యమంత్రి హిమంత్‌బిశ్వశర్మ పాలనపగ్గాలు చేపట్టడం, మరోపక్క అత్యంత నిజాయితీ పరుడయిన ఐఎఎస్ అధికారి రవికోటా ప్రధాన కార్యదర్శిగా రావడంతో రాష్ట్రప్రజలు తమకు మరింత మెరుగైన సేవలు అందు తాయని, రాష్ట్ర అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని ఆశపడుతున్నారు.

# జనసేన రాష్ట్ర ఎన్నికల పర్యవేక్షణ కమిటీ నియామకం

**అమరావతి, మార్చి 31, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తున్న అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో ఎన్నికల పర్యవేక్షణకు అయిదుగురు సభ్యులతో రాష్ట్ర స్థాయి కమిటీని పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నియమించారు. ఈ కమిటీలో బి.మహేందర్‌ర ఎనడ్డి, పి.,పి.హరిప్రసాద్, వేములపాటి అజయ్‌కుమార్, మర్రెడ్డి శ్రీనివాస్, ప్రొఫెసర్ కె.శరత్‌కుమార్ సభ్యులుగా ఉన్నారు. మర్రెడ్డి శ్రీనివాస్ పిఠాపురం నియోజకవర్గం సమన్వయ బాధ్యలు చూడనున్నారు. జనసేన పోటీ చేస్తున్న 21 అసెంబ్లీ , 2 లోక్‌సభ స్థానాల్లో సమాయత్తం కావటం, సమన్వయం, ప్రచార వ్యవహారాలు నుంచి పోల్, బూత్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలను ఈ కమిటీ ఎప్పటికపుడు పర్యవేక్షిస్తుంది. కమిటీ సభ్యులతో ఆదివారం పిఠాపురంలో పవన్ సమావేశమై దిశా నిర్దేశం చేశారు.

## గ్రాండ్ ట్రంక్ మార్గంలో అందుబాటులోకి మరో ట్రిప్లింగ్ విద్యుత్ రైలు మార్గం..

**గుంతకల్లు రైల్వే, మార్చి 31 ప్రభాతవార్త** రాష్ట్రంలోని, దక్షిణ మధ్యరైల్వే విజయవాడ-గూడూరు గ్రాండ్ ట్రంక్ మార్గంలో తాజాగా మరో ట్రిప్లింగ్ విద్యుత్ రైలు మార్గం అందుబాటులోకి వచ్చింది. ఉత్తర, ఈశాన్య ప్రాంతాలకు దక్షిణ భారత ప్రదేశాలను అనుసంధానం చేసే ఈ మార్గంలో నిత్యం పెరుగుతున్న ప్రయాణికులు, సరుకు రవాణా రైళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కీలకమైన 288కిలోమీటర్లు గల ఈ గ్రాండ్ ట్రంక్ రైలు మార్గంలో ఆనందంగా మూడు రైలు మార్గాల నిర్మాణానికి సంబంధించి విజయవాడ-గూడూరు-ట్రిప్లింగ్, విద్యుత్ రైలు మార్గం ప్రాజెక్టును రైల్వే శాఖ 2015-2016 ఆర్థిక సంవత్సరంలో రూ.3,246 కోట్ల రూపాయల వ్యయంతో మంజూరు చేసింది. ఈ మార్గంలో గూడూరు-సింగరాయకొండల మధ్య 127 కిలోమీటర్లతోపాటు, బాపట్ల-నూరారెడ్డి పాలెం మధ్య 74 కిలోమీటర్లను ఇప్పటికే ప్రారంభజంచగా, తాజాగా వినియోగంలోకి వచ్చిన బాపట్ల-సుందూరు 32 కిలోమీటర్లు కలిపి మొత్తం 106 కిలోమీటర్ల ట్రిప్లింగ్, విద్యుత్ రైలు మార్గాన్ని ప్రారంభించింది. దీంతో గ్రాండ్ ట్రంక్ రైలు మార్గంలో విజయవాడ-గూడూరు సెక్షన్‌లో మొత్తం 233 కిలోమీటర్ల మేర మూడవ, విద్యుత్ రైలు మార్గం అందుబాటులోకి రావడంతో ఈ సెక్ష న్‌లో మిగిలి ఉన్న మరో 55 కిలోమీరట్ల ట్రిప్లింగ్, విద్యుత్ రైలు మార్గాన్ని 2024-25 ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేయనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.



గ్రాండ్ ట్రంక్ రైలు మార్గంలో తాజాగా పూర్తి అయిన ట్రిప్లింగ్ విద్యుత్ రైలు మార్గం

## దేశవ్యాప్తంగా రెండోస్థానంలో 'ఎపికి డ్రైవర్‌బాబు' ట్రెండ్

**అమరావతి, మార్చి 31, ప్రభాతవార్త ప్రతినిది:** 'ఎపికి డ్రైవర్ బాబు.. అంటూ బాబుతోనే యువతకు ఉదోనయగాలు అని, బాబుతోనే యువత భవిష్యత్ బాగుంటుంది'.. అంటూ వేల సంఖ్యలో నెటిజన్లు ట్వీట్లు చేస్తున్నారు. ఇపుడే'ఎపికి డ్రైవర్‌బాబు' దేశంలో రెండోస్థానంలో ట్రెండ్ అవుతోంది. జగన్‌మోహన్‌రెడ్డి వల్ల అతలాకుతలమైన రాష్ట్రాన్ని కేవలం బాబు మాత్రమే గాడిలో పెట్టగలరని వేల సంఖ్యలో నెటిజెన్లు ట్వీట్ల వర్షం కురిపిస్తున్నారు.

వార్త

చెడును సహించి ఊరుకుంటే
అది మొత్తం వ్యవస్థనే విషపూరితం చేస్తుంది.

-నెహ్రూ

# ఎన్నికల్లో 'అనర్హత' గుబులు!

ఎన్నికల్లో పోటీచేసి ఆతర్వాత పదవుల కోసం వెంపర్లాడటం నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఔత్సాహికులకు వెన్నతో పెట్టిన విద్యగా మారుతోంది. అయితే ఎన్నికల సంఘం నియమనిబంధనలు పూర్తిగా తెలుసుకోని వారు, తెలిసినా ఏం జరుగుతుందిలే?అన్న నిర్లక్ష్యభావంతో ఉన్నవారు కూడా అధికంగానే ఉన్నారు.సరిగ్గా అలాంటి వారికోసమే ఇప్పుడు ఎన్నికల సంఘం కఠిన నిబంధనలు అమలుచేస్తుండటంతో ఇప్పుడు వారికిదిక్కుతోచని పరిస్థితి ఎదురవుతోంది. ఎన్నికల్లో గెలిచినా గెలవకపోయినా నామినేషన్ చెల్లుబాటు అయితే ఎన్నికలు పూర్తయిన తర్వాత మూడు నెలల్లోపు మొత్తం ఖర్చుల వివరాలు అందచేయాల్సి ఉంటుంది.ప్రజాప్రాతినిధ్య చట్టంపరిధిలో ఈనిబంధనలు కచ్చితంగాఅమలవుతాయి.నేరుగా ఎన్నికల సంఘానికి కాకుండా సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ద్వారా దాఖలు చేయాల్సి ఉంటుంది. లేకుంటే ఆర్వో ఇచ్చిన నివేదికలను అనుసరించి ఎన్నికల సంఘం భవిష్యత్తుల్లో ఎన్నికల్లో పోటీచేసేందుకు వీలులేకుండా అనర్హత వేటువేసే ప్రమాదంకూడాఉంది. ఇప్పుడు లోక్‌సభ, కొన్ని శాసనసభల ఎన్నికల ప్రక్రియలోభాగంగా మొత్తం 1069 మందికిపైగా అభ్యర్థులపై కేంద్రఎన్నికల సంఘం అనర్హత వేటు వేసింది.వీరిలో తెలుగురాష్ట్రాల నుంచికూడా కొందరు ఘనులున్నారు.ఎన్నికల్లో ధరావతు మొత్తం నుంచి ప్రక్రియ పూర్తయ్యేంతవరకూ మొత్తం ఎంత ఖర్చుపెట్టామన్న వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాల్సి ఉంటుంది. 2021నుంచి 2024 ఆగస్టు సెప్టెంబరు వరకూ కూడా వీరిపై అనర్హత వేటుపడింది. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ నియోజక వర్గాల నుంచి 51మంది ఉంటే తెలంగాణ రాష్ట్రంనుంచి 107 మందివరకూ ఉన్నారు. వీరిలో 72మంది నిజామాబాద్ లోక్‌సభ స్థానంనుంచి పోటీచేసినవారే ఉండటం గమనార్హం. 2019లోక్‌సభ, అసెంబ్లీతోపాటు 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలుసహా వివిధఎన్నికల్లో పోటీ చేసినవారున్నారు. ఎన్నికలసంఘం నోటిఫైచేసిన తేదీ నుంచి వీరిపై అనర్హతవేటు అమలుకు వస్తుంది. అత్యధికంగా బీహార్ నుంచి237మంది అభ్యర్థులున్నారు. ఆతర్వాతఉత్తరప్రదేశ్‌లో ఇలా వేటుపడిన అభ్యర్థులు 121 మందికిపైగా ఉన్నారు.ఛత్తీస్‌ఘర్, తర్వాత తెలంగాణ, హర్యానా 55మంది అభ్యర్థులపై ఖర్చులు నివేదించని కారణంగా ఈ అనర్హత వేటు పడింది. ఎన్నికల్లో పోటీచేసి ఎమ్మెల్యే అయిపోవాలన్న ఉత్సాహంతో కొందరైతే కొందరు తమ ప్రాంత సమస్యలు పరిష్కరించని కారణంగా ప్రధాన పార్టీల అభ్యర్థులను ఓడించాలన్న లక్ష్యంతో పోటీచేసేవారు మరికొందరుంటారు. ఇదే విధంగా నిజామాబాద్‌లో పసుపుబోర్డు సాధించాలన్నలక్ష్యంతో ఉన్నరైతులే అత్యధికసంఖ్యలో లోక్‌సభకు నామినేషన్లు వేసారు. ఎలాగూ మేం నెగ్గలేదు కదా అని వారులెక్కలు ఇంకెందుకు చెప్పాలని, ప్రచారంలో మేం చేసిన ఖర్చేమీ లేదన్న భావనతో కొందరు ఈ వ్యయ నివేదికలు అందించడం మానేసారు.అనేక పర్యాయాలు హెచ్చరికలు చేసినా మనకెందు కుంటాయిలే అని భావించారు ఇక్కడి రైతు నాయకులు. అయితే మళ్లీవారికి పోటీచేసే ఉద్దేశ్యం లేకపోయినా ఎన్నికల సంఘంమాత్రం వారిపై అనర్హత వేటు వేసింది. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్10(ఎ) ప్రకారం ఎన్నికలు ముగిసిన మూడు నెలల్లోగా ఖర్చువివరాలు విధిగా ప్రతి అభ్యర్థికూడా అందచేయాల్సి ఉంటుంది.గెలుపు ఓటములతో నిమిత్తంలేకుండా చెల్లుబాటై పోలింగ్‌లో పాల్గొన్న ప్రతి అభ్యర్థి కూడా ఈ వివరాలు విధిగా అందచేయాల్సి ఉంటుంది.ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత మూడు నెలల్లోపు వివరాలు ఇవ్వకపోతే కచ్చితంగా అనర్హతవేటు ఎదుర్కొనక తప్పదు. చట్టంలో ఈఅంశాన్ని స్పష్టంగా నిర్దేశించారు. లోక్‌సభకు పోటీచేసే అభ్యర్థి రూ. 95లక్షలు,అసెంబ్లీకి పోటీచేసే అభ్యర్థి రూ. 40 లక్షలకుమించి ఖర్చు చేయకూడదు. అలాచేస్తే ఆ వివరాలను కూడా ఎప్పటికప్పుడు నివేదించాలి. ఈలోపు ఎలాంటి ప్రచారప్రకటనలు ఇచ్చినా ఆఖర్చు కూడాఅభ్యర్థి ఖాతాలోకే వెళ్లిపోతుంది. అభ్యర్థులు సహజంగానే తప్పుడు లెక్కలు చూపిస్తారని ప్రత్యేకించి చెప్పుకోవాల్సిన పనిలేదు. ఇప్పుడు లోక్‌సభ అభ్యర్థికే 40 కోట్లు ఖర్చుకు పైమాటేనని వినిపిస్తోంది. అలాగే అసెంబ్లీ అభ్యర్థి అయితే కొన్నిచోట్ల 15కోట్లకైనా వెనుకాడటంలేదన్నది ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో వినిపిస్తున్నమాట. అయితే అభ్యర్థులుకూడా తెలివిమీరిపోయారు. లోక్‌సభకు 80 లక్షలలోపు, అసెంబ్లీకి 35లక్షలే ఖర్చుపెట్టామన్న లెక్కలు చూపించేస్తుంటారు.కేసులు నమోదు చేస్తే డబ్బులు పంచేవాళ్లపైనే చేస్తారు. కానీ అభ్యర్థులు తప్పించుకుంటారు. ఈ నేరం కింద ఏడాదికిపైగా జైలు శిక్ష పడే వీలున్నా అభ్యర్థులు మాత్రం ఖర్చుల పరంగా ఎన్నికల సంఘం కళ్లు గప్పేస్తున్నారన్నది నిర్వివాదాంశం.దక్షిణాది రాష్ట్రాల్లో ఈపాత్ర కొంత తక్కువే ఉన్నప్పటికీ ఉత్తరాది రాష్ట్రాల్లో అయితే ఖర్చు లెక్కలకంటే కండబలం ఎక్కువ కనిపిస్తుంది.నేరచరిత్ర ఉన్న అభ్యర్థులే ఎక్కువ కనిపిస్తుంటారు. వీరినుంచి లెక్కలునివేదికలు తీసుకోవడం అంటే ఎన్నికల సిబ్బందికూడా వెనుకంజ వేయాల్సిందే. ఎదురుపడి లెక్కలు అడిగే సాహసం కూడా ఎవ్వరూ చేయరు. అలాంటి ఎన్నికల ప్రజాస్వామ్య వ్యవస్థ అక్కడ నడుస్తుంటుంది. కనీసం ఇప్పటినుంచి అయినా ఎన్నికలకు నియమితులైన అధికారులు ప్రతిసూక్ష్మస్థాయి అంశాన్ని పరిశీలించి ఖర్చుల పరంగా అభ్యర్థులను జవాబుదారి చేయకపోతే భవిష్యత్తులో మరింతగా ఎన్నికల్లో అభ్యర్థులు అవకతవకలకు పాల్పడే ప్రమాదం ఉంటుంది. మొత్తంగా చూస్తే ఎన్నికల సంఘం వేసిన అనర్హతవేటు ఇప్పుడు అభ్యర్థుల కళ్లుతెరిపిస్తుందని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు.

చేయబోయే పనిని గురించి తెలుసుకోవడమే వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడమే నైపుణ్యం. పూర్తి చేయడమే సామర్థ్యం.



సెక్యర్

ధనం నుండి మిత్రులను సంపాదించడం సులభం. అది లేకుండా మిత్రులను కలిగి ఉండటం గొప్పతనం



బర్ట్రండ్ రస్సెల్

## ప్రజావాక్కు



### విస్తరిస్తున్న మాదక ద్రవ్యాలు

ఒకప్పుడు పాశ్చాత్య దేశాలకు మాత్రమే పరిమితమైన మాదకద్రవ్యాల విషసంస్కృతి ఇప్పుడు భారతదేశంలోనూ వేళ్లూనుకుని నలుమూలలకు విస్తరిస్తుండడం బాధాకరం. ప్రతిరోజూ దేశంలో ఏదో ఒక మూల ఎవరో ఒకరు మాదకద్రవ్యాలకు బలయ్యారని, భారీ ఎత్తున డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారని పత్రికల్లో వార్తలు రావడం సర్వసాధారణమైపోయింది. లక్షల కోట్ల విలువైన 25వేల కిలోల మాదకద్రవ్యాలు విశాఖపోర్టుకు దిగుమతి అయ్యాయన్న వార్త ఈ విష సంస్కృతి తెలుగు రాష్ట్రాల్లోనూ వ్యాపించిందన్న సత్యాన్ని రుజువు చేస్తోంది. ఒకప్పుడు రహస్య ప్రదేశాల్లో గుట్టుగా సాగిన మత్తుమందుల విక్రయం ఇప్పుడు విచ్చలవిడిగా బహిరంగంగానే జరుగుతోంది అన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### నీటిని పొదుపుగా వాడుకోవాలి

వేసవికాలం సమీపిస్తున్న వేళ ఇప్పటికే ఎండలు తీవ్రమైనవి. ఇంకా ఏప్రిల్, మే నెలలో ఎండలు విపరీతంగా ఉండవచ్చు అని వాతావరణశాఖ తెలుపుతుంది. ఈ సంవత్సరం వర్షపాతం తక్కువ ఉండటంతో భూగర్భజలాలు సంపూర్ణంగా నిండలేదు. నేడు బోరుబావులు ఎండిపోతున్నాయి. వివిధ రాష్ట్రప్రభుత్వాలు నీటి సమస్య ఎదుర్కొంటున్నాయి. పట్టణ గ్రామ ప్రాంతాలలో సైతం ట్యాంకర్ల ద్వారా నీళ్లు తెప్పించుకుంటున్నారు. పశుపక్షాదులుసైతం తాగునీరుకై ఇబ్బందులు పడుతున్నాయి.వ్యవసాయానికి అయితే మొత్తానికే నీళ్లు అందడం లేదు. వీటి అన్నింటిని దృష్టిలో పెట్టుకుని నీటిని పొదుపుగా వాడుకోవాలి.

- మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్ జిల్లా

### కమ్ముకుంటున్న యుద్ధమేఘాలు

చైనా తైవాన్ దేశాలపైన యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయి. మరోవైపు చైనా తన పక్క దేశంపైన ఆధిపత్యం వహించాలి అని చూస్తున్నది. అందువల్ల సెమి కండక్టర్ చిప్ సప్లై చైన్ దెబ్బతింటుంది. అంత మాత్రమే కాదు అరుణాచల్‌ప్రదేశ్ లాంటి తూర్పు సరిహద్దుల్లో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంటుంది. ఇదిభారత్‌కి భౌగోళికంగా ఇబ్బందికరంకూడా.ప్రపంచంలోని నాణ్యమైనచిప్‌లలో90శాతం తైవాన్ దేశం నుండి మాత్రమే వస్తాయి.

-భారత అవినాష్, జనగామ

### మృత్యువాత పడుతున్న కూలీలు

ప్రస్తుత కాలంలో వరినాట్లు, మిరపతోటలు వివిధ పంటలకు సంబంధించిన వ్యవసాయ పనులకు సమయం ఆసన్నమైంది. ఈ కాలంలో రెక్కాడితే కానీ డొక్కాడని జీవితాలను గడుపుతూ నిరుపేద ప్రజలు తమగ్రామాల్లోని వ్యవసాయ పనులకు వెళ్తుంటారు. బతుకుదెరువు కోసం ఎక్కువ కూలీ డబ్బులకు ఆశపడి తమ చుట్టూపక్కల గ్రామాలకు ఆటోలు,టాటా ఏసిలు, టాటా మ్యాజిక్ మొదలైన వాహనాలలో కూలీపనుల నిమిత్తం వెళ్తున్నారు. కొన్నిసార్లు మండలాలను సైతం దాటి 50 లేదా 60 కిలోమీటర్ల దూరంలో ఉన్నగ్రామాలకు కూలీ కోసం వెళ్తున్నారు. ఈ తరుణంలో వాళ్లు ఏర్పాటు చేసుకున్న వాహనాలలో లెక్కకుమించి మందితో పలుప్రధాన రహదారుల వెంట ప్రయాణం చేస్తున్నారు. రోడ్డు భద్రత మీద అవగాహన కల్పించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఆర్థిక అంతరాలు

కొంతమంది ప్రపంచ స్థాయి ఆర్థికవేత్తల అభిప్రాయం ప్రకారం భారత్‌లో నేడు ఆర్థిక అంతరాలు బ్రిటిష్ వారి పాలనలో కన్నా ఘోరంగా ఉన్నాయి. గణాంకాల ఆధారంగా వారు చెప్పిన విషయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో సంపద సృష్టి బాగానే జరుగుతున్నా, అతికొద్దిమంది చేతిలోనే కేంద్రీకృతమవుతుంది. దేశసంపదలో 44శాతం ఒక్కశాతం ధనికుల చేతిలో ఉంది. ఆ ఒక్క శాతంమంది జాతీయ ఆదాయంలో 22 శాతం మేరకు పొందుతున్నారు. యాభైశాతం ప్రజలు జాతీయ ఆదాయంలో 15 శాతానికి మించి పొందలేకపోతున్నారు. అంటే జాతీయ ఆదాయంఎంత పెరిగినా జనాభాలో సగం మందికి దక్కేది అందులో 15 పైసల వాటానే. ఇలా అసమానతలు పెరగడానికి ఇప్పటి ప్రభుత్వ విధానాలే కారణం.

-డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం జిల్లా

### కాల్పుల విరమణ ఆగేటట్లు లేదు

ఇజ్రాయెల్ చేస్తున్న దాడిలో ఎంతో మంది బలైపోతున్న, గాజ స్మశాన వాటికను తలపిస్తున్న హమాస్ అంతమే మా లక్ష్యం అనే ధోరణిలో ఇజ్రాయెల్ ఉంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కాల్పుల విరమణకు మొజాంబిక్ తీర్మానం చేయగా చాలా అరబిక్‌దేశాలు హర్షం వ్యక్తంచేశాయి.ఇందులో ఐదుశాశ్వత సభ్య దేశాలు.మిగిలినవి తాత్కాలిక సభ్యదేశాలు. ఈ తీర్మానానికి 14దేశాలు అనుకూలంగా ఓటు వేశాయి. అమెరికా ఓటు వేయక, మిన్నకుండిపోయింది. దానితో తీర్మానం నెగ్గింది.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# మితిమీరుతున్న ఊసరవెల్లి వలస రాజకీయాలు

*దేశవ్యాప్తంగా జరుగుతున్న అవకాశవాదం అధికార దాహం ఫిరాయింపులకి వలసలకి తెలంగాణలోని పార్టీలు కూడా అతీతం కాకపోవటం శోచనీయం. పార్టీలు కూడా జెండాలు మోసినోళ్లకి కాకుండా జెండాలు కండువాలు మార్చినవాళ్లకి అవకాశాలు ఇస్తున్నంతకాలం ఫిరాయింపులు జరుగుతూనేఉంటాయి.పార్టీలు ఫిరాయించిన వారిపై స్పీకర్లు చట్టపరిధిలో చర్యలు తీసుకోవాలి అట్లాంటి నాయకులను ప్రజలు కూడా ప్రోత్సహించకుండా ఉంటే కొంతమేరకు ఫిరాయిపులను నిరోధించవచ్చు. ఫిరాయింపులు, వలసలు ప్రజాస్వామ్యాన్ని దాని స్ఫూర్తిని దెబ్బ తీస్తాయనడంలో సందేహంలేదు.పార్టీలు నాయకులు సిద్ధాంతాల ప్రాతిపదికన కాకుండా అవకాశాలు అధికార ప్రాతిపదికన పనిచేసినంతకాలం వలసలు ఫిరాయింపులు కొనసాగుతూనే ఉంటాయి.*



డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఈ దశాబ్దకాలం లో రాజకీయ నాయకులు ఒక పార్టీ నుండి మరొక పార్టీలోకి ఫిరాయిస్తుంటే తెలంగాణ రాష్ట్రం కూడా అవకాశవాద అధికార దాహ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారినట్లుగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ మూడు ప్రధాన రాజకీయ పార్టీలు వలసలను ప్రోత్సహిస్తున్నట్లుగానే కనిపిస్తుంది. నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి అధికార దాహంతో అవకాశాలను వెతుక్కుంటూ ప్రతి ఎన్నికలకూ పార్టీలు మారుతూ ఊసరవెల్లులను తలపిస్తున్నారు. పొద్దున ఒక పార్టీలో ఉంటూ సాయంత్రం మరొక పార్టీలో చేరి ఆయారామ్ గయారాంల సంస్కృతి ఉద్యమాల ద్వారా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రానికి కూడా ప్రాకటం రాజకీయాలలో దిగజారిపోతున్న విలువలకి తార్కాణంగా కనిపిస్తుంది. ఒకపార్టీలో ఉన్న నాయకుడికి మరొక పార్టీ ఎంపి లేదా ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వడం మరొకవైపు ఏ పార్టీ టికెట్ ఇస్తే నాయకులు ఆ పార్టీలోకి మారటంతో పార్టీలు డ్రామా కంపెనీలుగా నాయకులు డ్రామా నటులుగా మారిపోయినట్లుగా కనిపిస్తుంది.తెలంగాణ లాంటి కొత్త రాష్ట్రంలో ఒక దశాబ్దాపు బిఆర్ఎస్ పాలనలో ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కెసిఆర్ ఇతర పార్టీ నుండి పెద్దఎత్తున వలసలను ప్రోత్సహించారనే చెప్పాలి. 2014 నుండి 2023 వరకు ప్రతిపక్ష పార్టీలకు చెందిన 41 మంది శాసన సభ్యులు, ముగ్గురు లోక్‌సభ సభ్యులు బిఆర్ఎస్ పార్టీలోకి ఫిరాయించారు.అంతే కాదు రెండుపర్యాయాలు కాంగ్రెస్ లెజిస్లేటివ్‌పార్టీ బిఆర్ఎస్‌లో విలీనమైందంటే అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ పార్టీ ఫిరాయింపులను ఏస్థాయిలో ప్రోత్సహించారో అర్థమవుతుంది. 2014లో కాంగ్రెస్ టిడిపి బీఎస్పీ సిపిఐ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 23 మంది శాసన సభ్యులు ఇద్దరు ఇండిపెండెంట్ శాసనసభ్యులు బిఆర్ఎస్‌లో చేరిపోతే2018లో గెలిచిన కాంగ్రెస్‌కి చెందిన 12 మంది శాసనసభ్యులు ఇద్దరు టిడిపి కిడ్స్‌చెందిన మరొక ఇద్దరు ఇండిపెండెంట్ శాసనసభ్యులు కూడా బిఆర్ఎస్‌లోకి ఫిరాయించినారు. 2014 శాసనసభ ఎన్నికలలో ఒక లోక్‌సభ స్థానంతో పాటు 15 శాసనసభ స్థానాలలో గెలిచి 14.7శాతం ఓట్లను సాధించిన టిడిపి వలసల ప్రభావం వలన తెలంగాణలో తన ఉనికినే కోల్పోయిందనే చెప్పాలి. అలాగే 2018 తెలంగాణ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 19 శాసనసభ స్థానాలలో గెలుపొందితే 12 మంది శానసభ్యులు పార్టీ ఫిరాయించడం వలన కాంగ్రెస్ పార్టీ ఏకంగా శాసనసభలో ప్రతిపక్షపార్టీ హోదాని మల్లు భట్టి విక్రమార్క ప్రతిపక్ష నాయకుడిహోదాని కూడా కోల్పోవాల్సి వచ్చింది. కేసీఆర్ అధికారంలో ఉన్న కాలంలో వలసలు ప్రోత్సహించడమే కాదు పార్టీ ఫిరాయించిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌కి, సబితా ఇంద్రారెడ్డికి మంత్రి పదవులను కట్టబెట్టిన ఉదంతాలను చూసాం. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న ఆ పదిసంవత్సరాలలో అన్ని రాజకీయ ప్రజాస్వామిక విలువలకు తిలోదకాలు ఇచ్చిపార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారనేది వాస్తవం. 2023 తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు వివిధపార్టీలు మారిన 21మంది నాయకులు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తర్వాత కూడా నాయకులు పార్టీ ఫిరాయింపుల పరంపర కొనసాగుతుందనే చెప్పాలి. ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ నుండి స్థానిక సంస్థలప్రజా



ప్రతినిధులు పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిపోయి తమ పదవులను కాపాడుకుంటున్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఉన్న తొమ్మిది మంది లోక్‌సభ సభ్యులలో లోక్‌సభ సభ్యులు ఐదుగురు పార్టీ మారితే కాంగ్రెస్ పార్టీలోకి ముగ్గురు బిజెపి పార్టీలోకి ఇద్దరు లోక్‌సభ సభ్యులు చేరిపోయినారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అడ్డుపడకపోతే ఇప్పటికేఅనేక మంది బిఆర్ఎస్ శాసనసభ్యులు కూడా అధికార కాంగ్రెస్ పార్టీలోకి చేరిపోయే వారే. కెసిఆర్‌లాగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించమని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ ద్వారా సంక్రమించిన పదవులకి రాజీనామా చేయకుండా పార్టీ మారే నాయకులను రాళ్లతో కొట్టమని చెప్పిన ముఖ్యమంత్రి తన మాటలకు తాను వ్యతిరేకంగా వ్యవహరిస్తూ బిఆర్ఎస్ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్‌ని రాజీనామా చేయించకుండా పార్టీలో చేర్చుకొని సికింద్రాబాద్ లోక్‌సభఅభ్యర్థిగా కాంగ్రెస్‌పార్టీ నుంచి నిలబెట్టడం, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయించకుండా కడియం శ్రీహరిని కాంగ్రెస్‌పార్టీలోకి చేర్చుకుంటూ ఇప్పటికే వరంగల్ లోక్‌సభ అభ్యర్థిగా బిఆర్ఎస్ నుండి ప్రకటించబడిన కడియం కావ్యని కూడా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుని వరంగల్ లోక్‌సభ స్థానం నుండి అభ్యర్థిగా ప్రకటించడం బిఆర్ఎస్ పార్టీలో నెంబర్ 2గా ఉన్న కేశవరావుని రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయించకుండా కేశవరావు కూతురైన గద్వాల విజయలక్ష్మిని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవికి రాజీనామా చేయించకుండా కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడం చూస్తుంటే రేవంత్ రెడ్డికూడాకెసిఆర్ బాటలోనే ఫిరాయింపులను ప్రోత్సహించబోతున్నారా అనే అనుమానాలు కలగక మానదు. ఇప్పటికే ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీకి చెందిన అనేకమంది ఎమ్మెల్యేలు అధికార పార్టీకి టచ్‌లోకి వెళుతున్నట్లుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో గతంలో మాదిరిగానే బిఆర్ఎస్ లెజిస్లేటివ్ పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీలో విలీనం అవబోతోందా అనే గుసగుసలు రాజకీయ వర్గాలలో వినబడుతున్నాయి.18వ లోక్‌సభ ఎన్నికలలో 12నుండి 14లోక్‌సభ స్థానాలలో గెలవాలనికాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. కాంగ్రెస్ పార్టీ తన లక్ష్యాన్ని చేరుకోవాలంటే బిఆర్ఎస్ బలంగా ఉన్న లోక్‌సభ స్థానాలపై అదే విధంగా బిజెపి గెలవాలని ఆశిస్తున్న లోక్‌సభ స్థానాలపై కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టి ఆ లోక్‌సభ స్థానాల పరిధిలో వలసలను ప్రోత్సహిస్తుంది. సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవేళ్ల, మెదక్ లోక్‌సభస్థానాలలో కాంగ్రెస్ వలసలను ప్రోత్సహించడానికి కారణం బిఆర్ఎస్‌ని ఒక్క లోక్‌సభ స్థానాన్ని కూడా గెలవకుండా చేయటంతోపాటు బిజెపిగెలిచే లోక్‌సభ స్థానాల సంఖ్యను తగ్గించటమే కాంగ్రెస్ పార్టీ రాజకీయ ఎత్తుగడ వ్యూహంగా కనిపిస్తుంది. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల ఫలితాలను పరిగణలోకి తీసుకుంటే ఈనాలుగు లోక్‌సభ స్థానాలలో బిఆర్ఎస్ బలంగా ఉంది. అలాగే కనీసం రెండు లోక్‌సభ స్థానాలను బిజెపి గెలుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ నాలుగు లోక్‌సభ స్థానాలలో కూడా కాంగ్రెస్ గెలిస్తే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకున్న 12 నుండి 14 లోక్‌భ స్థానాలలో గెలుపుసాధ్యమయ్యే అవకాశం లేకపోలేదు. వలసలను ప్రోత్సహించడం ద్వారా సికింద్రాబాద్‌లో దానం నాగేందర్ చేవెళ్లలో రంజిత్ రెడ్డి లాంటి బలమైన నాయకులను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా నిలబెట్టిందనే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ వ్యూహం విజయవంతం అయితే అటు బిఆర్ఎస్‌ని ఇటు బిజెపిని దెబ్బ తీయొచ్చని కాంగ్రెస్ పార్టీభావిస్తుంది. దేశవ్యాప్తంగా జరుగుతున్న అవకాశవాదం అధికార దాహం ఫిరాయింపులకి వలసలకి తెలంగాణలోని పార్టీలు కూడా అతీతం కాకపోవటం శోచనీయం. పార్టీలు కూడా జెండాలు మోసినోళ్లకి కాకుండా జెండాలు కండువాలు మార్చిన వాళ్లకి అవకాశాలు ఇస్తున్నంత కాలం ఫిరాయింపులు జరుగుతూనే ఉంటాయి. పార్టీలు ఫిరాయించిన వారిపై స్పీకర్లు చట్టపరిధిలో చర్యలు తీసుకోవాలి అట్లాంటి నాయకులను ప్రజలు కూడా ప్రోత్సహించకుండా ఉంటే కొంతమేరకు ఫిరాయిపులను నిరోధించవచ్చు. ఫిరాయింపులు, వలసలు ప్రజాస్వామ్యాన్ని దాని స్ఫూర్తిని దెబ్బతీస్తాయి అనడంలో సందేహం లేదు. పార్టీలు నాయకులు సిద్ధాంతాల ప్రాతిపదికన కాకుండా అవకాశాలు అధికార ప్రాతిపదికన పనిచేసినంతకాలం వలసలు ఫిరాయింపులు కొనసాగుతూనే ఉంటాయి. •

# జనాభాలో పెద్ద నగరాలు మనవే

ఐ.ప్రసాదరావు

ప్రపంచ జనాభా పరంగా 2100 సంవత్సరం నాటికి టాప్‌టెన్ నగరాల్లో మనదేశానికి చెందిన మూడు నగరాలు మొదటి, ద్వితీయ, ఐదోవ స్థానంలో నిలుస్తాయని 'ది యునైటెడ్ నేషన్స్ వరల్డ్ అర్బనైజేషన్ ప్రాస్పెక్ట్స్ (డబ్ల్యు.యు.పి) తెలిపింది. 2100 నాటికి 4.24కోట్ల జనాభాతో 'ముంబై' మొదటి స్థానంలో ఉంటుంది అని ద్వితీయ స్థానంలో 3.62 కోట్ల మంది జనాభాతో న్యూఢిల్లీ ఐదవ స్థానంలో 3.3 కోట్ల జనాభాతో కోల్‌కతా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా 'ది నేషనల్ సెంటర్ ఫర్ అట్మాస్పియరిక్ రీసెర్చ్' కూడా ప్రస్తుత అర్బనైజేషన్ జనాభా నిష్పత్తి ప్రకారం పెరుగుతున్న మౌలిక సదుపాయాలు, వాతావరణ మార్పులు, జాతీయ జనన, మరణాలు, వివిధ ట్రెండ్స్ ప్రకారం సర్వే జరిపి రాబోయే 2100 సంవత్సరం నాటికిపై మూడు నగరాలు పైన పేర్కొన్న స్థానాల్లో కొనసాగుతాయి అని పేర్కొంది. డబ్ల్యుయుపి, యన్‌సిఏఆర్ సంయుక్తంగా మరికొన్ని దేశాల్లో కొన్ని నగరాల జనాభా ఈవిధంగా ఉంటాయి అని తెలిపారు. అర్బన్ రూరల్ సంబంధాలు, మహిళల ఫెర్టిలిటీ, మైగ్రేషన్, విద్యాస్థాయి వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుని వివిధ నగరాల్లో పెరిగే జనాభాను అంచనా వేశారు. నాటికి మన పొరుగుదేశమైన బంగ్లాదేశ్ రాజధాని ఢాకా 3.52 కోట్ల జనాభాతో తృతీయ స్థానంలో, కాంగోకు చెందిన కిన్షాసా 2.5 కోట్లతో, నాలుగోస్థానంలో లాగోస్, టోక్యో 3.26 కోట్లు, పాకిస్థాన్ రాజధాని కరాచీ 3.17 కోట్లు, న్యూ



యార్క్ 2.48 కోట్లు, మెక్సికో సిటీ 2.43 కోట్ల మందితో మొత్తం ప్రపంచంలో వివిధ దేశాల్లో ఉండే పదినగరాలు విపరీత జనాభాతో ఉండబోతున్నాయని తెలిపారు. సౌత్ ఆసియా ప్రాంతంలో జనాభా స్థిరంగా కొనసాగుతుందని, సబ్‌సహారా ప్రాంతంలో పెరుగుతూ ప్రస్తుతం 2010 నాటికి ఉన్న ప్రముఖ 101నగరాల్లో జనాభాలో ఏడు నగరాలు పెద్దవిగా ఉండగా, 2100 నాటికి 30నుంచి 38 నగరాలు జనాభా పరంగా పెద్ద నగరాలుగా నిలిచే అవకాశంఉందని అంచనా వేస్తున్నారు. ఈ విధంగా ప్రపంచ వ్యాప్తంగా కొన్ని నగరాల్లో జనాభా పెరగడానికి ప్రధాన కారణాలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాలు, విద్య,వైద్య సౌకర్యాలు, వాతావరణం మార్పులు, ఆధునిక సదుపాయాలు గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు పట్టణాలకు వలసపోవడమే అని తెలిపారు. అర్బనైజేషన్ నగరీకరణ పట్టణీకరణ వలన ఇప్పటికే ప్రజలు అనేక అనారోగ్యాలకు గురిఅవుతున్నారు. మనదేశ రాజధాని ఢిల్లీయే మన అందరికీ ప్రత్యక్ష సాక్ష్యంగా కనపడుతుంది. కాలుష్యం, ఇంటి కొరత, మంచినీరు ఇక్కట్లు, ట్రాఫిక్ జామ్, రకరకాల నేరాలు యాక్సిడెంట్స్‌తో పట్టణ జనాభాఅతలాకుతలం అవుతోంది. భద్రత,రక్షణ కొరత వెంటాడుతూనే ఉంది.ముఖ్యంగా ఇప్పటికే మన భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా కలిన దేశంగా రికార్డులో నమోదైంది.అనేక సమస్యలతో తబ్బిబ్బు అవుతుంది.కావున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భవిష్యత్తులో అర్బనైజేషన్ అంచనాలను ఇప్పుడే శాస్త్రీయ పద్ధతిలో విశ్లేషణ చేస్తూ, భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవాలి. •

# యువ ఓటర్ల మొగ్గు ఎటువైపు?



మేకిరి దామోదర్

మనదేశంలో సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. ఈ ఎన్నికలలో సుమారుగా 97కోట్ల మంది ఓటర్లు, 10.5లక్షల పోలింగ్ కేంద్రాలు, 55 లక్షల ఈవీఎంలు,కోటిన్నర మంది సిబ్బంది ఈ ప్రజాస్వామ్య క్రతువులో పాల్గొనాల్సి ఉంది.ప్రజల వలన,ప్రజల చేత, ప్రజల కొరకు ప్రజాస్వామ్యంలో జరిగే ఈ మహా క్రతువులో రాజకీయపక్షాలు, ఎన్నికల సంఘం, ప్రజా మీడియా,ఎలక్షన్ ప్రక్రియలో పాల్గొనే అధికారులు, అందరికంటే ఎక్కువగా 'ఓటర్లు' నిజాయితీగా ఆత్మపరిశీలన చేసుకోవలసిన సందర్భం ఇది పరస్పర దూషణలు, తిరస్కారాలే నయాఎన్నికల ప్రచార సరళిగా మారినవేళ తమ ప్రాధాన్యాల ప్రాతిపదికన ఏ పార్టీకి ఓటు వేయాలనో ప్రజలే నిర్ణయించుకోవలసి ఉంది.ప్రధాన రాజకీయ పార్టీలు ఓటు బ్యాంక్ పథకాలను రూపొందిస్తూ మేనిఫెస్టోలను వండి వార్చుచున్నాయి. ఏ పార్టీకి ఆ పార్టీ 'గ్యారంటీ'ల పేరుతో ప్రజల ముందుకు వస్తున్నాయి. మనదేశంలోని యువ ఓటర్లు, మహిళా ఓటర్లకు గాలంవేసి ఆకర్షించేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. కేంద్రంలో అధికార పీఠం దక్కించుకోవడానికి దేశంలోని రాజకీయ పార్టీలు రెండు కూటములుగా ఏర్పడినాయి. ఎన్డీఏ కూటమికి బిజెపి, ఇండియా కూటమికి కాంగ్రెస్ పార్టీలు నాయకత్వం వహిస్తున్నాయి. ఎన్నికలు చేరువవుతున్నవేళ శాయశక్తుల తమ తమ శక్తిసామర్థ్యాలను ఉపయోగించి అధికారంలోకి రావాలని చూస్తున్నాయి. ఎన్డీఏ కూటమి సబ్సిడీలు పథకాలకు మోడీ గ్యారంటీ అంటూ, ప్రతిపక్ష ఇండియా కూటమిలోని కాంగ్రెస్ పార్టీ యువతకు ఐదు గ్యారంటీల హామీ ఇస్తుంది. కేంద్ర ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటున్నాయి. అలాగే నిరుద్యోగులకు నెలకు రూ.8,500 స్టైఫండ్‌తో సంవత్సరం పాటు అప్రంటీస్ షిప్ అందిస్తామంటుంది. నియామక ప్రక్రియలో పారదర్శకత, సామాజిక భద్రత కల్పిస్తాం అంటున్నారు. ఐదువేల కోట్ల రూపాయలతో యువరోష్ని పేరిట జాతీయ నిధిని ఏర్పాటు చేసి, ప్రతి జిల్లాలో స్టార్టప్ల ఏర్పాటు,సైనిక దళాలలో నియామకాల కోసం మూడు సంవత్సరాల కాంట్రాక్ట్ పద్ధతిని 'అగ్నివీర్' పథకాన్ని రద్దు చేస్తాం అంటున్నారు. ఎన్నికల ప్రణాళికలో నిరుద్యోగ నిర్మూలనపై ప్రధాన దృష్టిసారించినట్లు ఈ హామీలను బట్టి అర్థమవుతుంది. ఉపాధి, ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువత విదేశాలకు వలసవెళ్లడం నివారించబడాలనే ఉద్దేశం కనిపిస్తుంది. బతుకు దెరువు కోసం ప్రాణాలకు తెగించి వివిధ దేశాలలో యుద్ధం సమయాల్లో యుద్ధభూమికి వెళ్లేందుకు సైతం యువత సిద్ధమవుతుండడం చూస్తుంటే దేశంలో నిరుద్యోగం తీవ్రత ఎంతగా పెచ్చరిల్లిందో



తెలియ జేస్తుంది. ప్రభుత్వానికి ఇదొక ప్రమాద హెచ్చరిక లాంటిది. ఇలా దేశంలో నిరుద్యోగం నానాటికీ పెరిగిపోవడంపై ప్రపంచ నివేదికలు సైతం ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ బ్యాంక్ నివేదిక ప్రకారం 2022లో భారత్‌లోని యువతలో నిరుద్యోగం 23.22శాతంగా ఉంది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, భూటాన్ల కంటే అది ఎక్కువ, 2022లో దేశంలోని యువతలో నిరుద్యోగరేటు 45.4%గా ఉందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ సంస్థ అంచనా వేసింది. దేశంలో నిరుద్యోగ రేటు(7.5%)కంటే ఇది ఆరు రెట్లు అధికం ప్రభుత్వ నివేదిక కూడా నిరుద్యోగ సమస్యను ఎత్తిచూపుతుంది.పట్టణ ప్రాంతాలలో 15-29 సంవత్సరాల మధ్య వయసున్న యువతలో నిరుద్యోగరేటు 17.3% ఉన్నది పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే(2023 జులై -సెప్టెంబర్) తెలిపింది. అధికారిక నిరుద్యోగ రేటు 6.6% కంటే ఇది మూడురెట్లు ఎక్కువ. అలాగే గత సంవత్సరం ఆగస్టులో విడుదలైన లోకనీతి సిఎస్‌డి ఎస్ సర్వే ప్రకారం 15-34సంవత్సరాల మధ్య వయస్సు భారతీయుల్లో 36% మంది తమను వేధిస్తున్న ప్రధాన సమస్య నిరుద్యోగమే అని తెలిపారు. నిరక్షరాస్యుల్లో 27% నిరుద్యోగం ఉంటే, పట్టభద్రులు ఆపై విద్యను అభ్యసించిన వారిలో అది40శాతంగా ఉంది. ఈ సంవత్సరం కొత్తగా ఓటర్లుగా పేర్లను నమోదుచేసుకొని తొలిసారి ఓటువేస్తున్న యువతపై అన్నిపార్టీలు దృష్టి కేంద్రీకరించాయి.పశ్చిమబెంగాల్‌లో 1.13మిలియన్లు, ఒడిస్సాలో 0.75మిలియన్లు, మహారాష్ట్రలో 1.02 మిలియన్లు,కేరళలో 0.17మిలియన్లు, బీహార్‌లో 0.78 మిలియన్లు, ఆంధ్రప్రదేశ్‌లో 0.53 మిలియన్లు, కర్ణాటకలో 1.03మిలియన్లు, తమిళనాడులో 0.53 మిలియన్ల మంది ఓటర్లు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిఓటు హక్కు వినియోగించుకోబోతున్నారు. దీన్నిదృష్టిలో పెట్టుకొని ఇరు కూటములు తమప్రచారంలో యువతపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి, వారిపై వరాల జల్లుకురిపిస్తున్నాయి. కానీ నిరుద్యోగ సమస్యతో విసిగి వేసారిన యువత దేశంలో అనేకచోట్ల,అనేక రూపాల్లో నిరసన కార్యక్రమాలుచేపట్టాయి. పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిగాయి. వీటిఫలితంగా నిరుద్యోగ సమస్య ప్రభుత్వం దృష్టికివచ్చింది.ఏకంగా నిరుద్యోగులు పార్లమెంటు ముందే ప్రభుత్వందృష్టికి వచ్చేలా అనేక నిరసలు, ఆందోళనకు దిగినారు.ఇలా దేశంలో నిరుద్యోగమే ప్రధాన సమస్యగా మారి యువత జీవితాలు 'రెంటికి చెడ్డ రేవడిలా' మారుతున్నాయి. ఒకవైపు దేశంలో అధిక ధరలు, ఇంధన ధరలలో బతుకుగడవడమే కష్టంగా మారుతున్నది. దేశంలో పేదరికం,అసమానతలు, నిరుద్యోగం ఆందోళనకర స్థాయిలో ఉన్నాయని అనేకసర్వేలు హెచ్చరిస్తున్నాయి.పాతికేళ్ల లోపు పట్టభద్రులు 42% నిరుద్యోగులేనని అజీమ్ ప్రేమ్‌జీ ఈ విశ్వవిద్యాలయం నివేదించింది. ఈ ఆర్థిక అసమానతల్లో ఇండియా అమెరికానే మించిపోయిందన్న విశ్లేషణలు ఉన్నాయి. నిత్యావసరాల ధరలదెబ్బకు సగటు జీవితాల ఇంటి బడ్జెట్ తలకిందులౌతున్నది. ఈ పరిస్థితుల్లో రైతులు, మహిళలు, యువత, నిరుపేదల ఓట్లే లక్ష్యంగా రెండు కూటములు గ్యారెంటీల పేర్లతో ముందుకు వస్తున్నాయి. సమాజంలోని భిన్నవర్గాలకు న్యాయం చేస్తామంటూ ముందుకు వస్తున్నాయి.ఇలా ఓట్లు పొందుటకు ప్రచార ఆర్భాటాలు, హామీలు, తాయిలాలతో వస్తున్న పార్టీల గతం, వర్తమానం బేరీజు వేసుకొని ఓటర్లు విచక్షణతో స్పందించాల్సిన తరుణమిది.భావ ప్రకటన స్వేచ్ఛ, ప్రాథమిక హక్కుల గురించి ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలి. •

# అన్ని వర్గాల్లోనూ మోడీకి పెరుగుతున్న ఆదరణ

## ఎకనమిస్ట్ ప్రత్యేక కథనం



**న్యూఢిల్లీ, మార్చి 31:** ప్రజాదరణలోప్రపంచదేశాల నేతలందరిలోనూ భారతప్రధాని నరేంద్రమోడీ విభిన్నమైన వ్యక్తి అని అంతర్జాతీయ పత్రిక ఎకనామిస్ట్ అభిప్రాయపడింది. సాధారణంగా సామాన్య జనబాహుళ్యంలో అత్యంత ప్రజాదరణ ఉన్న ఏ నేతకైనా ఆదేశంలోని విద్యా, సంపద పరంగా ఉన్నతస్థాయిలో ఉండే వర్గాల్లో వ్యతిరేకత ఉంటుందని కానీ మోడీకి వారిలో కూడా బహుళప్రజాదరణ లభిస్తోందని వెల్లడించింది. వై ఇండియాస్ ఎలైట్స్ బ్యాక్‌మోడీ అనే పేరుతో ఎకనామిస్ట్ సమగ్ర కథనం ప్రచురించింది. అమెరికాలో ఉన్నత విద్య పూర్తి అయిన వారిలో 26శాతం మంది మాత్రమే ట్రంప్‌కు మద్దతిస్తున్నారు. అదే సామాన్య జనంలో ఆయనకు 50శాతం మద్దతు ఉంది. కానీ మోడీకి అన్నివర్గాల్లోనూ ఒకేస్థాయిలో ఆదరణ ఉంది. 2017లతో ప్రాథమిక పాఠశాల దాటని వారిలో 66శాతం మంది మద్దతు మోడీకి వచ్చింది. అదేసమయంలో కొంత ఉన్నత విద్యను అభ్యసించినవారిలో 80శాతం మద్దతు లభించింది. 2019 సార్వత్రిక ఎన్నికల తర్వాత లోక్‌నీతి జరిపిన సర్వేలో డిగ్రీ చదివినవారిలో 42శాతంమంది మోడీకి మద్దతుగా నిలిచారు. అదేప్రాథమిక స్థాయి విద్యను అభ్యసించిన వారిలో మద్దతు 35శాతంగా ఉంది. ఉన్నతస్థాయి వర్గాలమద్దతు పొందే క్రమంలో ఆయనేమి సామాన్యుల మద్దతును కోల్పోలేదని ఎకనామిస్ట్ విశ్లేషించింది. స్థిరమైన జిడిపివృద్ధిరేటును నమోదుచేయడంతో భారత్‌లోని ఎగువ మధ్యతరగతివారి సంఖ్య ఆదాయాలు పెరగడం మోడీపై ఆదరణకు కారణాలు. 2000వ సంవత్సరంలో ఈ శ్రేణి ఎక్కువగా కాంగ్రెస్ వైపే ఉండేది. తర్వాత కుంభకోణాలతో 2010 వచ్చేసారికి కాంగ్రెస్‌కు వారినుంచి మద్దతు కరువయింది. మోడీ హయాంలో ఆర్థిక పరిస్థితి మెరుగవడంతోపాటు అంతర్జాతీయంగా రాజనీతి ప్రదర్శించడంలో ఫలితాలు కనిపించాయి. దీనితోపాటు ఆసియాలో టైగర్లుగా పరిగణిస్తున్న చైనా తూర్పుదేశాలకు గట్టిగా ఎదురునిలిచి ఆర్థికవ్యవస్థను పరుగులు పెట్టించే మోడీ లాంటినేత కావాలని చాలామంది కోరుతున్నారు. ప్రస్తుతంమోడీ రూపంలో అటువంటి గట్టినేత వచ్చినట్లు ఆకేటగిరీ భావిస్తోంది. ఒకవేళ ఆయనకు వ్యతిరేకత వచ్చిందీ అంటే రాష్ట్రాలపట్ల నిరంతరాయంగా ఆయన అనుసరిస్తున్న తీరే. కేజ్రీవాల్ అరెస్టు వ్యవహారం ఆయనకు ఇబ్బందిని తెస్తుంది. చాలామంది ఉన్నతస్థాయి వర్గాలవారు ఇప్పటికీ తాము ప్రజాస్వామ్యాన్ని నమ్ముతున్నామని చెపుతున్నారు. మోడీకి ప్రత్యామ్నాయ నేత వచ్చేవరకూ ఉన్నతవర్గాల్లో ఇదేపరిస్థితి కొనసాగుతుంది. కాంగ్రెస్, రాహుల్ పట్ల వారికి పెద్దగా ఆశల్లేవు. గట్టిప్రతిపక్షం వచ్చేవరకూ మోడీకి ఇబ్బంది లేనట్లేనని ఎకనామిస్ట్ విశ్లేసించింది. హుందాతనంతో కూడిన రాజకీయాలు, ఆర్థికం, ఉన్నతవర్గాల మెప్పు పొందడం వంటిమూడు అంశాలు మోడీకి ఈ వర్గాల్లో ఆదరణ పెరిగేందుకు దోహదం చేసాయి.

# బిజెపికి చేతనైతే ముందు 200 సీట్లు సాధించాలి

## ఎన్డీయే పాలనపై ధ్వజమెత్తిన మమతా బెనర్జీ



**కోల్‌కత్తా, మార్చి 31:** లోక్‌సభ ఎన్నికల్లో 400కిపైగా సీట్లు గెలుస్తామని చెప్పుకుంటున్న బిజెపి చేతనైతే ముందు 200 మార్కును దాటాలని ఆపార్టీకి తాను సవాల్ చేస్తున్నానని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సవాల్ విసిరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో 200కిపైగా సీట్లు సాధిస్తామని బిజెపి భీరాలు పలికిందని, అయితే కేవలం 77సీట్లకే పరిమితం అయ్యారని విమర్శించారు. తల గాయం నుంచి కోలుకున్న మమతా బెనర్జీ అనంతరం తొలిసారి బహిరంగంగా మాట్లాడారు. టిఎంసి అభ్యర్థి మహువా మొయిత్రాకు మద్దతుగా కృష్ణనగర్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆమె ప్రసంగించారు. బిజెపికి వ్యతిరేకంగా గళం విప్పినందున ఆమెపై దుష్ప్రచారంచేసి లోక్‌సభ నుంచి బహిష్కరించారని అన్నారు. పౌరసత్వ సవరణ చట్టాన్ని బెంగాల్‌లో అమలుచేయడాన్ని తాను అనుమతించబోనని మమతా బెనర్జీ స్పష్టంచేసారు. సీఎఎకు దరఖాస్తుచేయడం వల్ల విదేశీయులుగా మారతారని అన్నారు. అందుకే సీఎఎ కోసం దరఖాస్తు చేయవద్దని ఆమె ప్రజలను హెచ్చరించారు. చట్టబద్ధమైన పౌరులను విదేశీయులుగా మార్చడానికి సిఎఎ ఒక ఉచ్చు వంటిదన్నారు. బెంగాల్‌లో సిఎఎ, ఎన్నార్సీని అమలుచేయబోమని ఆమె స్పష్టంచేసారు. అలాగే బెంగాల్‌లోఇండియా కూటమి లేదని, బెంగాఇల్‌లో సిపిఎం కాంగ్రెస్ కలిసి బిజెపికోసం పనిచేస్తున్నాయని ఆరోపించారు. టిఎంసి కృష్ణనగర్ అభ్యర్థి మహువా మొయిత్రా మాట్లాడుతూ దేశప్రజలు కృష్ణనగర్ ప్రజలు మొత్తం గమనిస్తున్నారని, బిజెపి పాలకులు తనను వెంటాడిన ప్రతిసారీ తనకు లభించే ఓట్లు పెరుగుతున్నాయని అన్నారు. కాగా ఈడీ తనకు జారీచేసిన సమన్లను ఆమె సీరియస్‌గా తీసుకోలేదు. ప్రచారంలో బిజీగా ఉన్నందున తాను ఈడీ విచారణకు హాజరుకాలేనని మహువా తేల్చిచెప్పారు. ఈడీపని ఈడీదైతే తన పని తాను చేసుకుపోతానని ఆమె ప్రకటించారు. మహిళల సంక్షేమంపై పదేపదే మాట్లాడే మోడీ మణిపూర్ పరిణామాలపై మాత్రం నోరుమెదపరని ఎన్నికల ప్రచారంలో ఆమె విరుచుకుపడ్డారు. బెంగాల్‌లో మమతా దీదీ అనేక సంక్షేమ కార్యక్రమాలు మహిళలకోసం అమలుచేస్తున్నారని, ఎవరు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారనేది మహిళలకు తెలుసునని ఆమె అన్నారు.

# ఒక పార్టీ, ఒకే వ్యక్తి ప్రభుత్వం దేశానికి ప్రమాదం

## శివసేన చీఫ్ ఉద్ధవ్‌ఠాకరే హెచ్చరిక

**న్యూఢిల్లీ, మార్చి 31:** బిజెపి నేతలను 'దోపిడీదారులు'గా మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన చీఫ్ ఉద్ధవ్‌ఠాకరే అభివర్ణించారు. దేశంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు. ఒక పార్టీ ఒకే వ్యక్తి ప్రభుత్వం దేశానికి ప్రమాదకరమని హెచ్చరించారు. 'ఇండియా' కూటమి నేతలతో ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఆదివారం జరిగిన ర్యాలీలో ఉద్ధవ్ ఠాకరే మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారం కోసం తామిక్కడ సభ ఏర్పాటు చేయలేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఇక్కడ సమావేశమయ్యామని చెప్పారు. ఎవరినైతే బిజెపి ఒకప్పుడు అవినీతిపరులని చెప్పిందో వారినే ఇప్పుడు ఆ పార్టీ అక్కున చేర్చుకుంటోందని తప్పుపట్టారు. 'అవినీతిపరులుగా బిజెపి గతంలో ఆరోపించిన వారినే ఇప్పుడు వాషింగ్ మిషన్‌లో శుభ్రం చేసి క్లీన్ చిట్ ఇస్తోంది. బిజెపిలో చేరమంటూ వారిని ఆహ్వానిస్తోంది. అవినీతిపరులతో నిండిపోయిన ఒక పార్టీ ప్రభుత్వాన్ని ఎలా నడుపుతుంది?' అని ఠాకరే ప్రశ్నించారు. ఇప్పుడు వాళ్లు (బిజెపి) 400సీట్లకు పైగా గెలుస్తామంటూ కలలు కంటున్నారని, ఒక పార్టీ, ఒకే వ్యక్తి ప్రభుత్వాన్ని సాగనం పడానికి ఇదే తగిన తరుణమని ఆయన అన్నారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ అరెస్టు, ఇతర అంశాలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి నేతలు ఈ మహాసభలో సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, అఖిలేష్ యాదవ్, ఉద్ధవ్‌ఠాకరే, శరద్‌పవార్, హేమంత్ సోరెన్ భార్య కల్పనా సోరెన్ తదితరులు ఈ మహాసభలో పాల్గొన్నారు.




# ఇండియా కూటమి అధికారంలోకి వస్తే

## ఢిల్లీకి పూర్తిస్థాయి రాష్ట్ర హోదా: సునీత కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, మార్చి 31:** దేశరాజధానిప్రజలకు 75 ఏళ్లుగా అన్యాయం జరుగుతోందని, ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశరాజధానికి పూర్తిస్థాయి రాష్ట్ర హోదా కల్పిస్తామని అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నట్లు ఆయన సతీమణి సునీత వెల్లడించారు. విపక్ష కూటమి ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో చేపట్టిన బహిరంగసభలో ప్రసంగించిన ఆమె ఈడీ కస్టడీలో ఉన్న కేజ్రీవాల్ పంపించిన సందేశం చదివి వినిపించారు. విద్య, వైద్యంతోపాటు ఆరు గ్యారంటీలు అమలుచేస్తామని, విపక్ష కూటమికి అవకాశం కల్పిస్తే గొప్ప దేశాన్ని నిర్మిస్తామని కేజ్రీవాల్ తన సందేశంలో పేర్కొన్నారు. భారతమాత ఇబ్బందుల్లో ఉందని ఈదౌర్జన్యం పనిచేయదని సునీత అన్నారు. తన భర్తకు దేశవ్యాప్తంగా ఎంతో మద్దతు లభిస్తోందన్నారు. సభలో బావోద్వేగంగా ప్రసంగించిన సునీత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశప్రజలు కేజ్రీవాల్‌తోనే ఉన్నారని ఆయన్ను ఎప్పటికీ జైల్లోనే ఉంచలేరన్నారు. కేజ్రీవాల్ పంపించిన సందేశంలోని ఆరుగ్యారంటీలు వివరిస్తూ దేశవ్యాప్తంగా కరెంటు కోతలుండవని, పేదలకు ఉచిత విద్యుత్ అమలుచేస్తామని, సమాజంలోని అన్నివర్గాలకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతిగ్రామంలో మంచి పాఠశాల, ప్రతిగ్రామంలోను మొహల్లాక్లినిక్ ప్రతి జిల్లాకు మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి, స్వామినాథన్ నివేదిక ఆధారంగా రైతుల పంటలకు కనీస మద్దతుధర ఢిల్లీకి పూర్తిస్థాయి రాష్ట్రహోదా కల్పిస్తామని కేజ్రీవాల్ తన సందేశంలో పేర్కొన్నారు. ఐదేళ్లలో ఈ ఐదు హామీలు నెరవేరుస్తామని అన్నారు. తనభర్త అరవింద్‌కేజ్రీవాల్‌ను ప్రధాని మోడబీ జైలులోపెట్టారని, ప్రధానినిర్ణయం సరైనదేనా అని ప్రశ్నించారు. కేజ్రీవాల్ నిజమైన దేశభక్తుడని నిజాయితీపరుడని మీరు నమ్ముతున్నారా అని ప్రజలను కోరారు. జైలుపాలైన కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామాచేయాలని బిజెపి నేతలు డిమాండ్‌చేస్తున్నారని, ఆయన



రాజీనామాచేయాలా అని ర్యాలీకి వచ్చిన ప్రజలను ఆమె ప్రశ్నించారు. మీ కేజ్రీవాల్ సింహం లాంటివాడని, ఆయనను ఎంతోకాలం కాషాయపాలకులు జైలులో బంధించలేరని సునీతా కేజ్రీవాల్ అన్నారు. ఎక్సైజ్‌పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌ను మార్చి 21న ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలి సిందే. ఆయన అరెస్టుపై సతీమణి సునీత బహిరంగసభలో మోడీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.

# రూ.3567 కోట్ల పన్ను చెల్లించాలంటూ కాంగ్రెస్‌కు ఐటి నోటీసులు



**న్యూఢిల్లీ, మార్చి 31:** కాంగ్రెస్ పార్టీకి ఐటిశాఖ మరో డిమాండ్‌నోటీసు జారీచేసింది. పార్టీ పరంగా ఇపుడు మొత్తం చెల్లించాల్సిన పన్ను బకాయిలు 3567 కోట్లుగా ఆదాయపు పన్ను శాఖ తన నోటీసుల్లో వెల్లడించింది. 1994-95, 2017-18, 2020-21 ఆర్థికసంవత్సరాలకు సంబంధించి ఈపన్నులు చెల్లించాలని వెల్లడించింది. థర్డ్‌పార్టీ ఎంట్రీలకు సంబంధించి అవకతవకలు గుర్తించామని, దర్యాప్తుసంస్థలు స్వాధీనంచేసుకున్న డైరీలనుంచి ఈ మొత్తం బయటపడిందని ఐటి శాఖ వివరించింది. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జైరామ్‌రమేష్ మాట్లాడుతూ మరో రెండునోటీసులు కూడా గత రాత్రి తమకు పంపించారని, పన్ను ఉగ్రవాదానికి తమపార్టీపై గురిపెడుతున్నారని ఆరోపించారు. 2014-15 సంవత్సరానికి 663 కోట్లు, 2015-16 సంవత్సరానికి 664 కోట్లు, 2016-17 సంవత్సరానికి 417 కోట్లు చెల్లించాలని ఐటిశాఖ నోటీసుల్లో వెల్లడించింది. రాజకీయ పార్టీలకు ఉన్న పనున్న మినహాయింపును ప్రస్తావించడంలేదని ఈసందర్భంగా జైరామ్‌రమేష్ పేరొనకన్నారు. కొందరు తమ పార్టీ నాయకులనుంచి స్వాధీనంచేసుకున్న డైరీలలో ఉన్న థర్డ్‌పార్టీ ఎంట్రీల ఆధారంగా పన్నులు వేయడం ఎక్కడా చూడలేదన్నారు. ముందు 1823 కోట్లకు పన్నునోటీసులు పంపించిన ఐటిశాఖ తర్వాత మరో నోటీసు పంపిస్తూ మొత్తం 3563 కోట్లు ,చెల్లించాలని వెల్లడించింది.

ఈనోటీసుల్లో జరిమానాతోపాటు వడ్డీని కూడా విధించారు. ఇందుకు సంబంధించి పార్టీపరంగా దాఖలయిన నాలుగు పిటిషన్లను ఢిల్లీహైకోర్టు కొట్టివేసింది. తమ పార్టీప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్న సంస్థలపైనా, పార్టీ నాయకులపైనా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భవిష్యత్తులోమరోసారి మరెవ్వరూ చేయకుండా ఉండేవిధంగా కఠిన చర్యలు చేపడతామని అన్నారు.



# అమెరికాలో వంతెనను ఢీకొన్న బార్జ్!

**వాషింగ్టన్, మార్చి 31:** అమెరికాలో బాల్టిమోర్ వంతెన ప్రమాదాన్ని ప్రజలు మర్చిపోకముందే మరో ఘటన చోటుచేసుకుంది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. స్థానిక కాలమానం ప్రకారం శనివారం ఓక్లహోమాలోని ఆర్కన్సాస్ నదిపై వంతెనను బార్జ్ (భారీ వాహనాలను తరలించే పంటు వంటిది) ఢీకొంది. దీంతో ఒక్కసారిగా అప్రమత్తమైన స్థానిక పెట్రోలింగ్ బృందాలు సాల్లిసా హైవే దక్షిణ భాగాన్ని మూసివేశాయి. వాహనాలను వేరే దారిలోకి మళ్లించారు. ఈ ఘటనలో బార్జ్ దెబ్బతిన్నది. వంతెన పరిస్థితిని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఇటీవల అమెరికాలోని బాల్లిమోర్‌లో వంతెనను సరకు రవాణా నౌక ఢీకొన్న ఘటనలో నీటిలో పడిపోయి పలువురు చనిపోయారు. ఈ ఘటనలో నౌకలోని సిబ్బంది మొత్తం భారతీయులే.

ఘటనకు ముందు నౌక విద్యుత్తు సరఫరా వ్యవస్థలో అంతారయాల కారణంగా నియంత్రణ కోల్పోయింది. ఈ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి అధికారులను హెచ్చరించి పలువురి ప్రాణాలను కాపాడిన నౌక సిబ్బందిపై అమెరికా అధ్యక్షుడు బైడెన్ ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే.

# టిఎంసి ఇండియా కూటమి భాగస్వామి పార్టీయే!

**ఢిల్లీ ర్యాలీలో ఆ పార్టీ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ వెల్లడి**



**న్యూఢిల్లీ, మార్చి 31:** తృణమూల్‌కాంగ్రెస్ ఇప్పటికీ ఇండియా కూటమిలో భాగస్వామిగానే ఉందని ఆ పార్టీ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ ప్రకటించారు. లిక్కర్‌కేసులో అరెస్టు అయిన అరవింద్ కేజ్రీవాల్‌కు మద్దతుగా ఆదివారం ఢిల్లీలో ఇండియా కూటమి నిర్వహించిన ర్యాలీలో ఒబ్రెయిన్ పాల్గొని మాట్లాడారు. ఎఐటిసి ఇండియా కూటమిలోభాగస్వామిగానే ఉందని, బిజెపికి వ్యతిరేకంగాను, ప్రజాస్వామ్యానికి మద్దతుగా జరుగుతున్న పోరాటం అని అన్నారు. మరోపక్క ర్యాలీలో ఒబ్రెయిన్ ప్రసంగించిన విడియోను కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టుచేసింది. కాగా కాంగ్రెస్‌తో పొత్తు చర్చలు కొలిక్కిరాకపోవడంతో పశ్చిమబెంగాల్‌లో సొంతంగాపోటీచేస్తున్నట్లు మమతా బెనర్జీ ఇప్పటికే ప్రకటించారు. రాష్ట్రంలతోని మొత్తం 42 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను కూడా ప్రకటించింది. కాంగ్రెస్ ముఖ్యనేత ఆపార్టీ లోక్‌సభ పక్షనేత అధిర్‌రంజన్ చౌదరిపై క్రికెటర్ యూసఫ్ పటాన్‌ను రంగంలోకి దించింది. ఏకపక్షంగా అభ్యర్థుల జాబితాప్రకటించడంపై అధిర్‌రంజన్ తీవ్ర విమర్శలుచేసారు. మమతా బెనర్జీని ఇకముందు ఏరాజకీయ పార్టీ ఏ రాజకీయ నాయకుడు కూడా నమ్మడని మండిపడ్డాడు. తమ ఎంపి అభనయర్థుల జాబితాను ప్రధాని కార్యాలయానికి కూడా టిఎంసి పంపించిందని, తాము ఇండియా కూటమిలోలేమని చెప్పేందుకే ప్రధానికి కూడా అభ్యర్థుల జాబవతా పంపారని తీవ్ర విమర్శలుచేసారు. అయితే తాజాగా కాంగ్రెస్ టిఎంసిలు ఒకపార్టీపై మరొటి సానుకూల వైఖరి చూపించుకోడం చర్చనీయాంశం అయింది.

# కచ్చాతీవులను అప్పనంగా శ్రీలంకకు ఇచ్చేసిన కాంగ్రెస్

## ప్రధాని మోడీ ధ్వజం




**న్యూఢిల్లీ, మార్చి 31:** భౌగోళికంగా దేశరక్షణకు కీలకమైన కచ్చతీవు దీవులను కాంగ్రెస్‌ప్రభుత్వం శ్రీలంకకు అప్పనంగా ఇచ్చేసిందని ప్రధాని నరేంద్రమోడీ మండిపడ్డారు. ఈ దీవుల యాజమాన్య హక్కులకోసం జరుగుతున్న ఘర్షణకు పుల్‌స్టాప్ పెట్టేందుకు 1974లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఈనిర్ణయం ప్రకటించారని అన్నారు. అప్పటి తమిళనాడుసీఎం కరుణానిధికి ఈ విషయం చెప్పి కచ్చతీవు దీవులను శ్రీలంకకు కట్టబెట్టారని ఆరోపించారు. ఆర్టీఐ దరఖాస్తుతో ఈ కుట్ర బయటపడిందని, ప్రతి భారతీయుడు కాంగ్రెస్‌పార్టీపై ఇపుడు ఆగ్రహంతో ఉన్నారని మోడీ అన్నారు. అప్పటినుంచే కాంగ్రెస్ పార్టీ దేశసమగ్రత సమైక్యత ప్రయోజనాలను బలహీనపరుస్తూ వచ్చిందని సోషల్‌మీడియాలో వ్యాఖ్యలుచేసారు. 1974లో కాంగ్రెస్ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కచ్చతీవు ద్వీపాన్ని శ్రీలంకకు మొండివైఖరితో వదిలేసిన అంశానికి సంబంధించి మోడీ ధ్వజమెత్తారు. 1975వరకూ భారత్ దేశంలో భాగంగానే ఉండేదని బిజెపి అధికారప్రతినిధి సుధాంశు త్రివేది అన్నారు. అక్కడికి తమిళనాడు మత్స్యకారులు చేపలు పట్టేందుకు వెళుతుండేవారని భారత్ ఒప్పందం అయిపోయాక తమిళ మత్స్యకారులను శ్రీలంక అక్కడికి రానివ్వలేదని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కచ్చతీవు ద్వీపంపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. అదేవిధంగా ఇందుకు తమ కుటుంబమే బాధ్యత వహిస్తుందనిప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్‌చేసారు. తమిళనాడు బిజెపి అధ్యక్షుడు అన్నామలై వేసిన ఆర్టీఐ పిటిషన్‌ద్వారా కచ్చతీవు ద్వీపానికి సంబంధించిన కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. 1974లో ఇందిరాగాంధీ ఈ ద్వీపాన్ని శ్రీలంకకు అప్పగించినట్లు అందులో పేర్కొంది. లోక్‌సభ ఎన్నికల వేళ ఈ వ్యవహారం బిజెపి రాజకీయ ప్రధానాస్త్రంగా మలుచుకుంటున్నది.

# డోనాల్డ్ ట్రంప్‌ను అధ్యక్షుడిగా గెలవనీయొద్దు

## ప్రపంచ నేతలు నాతో చెప్పారు: బైడెన్



**న్యూయార్క్, మార్చి 31:** డోనాల్డ్ ట్రంప్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవనీయొద్దని భారత్‌లో జరిగిన జి-20 శిఖరాగ్ర సదస్సుసహా ఇతర సమావేశాల్లో ప్రపంచ నేతలు తనతో చెప్పారని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు. మళ్లీ ట్రంప్ గెలిస్తే తమ దేశాల్లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని వారు చెప్పారని తెలిపారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారానికి నిధి సేకరణకు సంబంధించి న్యూయార్క్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'నవంబరులో ఈసారి తాను మళ్లీ ఓడిపోతే రక్తపాతం జరుగుతుంది అని ట్రంప్ మాట్లాడుతున్నారు. ఎలాంటి ఆలోచన కలిగిన వ్యక్తి ఆయన. ఆ వ్యాఖ్యలు నన్ను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి' అని బైడెన్ అన్నారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామా, బిల్‌క్లింటన్ మాట్లాడుతూ ట్రంప్‌ను తప్పనిసరిగా ఓడించాలని పిలుపునిచ్చారు.



# ఫ్లైఓవర్ మధ్యలో రీల్స్..36వేల ఫైన్,అరెస్టు

**న్యూఢిల్లీ, మార్చి 31:** సోషల్‌మీడియాలో రీల్స్ కోసం కొంతమంది చేస్తున్న హడావిడి శృతిమించుతోంది. ఒక్కోసారి అవి వారిప్రాణాల మీదకు తెస్తున్నాయి. మరికొన్ని సార్లు సామాన్య ప్రజానీకాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. తాజాగా ఢిల్లీలో ఇద్దరు ఆకతాయిలు చేసిన పనికి పోలీసులే బాధితులుగా మారాల్సిన దుస్థితి ఉంది. రద్దీగా ఉన్న వంతెనపై రీల్స్ కోసం కారు ఆపడమే కాకుండా తప్పుపట్టిన పోలీసులపైనే చేయిచేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం ప్రదీప్‌ఢాకా అనే వ్యక్తి ఆతడి స్నేహితుడితోకలిసి పశ్చిమ్ విహార్‌లోని ఓ ఫ్లైఓవర్‌పై కారులో వెళుతున్నారుజ.మధ్యలో ఒకచోట ఆపి రీల్‌చేయడం మొదలుపెట్టారు. దీనితో ట్రాఫిక్ స్తంభించిపోయింది అంతటితో ఆగకుండా కారుడోర్ తెరిచి ప్రయాణించారు. దీన్ని గమనించిన ట్రాఫిక్‌పోలీస్ వారిని ఆపి నిలదీసారు. నిబంధనల ప్రకారం రూ.36వేల జరిమానా విధించారు. దీనితో ఆగ్రహించిన ఆకతాయిలు పోలీసులపై చేయిచేసుకున్నారు. బ్యారికేడ్లను నిప్పంటించారు. పైగా తామేదో ఘనకార్యం చేసినట్లు దీన్నంతా షూట్‌చేసి ఇన్‌స్టాలో పోస్టుచేసారు. తీవ్రంగా పరిగణించిన పోలీసులు పలు ఐపిసిసి సెక్షన్లకింద కేసు నమోదుచేసి అరెస్టు చేసారు. కారులో ప్లాస్టిక్ తయారుచేసిన కొన్ని నకిలీ ఆయుధాలు కూడా లభ్యమయ్యాయి. కారు ప్రదీప్ తల్లి పేరుమీద రిజిస్టరు అయి ఉన్నట్లు గుర్తించారు. గతంలో కూడా అతడు దురుసుగా ప్రవర్తించినట్లు పోలీసుల విచారణలో తేలింది.

# యుపిలో కేంద్రమంత్రి ఎన్నికల ప్రచారం

## రాళ్లు రువ్విన ఘటనలో వాహనాలు ధ్వంసం



**లక్నో, మార్చి 31:** బిజెపి ఎంపి, కేంద్రమంత్రి ఎన్నికల ప్రచారం సందర్భంగా గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు రువ్వారు. దీనితో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న వాహనాలు ధ్వంసమయ్యాయి. బిజెపి పాలిత రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. బిజెపి ఎంపి, కేంద్రమంత్రి సంజీవ్ బల్యాన్,ముజఫర్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఆదివారం ఖతౌలీ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాగా, కేంద్ర మంత్రి సంజీవ బల్యాన్ ప్రసంగిస్తుండగా కొందరు వ్యక్తులు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే ర్యాలీలో పాల్గొన్న వాహనాలపై రాళ్లు రువ్వారు. దీంతో పలు వాహనాలు ధ్వసంమయ్యాయి. బిజెపి జిల్లా శాఖ అధ్యక్షుడు సుధీర్‌సైనీ ఈసంఘటనను ఖండించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. ఆ ప్రాంతంలో అదనపు పోలీసులను మోహరించారు. రాళ్లు రువ్వి వాహనాలు ధ్వంసం చేసిన వారిని గుర్తించి అరెస్టు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

# డికె శివకుమార్‌పై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

**బెంగళూరు, మార్చి 31:** ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని కర్ణాటక డిప్యూటి సిఎం డికె శివకుమార్‌పై బిజెపి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదుచేసింది. కర్ణాటక అసెంబ్లీ విధానసౌధలోని డికె శివకుమార్ ఆఫీసును పార్టీ కార్యక్రమాలకు వాడుతున్నారని ఫిర్యాదులోబిజెపి వెల్లడించింది. విధానసౌధలోని తన ఆఫీసును కాంగ్రెస్ ఆఫీసులా డికె శివకుమార్ భావిస్తున్నారని ఫిర్యాదు చేసింది. తన విధాన సౌధ ఆఫీసులో నజ్మానజీర్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే కార్యక్రమం పెట్టుకున్నారని, ఇది మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పూర్తిగా ఉల్లంఘించడమేనని బిజెపి ఎమ్మెల్యే సురేష్‌కుమార్ తెలిపారు. ఈ విషయంలో డికె శివకుమార్‌పై కఠిన చర్యలు తీసుకుని గట్టి సందేశం పంపాలని ఎన్నికల కమిషన్‌ను ఈసందర్భంగా సురేష్ కుమార్‌ను కోరారు.



1-4pg6exHMNWJQE.qxd:1-4pg6exHMNWJQE.qxd 1/1/02 6:15 AM Page 1



# జగన్ ఇంటికెళ్లే రోజులు దగ్గర పడ్డాయి

## - సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి సీమ దశ,దిశ మారుస్తాం - చివరి ఆయకట్టుకూ సాగునీరందించి వలసలు నివారిస్తాం - టిడిపి అధికారంలోకి వస్తే..రూ.4వేలు పింఛన్ - ఎమ్మిగనూరుకు టెక్స్‌టైల్ పార్కు తీసుకొస్తా : 'ప్రజాగళం' సభలో చంద్రబాబు

**ఎమ్మిగనూరు, మార్చి 31 ప్రభాతవార్త:** ప్రజల మద్దతు కోసమే ప్రజాగళం కార్యక్రమంతో ఎన్నికల వేడి వచ్చేసింది.వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి ఇంటికి వెళ్లే రోజులు దగ్గరకు



సభలో మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

వచ్చిందని, ప్రజలు కసితో ఎదురుచూస్తున్నారని టిడిపి అధినేత చంద్రబాబు పేర్కొన్నారు. సామాజిక న్యాయం చేసేది టిడిపినేనని ఎమ్మిగనూరు ప్రజాగళం సభలో ఆయన వ్యాఖ్యానించారు. బివి.మోహన్ రెడ్డి మా కుటుంబానికి అత్యంత ఆప్తుడు. ఆయన ఎమ్మిగనూరుకి ఎన్నో సేవలు అందించారు. ఆ ఒరవడిని కొనసాగించేందుకు జయనాగేశ్వర రెడ్డి ఉన్నారని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ప్రజల అభిప్రాయం అర్థమైందన్నారు. ఎన్నికల ఫలితాలు కనిపిస్తున్నాయని..మే 13న లాంఛనమేనన్నారు. నా జీవితంలో ఇంత ఉత్సాహం, కసి ఎప్పుడూ చూడలేదని 1994లో ఇంత కసి చూశానన్నారు. ఫ్యాన్ ముక్కలై డస్ట్ బిన్‌లోకి పోవడం ఖాయమన్నారు. ఐదేళ్లలో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు ఒక్క రూపాయి అయినా పెట్టాడా అంటూ ప్రశ్నించారు. కర్నూలు పార్లమెంట్ బాగా వెనుకబడిందన్నారు. రాయలసీమకు 12వేల కోట్ల ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఖర్చు చేశానన్నారు. తాగడానికి నీళ్ల లేవు, అభివృద్ధి లేదని..రాయలసీమలో 102 ప్రాజెక్టులు రద్దు చేశారని, ఎత్తిపోతలు అన్ని పాడయ్యాయన్నారు. గురురాఘవేంద్ర లిఫ్ట్ పనిచేయడం లేదన్నారు. ఈ ప్రాంతం నుంచి బెంగళూరు, హైదరాబాద్, గోదావరి జిల్లాలకు ప్రజలు వలస వెళ్తున్నారన్నారు. రాయ లసీమ ద్రోహి జగన్ అంటూ చంద్రబాబు విమర్శించారు. యువ తను ఆదుకునే భాద్యత తనదని..టిడిపి పేదవాళ్ల పార్టీ అని..మీతోనే ఉంటామన్నారు. బీసి నినాదం టిడిపి డిఎన్ఏలోనే ఉందన్నారు. బుట్టా రేణుక పేద మహిళ అంటూ జగన్ రెడ్డి ప్రకటించారు. 2014లోనే ఆమె ఆస్తీ కోట్లలో ఉందని..బీవై రామయ్య పేదవాడంట అంటా.? చంద్రబాబు ఎద్దేవా చేశారు. మంత్రాలయంలో రెడ్లు పేదవాడంటా..మరి ఇసుక, దేవుణ్ణి ఏవరు మింగేశారని విమర్శించారు. ఆదోనిలో వలసపక్షి ఉన్నారు. మంత్రాయం, ఆదోని, గుంతకల్లులోను వీళ్ల షాడోలుగా ఉంటారు. సాయి ప్రతాప్ రెడ్డి ఎక్కడ నుంచి వచ్చారు. 1983లో వాళ్ల నాన్న కూడా టిడిపిలోనే ఉండేవారు. యుద్దాల్లో సామంత రాజును చంపేసి రాజ్యాన్ని పంచుకున్నట్లుగా వీళ్ల ఇక్కడ నాయకులను అణగదొక్కి దోచుకుంటున్నారని తెలిపారు. భూస్వాములు, పెత్తందార్లు, రౌడిల పార్టీ వైసిపి అని ఆయన అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఇంటి వద్దనే రూ.4వేలు పింఛన్ ఇస్తామన్నారు. ఎన్నికల సమయంలో వాలంటీర్లు కాకుండా వేరే వాళ్లతో ఇంటి వద్దనే పింఛన్ పంపిణి చేయించాలన్నారు. బీసీలకు అన్యాయం జరిగింది..కురువలను ఎస్సీలుగా, బోయలను ఎస్టీలుగా చేర్చాలన్న కోరిక నెరవేరుస్తామన్నారు. చేనేతలు ఎమ్మిగనూరులో ఎక్కువగా ఉన్నారని..చేనేతలకు 200, 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తామన్నారు. టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. కృష్ణ, గోదావరి అనుసంధానం చేస్తామని..గోదావరి జలాలు రాయలసీమకు ఇస్తామని హామీ ఇచ్చారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనదని చంద్రబాబు హామీలు గుప్పించారు. జగన్ ఐదేళ్లు సీఎంగా ఉన్నా డిఎస్సీ ఎందుకు ఇవ్వలేదన్నారు. ఈ ముఖ్యమంత్రి ఫేక్ ఫెలో, ఎందుకు పనిరాని దద్దమ్మ, హూ కిల్డ్ బాబాయ్.?అని అడుగుతున్నాను. గొడ్డలి వేటు ఎవరిదో అర్థమయ్యిందా.? చంపిన వాళ్లకు ఎంపీ సీటు, చనిపోయిన బాధితులపై కేసులా..? స్వయానా చెల్లినే ఇబ్బందులకు గురి చేసిన ఇలాంటి నాయకులు ముఖ్యమంత్రులు అవుతారని ఎవ్వరూ ఊహించలేదన్నారు. బీజేపి తాత్కలిక ఒప్పందం అంటూ నాపై ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. టెక్నాలజీని తప్పుడు వార్తలకు చేరవేస్తున్నారు. ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లుగా మోసం చేసే మోసగాళ్లు వచ్చారన్నారు. ఒక సామాన్యమైన వ్యక్తి, ఒక ఎంపిటీసిగా గెలిచిన వ్యక్తి, కురబల కోసం పోరాటం చేసిన వ్యక్తి పంచ లింగాల నాగరాజును ఎంపీగా ప్రకటించామన్నారు.





ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, రాష్ట్ర ఎస్‌టి సెల్ అధ్యక్షుడు దారు నాయక్‌లను సత్కరిస్తున్న గిరిజన సంఘ నాయకులు

# గిరిజనుల ప్రయోజనాలను దోచుకున్న ద్రోహి జగన్మోహన్‌రెడ్డి

## - టిడిపి నేతలు నెట్టెం రఘురామ్, శ్రీరాం రాజగోపాల్, దారు నాయక్

**జగ్గయ్యపేట, మార్చి 31, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో గిరిజనుల సంక్షేమాలకు కేటాయించే నిధులను కూడా దారి మళ్ళించి వారి ప్రయోజనాలను కొల్లగొట్టిన వైఎస్ జగన్మోహనరెడ్డి గిరిజన ద్రోహిగా చెరగని ముద్ర వేసుకున్నారని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, పార్టీ అసెంబ్లీ అభ్యర్ధి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), రాష్ట్ర ఎస్టి సెల్ అధ్యక్షుడు దారు నాయక్ ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని శుభమస్తు సమావేశ మందిరంలో ఆదివారం ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ గిరిజన ఆత్మీయ సమావేశంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నేతలు పాల్గొని ప్రసంగించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో చదువుకున్న నిరుద్యోగ గిరిజన యువతకు ఎస్టి కార్పొరేషన్ ద్వారా ఉపాధికోసం సబ్సిడీపై రుణాలు మంజూరుచేసి వారిని ఆర్థికంగా బలోపేతం చెయ్యటం జరిగిందన్నారు. అలాగే సబ్సిడీపై కార్లు, ట్రాక్టర్లు, జెసిబిలను 50 శాతం రాయితీతో అందించటం జరిగిందన్నారు. విదేశీ విద్యా విధానం ప్రవేశపెట్టి వారికి విద్యతోపాటు ఉపాధి కల్పించి ఇతర దేశాల్లో సగౌరవంగా జీవించే అవకాశాలను చంద్రబాబు కల్పించారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనులకు ఉపాధులు కల్పించే ఎస్టి కార్పొరేషన్స్‌ను తీసివేసి ఎస్టి సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్ళించి గిరిజనులు అభివృద్ధి చెందకుండా వారి జీవితాలను నాశనం చేసిన జగన్ తిరిగి మాయమాటలు చెపుతూ ముందుకు వస్తున్నాడని, ఇలాంటి ద్రోహిని చిత్తుగా ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని నేతలు కోరారు. కాగా ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, పలు హోదాల్లోగల టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి పార్టీ నాయకులు, గిరిజన సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ ఎంపీలు కేంద్రాన్ని ప్రశ్నించకుండా టైమ్ పాస్ చేశారు

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు



**విజయనగరం, మార్చి 31 ప్రభాతవార్త ప్రతినిధి** వైసీపీ పాలనలో కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎలాంటి మేలు జరగలేదని కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు వ్యాఖ్యానించారు. కేంద్రం ఇచ్చిన హామీలు నెరవేర్చని కారణంగానే తాము గతంలో కేంద్ర మంత్రి పదవులకు రాజీనామా చేశామని ఆయనన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం ఏపీకి పద్దెనిమిది హామీలు ఇచ్చిందన్నారు. కానీ వాటిని పూర్తిగా నెరవేర్చలేదన్నారు. అయితే, గత ఐదేళ్ళుగా ఈ హామీల గురించి వైసీపీ ఎంపీలు కేంద్రాన్ని ప్రశ్నించకుండా టైమ్ పాస్ చేశారని విమర్శించారు. వలంటీర్లను సీఎం జగన్ ఏ ప్రాతిపదికన తీసుకున్నారో ఇప్పటికీ తనకు అర్థం కావడం లేదని అశోక్ గజపతి వ్యాఖ్యానించారు. వలంటీర్లను ఎన్నికల కోసం వాడుకుంటున్నామని జగనే అన్నారని, అలాంటి వలంటీర్లను ఎన్నికల సంఘం తీసేస్తే టీడీపీకి, ఎన్డీయే కూటమికి ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు. ఆరోగ్యం సహకరించకపోవడం వల్లనే ఈ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడిని ఎంపిక చేయడం పట్ల అశోక్ గజపతి హర్షం వ్యక్తం చేశారు. కలిశెట్టి ఎంపీగా ఎన్నికైతే జిల్లా అభివృద్ధికి కృషి చేస్తారన్న నమ్మకం తనకుందని అన్నారు. ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి పార్టీ తనను ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేసిందన్నారు. తన మీద పార్టీ హై కమాండ్ పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అశోక్ గజపతి రాజుని ఆదర్శంగా తీసుకుని ప్రజల్లోకి వెళతానని ఎంపీగా గెలిస్తే జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నెల్లిమర్ల అసెంబ్లీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి లోకం మాధవి మాట్లాడుతూ జగన్‌ని ఇంటికి పంపించే సమయం ఆసన్నమైందన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలూ సర్వ నాశనమయ్యాయన్నారు. వైసీపీ అరాచకాలు ఆగాలంటే కూటమి అధికారంలోకి రావడం అనివార్యమన్నారు. నియోజకవర్గం నుంచి గెలిచి పవన్ కళా ్యణ్‌కి బహుమతిగా ఇస్తానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. పార్టీ నాయకులు కొండపల్లి కొండలరావు తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.



# పేదలకు మేలు చేసే వలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు కక్ష పెంచుకున్నారు

## - సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్త ప్రతినిధి:** పేదలకు మేలు చేసే వాలంటీర్ వ్యవస్థపై చంద్ర బాబు కక్ష పెంచుకున్నారని,అందుకు తాము నేరుగా జోక్యం చేసుకోకుండా తన అనుకూల సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ సంస్థ ద్వారా పోరాటం చేయిస్తున్నారని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరో పించారు. వాలంటీర్ల అంశంపై టీడీపీ అధినేత చంద్రబాబు పూటకోమాట మార్చుతున్నారని ఆరోపించారు. ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ వాలంటీర్లను పెన్షన్లు పంపిణీ చేయవద్దని ఈసీ ఆదేశించించడం దురదృష్ణకరమన్నారు., సిటిజన్స్ ఫర్ డెమోక్రసీలో ఉండే నిమ్మగడ్డ రమేష్‌కుమార్ ఎవరో రాష్ట్రంలో అందరికి తెలుసనని, స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఆయన విశ్వరూపం ప్రదర్శిం చారన్నారు. ఆయన టీడీపీ కార్యాలయం నుంచే ఆజ్ఞలు జారీ చేస్తున్నారా అనేంతగా మమైకమైన పరిస్థితి కల్పించారని ఆరోపించారు.పూర్తి స్థాయి టీడీపీ కార్యకర్తలా వ్యవహరించే నిమ్మగడ్డ,మరో ఇద్దరు ముగ్గురు కలిసి సిటిజన్ ఫర్ డెమోక్రసీ స్థాపించారని సజ్జల వివరించారు.వీళ్ళు వాలంటీర్ వ్యవస్థపై సుప్రీంకోర్టును ఆశ్రయిం చారని, కానీ కోట్లలో ఫీజులు వసూలు చేసే కపిల్ సిబాల్ వంటి న్యాయవాదిని,రిటైరైన ఐఏఎస్ అధికారులు.,రిటైరైన జడ్జిలు ఈ కేసులో నియమించుకోవడం చూస్తుంటే దీని వెనుక ఎవరున్నారో తెలుస్తుందన్నారు.

# రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు

## పోటెత్తిన భక్త జనం : సామాన్య భక్తుల తిప్పలు

**శ్రీకాళహస్తి,మార్చి31 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాయానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు కడలి తరంగాల్లా కదలి వచ్చారు. చలి తగ్గుతుంది. వేడి పెరుగుతుంది. ఎండలు దడపుట్టిస్తున్నాయి.



అయితే భక్తులు మాత్రం కడలి తరంగాల్లా కదలి వస్తున్నారు. అయితే దర్శనాలకు వచ్చిన సామాన్య జనం తిప్పలు వర్ణనాతీతంగా మారింది. శనివారం రాత్రి నుంచి వరదలా జనం తరలి వచ్చారు. పట్టణంలోని నాలుగుమాడావీధుల్లోని అతిధి గృహాలు నిండాయి. బస అవకాశం లేక ఇబ్బందులు పడ్డారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొని బాధల నుంచి విముక్తి పొందటానికి ప్రయత్నిస్తున్నారు. ఆదివారం ఈ పూజలు జరిపించుకున్న భక్తులు దర్శనాలకు తిప్పలు పడ్డారు.

**రోజుకో విధానం . . .** ఆలయంలో అధికారులు రోజు కోక విధానం అమలు చేస్తున్నారు.కంచుగడప నుంచి ఎటు చూసినా క్యూలైన్లు ఏర్పాటు చేయటంతో గందరగోళంగా మారింది.ఈ గేట్ల మాయాజాలంతో ఎవరు ఎటు వెళ్ళాలో దర్శనాలకు అవకాశం మెంతో తెలియని స్థితి చోటు చేసుకుంది.ఇక ఆలయంలోపలకు వెళ్ళటానికి ఏర్పాటు చేసిన గేట్లునుంచి ఎవరు ఎటు వెళుతున్నారు.అంతుచిక్కని ప్రశ్న. ఎవరు విఐపిలో ఎవరు సామాన్య భక్తులో తెలియలేదు. దాంతో దళారుల దందా విచ్చల విడిగా సాగింది. గేట్ల నుంచి దళారులు తాము ఒప్పందం చేసుకున్న వారిని తీసుకెళుతుంటే సామాన్య భక్తులు పెదవి విరిచారు. ఇదే అదునుగా క్యూలైన్లలో సామాన్యభక్తుల రాకను ఆపి విఐపిలంటూ తీసుకెళ్ళటం ఆశ్చర్యపరచింది, ఈ దుస్థితితో నిత్యం భక్తుల్లో అసహనం పెరిగి క్యూలైన్లను పర్యవేక్షిస్తున్న సిబ్బందిపై తిరగబడుతున్నారు. అయితే విఐపిల ముసుగులో తమ దందాను సాగించుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంస్కరణలు ప్రవేశ పెడుతున్నారు. కానీ పర్యవేక్షించే దిక్కు కరువయ్యారు. దాంతో సంస్కరణలు కేవలం ఫైళ్లకే పరిమితమౌతున్నాయి.ఇక్కడ ప్రోటోకాల్ దర్శనాల పేరిట సాగుతున్న దర్శనాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమౌతున్నాయి.

**ఇఓ వచ్చినపుడు పారదర్శకత:** ఆలయంలో పని చేస్తున్న సిబ్బందికి లాడ్జిల్లో పని చేసే వారికి అవగాహన కుదుర్చుకొని ప్యాకేజిలు అమలు చేస్తున్నారు. శనివారం రాత్రి వచ్చే భక్తులకు గదులు ఇప్పించినపుడే ఒప్పందం కుదుర్చుకుంటారు. లాడ్జి రేటుతో పాటు ఆలయంలో ప్రత్యేక, సత్వర దర్శనాలకు ప్యాకేజిలు ఖరారు చేసుకుంటారు. ఉదయం దళారి నుంచి ఫోన్ దర్శనాలకు రాచబాటగా మారింది. అయితే తమ ఒప్పందాలు బయట పడకుండా పరిశీలనకు అధికారులు వచ్చే సమయంలో మాత్రం ఎక్కడ లేని నిబంధనలంటూ అమలు చేస్తున్నారు. ఎంత కట్టుబాటు అంటే ఇఓ ఆలయంలో పర్యవేక్షించే సమయంలో మాత్రం తన సిబ్బంది ఇంత పారదర్శకతతో పని చేస్తున్నారా? అని ఆశ్చర్యపోయేలా నటిస్తున్నారు.ప్రకటనల్లో మాత్రం సామాన్యభక్తుల దర్శనాలకు పెద్ద పీట. ఆచరణలో అంతా పలుకుబడి మయం చేస్తున్నారు.

**30వేల మంది దర్శనం** శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి సుమారు 30వేల మందిభక్తులు దర్శించుకున్నట్లు సాయంత్రం విడుదల చేసిన సమాచారంలో ఆలయాధికారులు పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలను 5190 మంది పూజలు జరిపించుకున్నట్లు ప్రకటించారు.ఉదయం నుంచి 30వేల మంది దర్శించుకున్నట్లు ప్రకటించారు.

# వేదోక్తంగా సూర్యోపాసన పూజలు



దాతలకు శ్రీ అమ్మవారి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మార్చి 31, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో అర్చకులు వేదోక్తంగా సూర్యోపాసన పూజలు నిర్వహించారు. అరుణపారాయణ, ఆదిత్యహృదయం పఠిస్తూ సూర్యనమస్కారాలాచరించారు. అనంతరం శ్రీ స్వామి వారికి ధూప, దీప నైవేద్యాలు సమర్పించి పాల్గొన్న భక్తులు తీర్థప్రసాద వితరణ చేశారు. ఇక ఆదివారం సందర్భంగా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి దుర్గమ్మను దర్శించుకున్నారు. భక్తులకు సులభరీతిలో దర్శనమయ్యేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. నిత్యార్జిత సేవలైన కుంకుమపూజ, చండీహోమం, శాంతికళ్యాణం, సుప్రభాతసేవ, శ్రీస్వామివారికి అభిషేకాధి పూజలు, లక్షకుంకుమార్చన, ఖడ్గమాలార్చన, శ్రీచక్రనవణార్చనల్లో భక్తులు పాల్గొన్నారు. వేసవి సందర్భంగా భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సిబ్బంది కొనసాగించారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కి చెందిన శ్రీ వేదపవర్ కంట్రోల్ సంస్థ ప్రతినితులు రు.1,01,116ల విరాళాన్ని ఆదివారం అందించారు. అలాగే కాకినాడకు చెందిన ఎన్ సత్యనారాయణ రు.1లక్ష విరాళాన్ని అధికారులకు అందించారు. దాతలకు అధికారులు దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

**- అలరించిన నృత్యనీరాజనం** దుర్గమ్మ ఆలయంలో ధర్మపథంలో భాగంగా ఆదివారం నాడు ఎం గాయత్రి శిష్యబృందంచే ఆంధ్రనాట్య ప్రదర్శన భక్తులను అలరించింది. అలరింపు, వినాయక కౌటం, మూషికవాహన, శివకైవారం, థిల్లాన, సంధ్యాసమయం, దశావతారములు తదితర అంశాల్లో గుణసింధు, తిలోత్తమ, లీలలాస్య, నివ్య, దీపిక, తనుశ్రీ, యశస్వి, ప్రవల్లిక, ఋత్విక, కార్తీక, హేమ, మోక్షట, హేమశ్రీ, వివేక్, కళ్యాణిలు తమ నృత్యకౌశలంతో దుర్గమ్మకు నీరాజనాలందించారు.

**- భక్తులకు మెరుగైన సేవలందించాలి:** దుర్గమ్మను దర్శించుకునే భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన ధ్యేయంగా అధికారులు, సిబ్బంది పనిచేయాలని ఇఓ ఆదేశించారు. ఆదివారం ఆయన పలు విభాగాల అధికారులుతో సమావేశంఅయ్యి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పార్కింగ్, ప్రసాదముల కౌంటర్లు, డిజిటలైజేషన్, శానిటేషన్, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

దుర్గమ్మ అలంకరణ నిమిత్తం 25 గ్రాముల బరువైన బంగారుపూసలు, పగడాల దండను హైదరాబాద్‌కు చెందిన చెరువు ఆంజనేయశాస్త్రి ఆయన కుటుంబసభ్యులతో కలిసి శనివారం అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు తదుపరి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- అలరించిన నృత్యనీరాజనం:** ధర్మపథంలో భాగంగా శనివారం పలువురు కళాకారిణిలు నృత్యనీరాజనాన్ని దుర్గమ్మకు సమర్పించారు.

# సెయింట్ పాల్స్ చర్చిలో లోకేష్ ప్రార్థనలు

**అమరావతి, మార్చి 31, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరిం చుకుని మంగళగిరి సెయింట్‌పాల్స్ లూథరన్ చర్చిలో టిడిపిజాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ ఆదివారం సంద ర్శించారు. క్రైస్తవ సోద రులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు.లోకేష్‌ను క్రైస్తవ మతపెద్దలు సాదరంగా ఆహ్వా నించి ఆశీస్సులు అందించారు. మానవాళి సుఖశాంతులతో జీవిం చటానికి క్రీస్తుబోధనలు దోహదపడతాయని, శత్రువులపైన కూడాక్రీస్తు చూపిన దయ, క్షమా గుణాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు.



# ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపిలో టికెట్ల చిచ్చు..

## - పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్ బాషా - ఇండి పెండెంట్లుగా బరిలో దిగాలనే ఆలోచనలో ప్రభాకర్ చౌదరి, వరదాపురం సూరి - అదే కోవలో గుంతకల్లు జితేంద్ర గౌడ్..

**అనంతపురం, మార్చి 31 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీలో ఎన్నికల టికెట్ల చిచ్చు కొనసాగుతోంది. టికెట్టు దక్కని అభ్యర్థులు అలకపాన్పు వీడటం లేదు. పార్టీ కోసం కష్టపడి పని చేస్తే.. ఇతరులకు టికెట్లు ఇవ్వడం ఏంటి, డబ్బులకు అమ్మడమేంటంటూ తెలుగు తమ్ముళ్ల ఆక్రోశానికి గురవుతున్నారు. అందులో భాగంగా ఆయా నియోజవర్గాల్లో నిరసనలకు దిగుతున్న విషయం తెలిసిందే. అనంతపురం అర్బన్, గుంతకల్లు, కదిరి, ధర్మవరం, మడకశిర, కళ్యాణదుర్గం తదితర నియోజకవర్గాల్లో అసంతృప్తులు, ఆగ్రహ జ్వాలలు కొనసాగుతున్నాయి. అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్న ప్రభాకర్ చౌదరికి టికెట్ దక్కక పోవడంతో ఆయన మద్దతు దారులు టిడిపి కార్యాలయంపైనే దాడి చేసి విధ్వంసాన్ని సృష్టించి పార్టీ జెండాలను, ఫ్లెక్సీలకు నిప్పు పెట్టారు. ఆదివారం తన మద్దతు దారులు, టిడిపి కార్యకర్తలు, నాయకులతో ప్రభాకర్ చౌదరి ఆత్మీయ సమావేశం నిర్వహించి పార్టీ అధిష్టాన వర్గం టిడిపి టికెట్ విషయంలో పునరాలోచించకపోతే కార్యకర్తల కోరిక మేరకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు కూడా సిద్దమని ప్రభాకర్ చౌదరి ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గుంతకల్లు నియోకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ ఉన్న మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ కూడా తనకు టికెట్ దక్కక్క పోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా బరిలో దిగాలన్న ఆలోచనలో ఉన్నట్లు ఆమేరకు కార్యకర్తల నుంచి ఒత్తిడి ఉన్నట్లు సమాచారం. ధర్మవరం స్థానపు టికెట్ కోసం బిజెపి తరుపున మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తీవ్రంగా ప్రయత్నించారు. తనకే టికెట్ దక్కుతుందని చివరి వరకు ఆశించాడు. ధర్మవరం స్థానం టికెట్ దక్కకపోవడంతో రాబోయే ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా బరిలో దిగి తన అదృష్టాన్ని పరిక్షించుకోవాలని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ గట్టి పట్టుదలతో ఉన్నట్లు ఆ మేరకు కార్యకర్తలు,మద్దతు దారుల నుంచి ఒత్తిడి ఉన్నట్లు తెలుస్తోంది. ధర్మవరం శాసనసభ టికెట్ స్థానం కోసం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఎవరికివారు తీవ్రంగా ప్రయత్నించారు. ప్రస్తుతం ఆ ఇద్దరు నాయకులు ఒకరిపై ఒకరు సెటైర్లు వేసుకుంటుండటంతో రాజకీయం రసవత్తరంగా మారింది. కదిరి శాసనసభ స్థానం టికెట్ మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా వివిధ రూపాల్లో ప్రయత్నించారు. తనకు కదిరి టికెట్ ఇవ్వలేదన్న కారణంతో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం ఒక లేఖద్వారా టిడిపి నాయకుడు చంద్రబాబునాయుడుకు పంపారు. సోమవారం రోజు మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్ బాషా సీఎం జగన్ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకునే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. మడకశిర టిడిపి నేత, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కూడా తన మద్దతు దారునికి మడకశిర టిడిపి టికెట్ ఇవ్వలేదని తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మడకశిర టిడిపి టికెట్‌ను మార్పుదల చేసి టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్.రాజుకు ఇవ్వాలని ఇప్పటికీ పార్టీ అధిష్టాన వర్గంపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలియవచ్చింది. మార్పులు, చేర్పుల జాబితాలో ఎంఎస్.రాజు పేరు వెలువడుతుందని గుండుమల తిప్పేస్వామి మద్దతు దారులు ఎదురు చూస్తున్నట్లు సమాచారం. కళ్యాణదుర్గం టిడిపి ఇన్‌చార్జ్‌గా ఉన్న ఉమా మ హేశ్వర్‌నాయుడు తనకు టికెట్ దక్కక పోవడంతో ఇప్పటి వరకు అజ్ఞాతంలో ఉంటూ వచ్చారు. శనివారం రోజు అకస్మాత్తుగా ఉమామహేశ్వర్‌నాయుడుని వైసీపీలోకి రావాలని ఆ పార్టీ నేతలు కలవడం, శనివారం రోజు కర్నూలు జిల్లా పర్యటనలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో ఉమామహేశ్వర్ నాయుడు, ఆయన మద్దతు దారులు వైసీపీ తీర్థం పుచ్చుకోవడం గమనించ దగ్గ విషయం. అనంతపురం పార్లమెంట్ టిడిపి టికెట్ కోసం జెసి పవన్‌రెడ్డి తీవ్రంగా ప్రయత్నించారు. మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి తనయుడైన జెసి పవన్‌రెడ్డి 2019 ఎన్నికల్లో అనంతపురం లోక్ సభకు టిడిపి తరుపున పోటీ చేసి ఓడిపోయారు. మళ్లీ ఈ ఎన్నికల్లో పోటీ చేసి తన సత్తా చాటాలని జెసి పవన్‌రెడ్డి ప్రయత్ని ంచినా ఫలితం దక్కలేదు. దీంతో జెసి పవన్‌రెడ్డి మద్దతు దారులు కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు ఈ విధంగా పలు నియోజకవర్గాల్లో తెలుగు తమ్ముళ్ల అసంతృప్తిలో ఉండటం విశేషం.

# టిడిపికి రాజీనామా.. - జగన్ సమక్షంలో పార్టీలో చేరనున్న అత్తారు

**కదిరి, మార్చి 31 ప్రభాతవార్త** కదిరి తెలుగుదేశం పార్టీకి మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మ ఈడియా సమావేశంలో తెలిపారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే అత్తారు నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీకి రాజీనామా లేఖను జాతీయ పార్టీ అధ్యక్షులు చంద్రబాబుకు పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల కాలం తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేగా, విప్‌గా కొనసాగానని, పార్టీ అధికారంలో లేకపోయినా కార్యకర్తలకు, నాయకులతో పార్టీ కార్యక్రమాలు నిర్వహజస్తు వచ్చానన్నారు. తనకు మైనార్టీలకు చేసిన ద్రోహంపై ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో తాను అభివృద్ధి చెందుతున్న కొంత మంది ఓర్వలేక సమావేశంలో అవమానం చేశారన్నారు. ఇవి బరించలేకనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన మోహన్‌రెడ్డి నేడు 1న సోమవారం కదిరి పర్యటనకు బస్సు యాత్రలో భాగంగా వస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో వైసీపీలో చేరుతున్నట్లు కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తారు తెలిపారు. ముస్లిం మైనార్టీలంతా తమకు సహకరించాలని ఆయన కోరారు.



రాజీనామా లేఖను చూపుతున్న మాజీ ఎమ్మెల్యే అత్తారు

## కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుల సాధనకు బీజేపీతో కూటమి..

### విశాఖ పార్లమెంట్ అభ్యర్థి ఎం.శ్రీభరత్


12లో

## కూటమి అభ్యర్థులకు గుణపాఠం చెప్పాలి

ఎస్.రాయవరం, పాయకరావుపేట, రోలుగుంటలో విస్తృత స్థాయి సమావేశం : ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు


12లో



క్రికెట్ స్టేడియంలో ఆదివారం ఢిల్లీ చెన్నై మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌ను తిలకిస్తున్న క్రికెట్ అభిమానులు టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, శ్రీనివాస్, ఎన్ఆర్ఐ మహేష్

# ఐపిఎల్‌లో ఢిల్లీ ఘన విజయం

వరుసగా రెండు విజయాలు సాధించిన చెన్నైకి షాక్ ఇచ్చిన ఢిల్లీ -వైజాగ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ 20 పరుగులు తేడాతో విజయం -టాస్ గెలిచి బ్యాటింగ్ గెలిచిన ఢిల్లీ కెప్టెన్ రిషభ్ పంత్ -భారీ లక్ష్యఛేదనలో చెన్నై 171 పరుగులకు 6 వికెట్లు నష్టం -ధోనీ 16 బంతుల్లో 4 ఫోర్లు 3 సిక్స్‌లతో మొత్తం 37 పరుగులు -టాప్ లేపిన టాప్-3 ఢిల్లీ క్రికెటర్లు -చెన్నై ముందు భారీ టార్గెట్


12లో

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాజ్యసభసభ్యులు ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి వైవీ సుబ్బారెడ్డి


9లో



ఉమ్మడి కూటమి అభ్యర్థిగా పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ ఆదివారం ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈనేపథ్యంలో ఆదివారం నాడు ఆయన పలు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు హారతులతో ఘనస్వాగతం పలికారు. (విశాఖపట్నం, ప్రభాతవార్త)



గాజువాక నియోజక వర్గం వైఎస్ఆర్‌సీపీ ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన తిప్పల దేవన్‌రెడ్డికి శుభాకాంక్షలు (విశాఖపట్నం, ప్రభాతవార్త)

## టీడీపీ గెలుపే ధ్యేయంగా అందరూ కలిసికట్టుగా పని చేద్దాం..

### వైసీపీ పార్టీని రాష్ట్రం నుంచి తరిమికొడదాం -నర్సీపట్నంలో 25వ వార్డులో శంఖారావం -ముఖ్యఅతిథులుగా చింతకాయల విజయ్, పద్మావతిలు


8లో

## టీడీపీని వీడిన పలువురు నాయకులు, కార్యకర్తలు

### ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీలో చేరిక - యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు


12లో

## భీమిలీ అభివృద్ధి చేసింది మీరే

### భవిష్యత్తులో చేసేది మీరే -ప్రజలు దీవెనలతో గెలిచేది మీరే -భీమిలి ప్రజానీకం


12లో

## సంక్షేమ సారధి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

### జోరుగా ఎంపీ ఎంవీవీ ప్రచారం -17వ వార్డులో 77వ రోజుకు చేరుకుని కొనసాగుతున్న పాదయాత్ర -తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ


8లో

## గెలిపించండి.. అనకాపల్లి అభివృద్ధిలో భాగస్వాములవుదాం..

### తెలుగుదేశం, జనసేన, బీజేపీ అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్


10లో

## ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న యలమంచిలి మున్సిపల్ చైర్మన్ రమాకుమారి


12లో

## రెండు ద్విచక వాహనాలు ఢీ

### ఇద్దరు వ్యక్తులు దుర్మరణం -ఒకరికి తీవ్ర గాయాలు

11లో

## వైసీపీ గెలుపే లక్ష్యంగా చేసుకోవాలి

### 42వ వార్డులో పార్టీ కార్యాలయం ప్రారంభం -ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు


9లో

## క్రైస్తవ సోదరీమణులతో ప్రార్థనల్లో పాల్గొన్న ఎంవివి


8లో

### 29వ వార్డులో ఎలక్షన్ ప్రచార కార్యక్రమంలో

## ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్

### వంశీకృష్ణ అఖండ విజయమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి శ్రేణులు -పండుగలా సాగుతున్న ప్రచారం


12లో

## తెదేపాలోకి భారీగా చేరికలు

### అయ్యన్న సమక్షంలో టీడీపీలోనికి 40 కుటుంబాలు -ఎలక్షన్ నాటికి నర్సీపట్నంలో వైసీపీ మొత్తం ఖాళీ


8లో

## ఆలయాల ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసిన పీలా రామాకుమారి

విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త



ఆదివారం ఉదయం 90వ వార్డు గవరవీధిలోని వైఎస్ఆర్సిపీ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ తన సొంత నిదులు 15లక్షల రూపాయలతో చేపట్టనున్న శివాలయం సంతోషిమాత ఆలయాల ఆధునీకరణ పనులకు ఆనంద్‌కుమార్ సోదరి ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పీలారమాకుమారి, ఆయన బావ మోహన్ శంకుస్థాపన చేశారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధ్యాత్మికతను ప్రతి ఒక్కరు తమ దయనిందిత జీవితంలో ఒక భాగం చేసుకోవాలన్నారు. కష్టం అంటే స్పందించే ఆనందలాంటి వ్యక్తి మీకు ఎమ్మెల్యేఅభ్యర్థిగా దరొకడం మీ అదృష్టమని ఆమె ఈ సందర్భంగా అన్నారు మీకు ఏ సమస్య వచ్చినా ఆనంద్‌కుమార్ అండగా ఉంటారని హామీ ఇచ్చారు ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించిఆలయాల ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు ఈకార్య క్రమంలో వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను, ఇన్చార్జి చుక్కా ప్రసాద్‌రెడ్డి, గవరకమ్యూనిటీ పెద్దలు స్థానికులు నాయుకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలోనికి భారీగా చేరికలు

విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త

గోలుగొండ మండలం పప్పుశెట్టి పాలెం పంచాయితీలోని డి హరికృష్ణ, ఎల్ దుర్గా అనే ఇద్దరు వాలంటీర్లు వైసీపీని పార్టీని వీడి అయ్యన్న సమక్షంలో తెలుగుదేశం పార్టీలోనికి వచ్చి కండువా కప్పుకున్నారు. వీరితో పాటుగా గంగపుత్రియూత్ నుంచి సీనియర్ నాయకులు అచ్చయ్య అప్పారావు అర్జున్, అప్పలరాజు, సురేష్‌తో పాటుగా 40కుంటుబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ లోనికి వచ్చి కండువా కప్పుకున్నారు. గొలుగొండ మండలం పప్పుశెట్టి పాలెం పంచాయితీలో శంఖారావం కార్యక్రమ ంల ఏర్పాటు చేయగా ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నేతలు భారీ సంఖ్యలో వైసీపీని వీడి టిడిపి తీర్థంపుచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో భాగంగా ఎక్స్ సర్పంచ్ బెల్లపు రాజులమ్మ, ఎక్స్ సర్పంచ్ రాజుబాబు, ఎస్‌టిసెల్ వెంక టరమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కొండలరావు, లచ్యన్న నాయుడు రాయపురెడ్డి అప్పలనాయుడు నిద్ర అప్పలనాయుడుతో పాటుగా జనసేన బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పదవి ఉంటే అధికార పెత్తనం కాదు..

### భీమిలిలో చేసి చూపి నిరూపించిన మొట్టమొదటి నాయకులు ముత్తంశెట్టి



విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త

పదవి ఉంటే అధికార పెత్తనం కాదు... స్వచ్ఛమైన ప్రజాసేవ అని భీమిలిలో చేసి చూపించిన మొట్ట మొదటి నాయకుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అని భీమిలి ప్రజలు అంటున్నారు. అవంతి రాజకీయ బాట ఎప్పుడూ ప్రజా హితమే ప్రజాశ్రేయ స్సే అంటూ ప్రజలు కోసం వారికి మంచి చేయడానికి ఆహర్నిశలు శ్రమిస్తామనే లక్ష్యంతో 14వ రోజు కూడా గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నా అవంతి అని, భీమిలిలో ఎవరు పోటీ చేసిన ప్రత్యర్థి ఎవరైనా సరే మేమంతా ఓటు వేసేది ఫ్యాన్ గుర్త పై గెలిపించేది నిరంతర ప్రజా సేవకుడైన అవంతినే అంటూ మనసులో ఉన్న మాటను సంతోషంతో భయటపెట్టిన భీమిలి మండలం వాసులు. నిరంతరం ప్రజలు మధ్యలో ఉండే అవంతినే గెలుపించుకుంటాం అంటున్న ప్రజలు 14వ రోజు ఎన్నికలు ప్రచారంలో భాగంగా భీమిలి నియోజకవర్గం వైసీపీపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ 5ఏళ్లు లో వైసీపీ ప్రభుత్వంలో జగనన్న పాలనపై మీ అభిప్రాయం తెలపమని ప్రజలను అవంతి అడిగారు. ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా మడం తిప్పకుండా ఆసరా తమ ఖాతాల్లో జమ చేసినందుకు సంతోషంతో ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి భీమిలి ఎమ్మెల్యేగా మిమ్మల్ని అఖండ మాజారిటీతో గెలిపించకుంటామని జై జగన్ జై అవంతి అంటూ నినాదాలు హోరెత్తించి మళ్ళీ జగన్ననే రావాలి భీమిలిలో మీరే కావాలి అప్పుడే మా బ్రతుకులు మారాలి అంటూ ఆనందంగా వ్యక్తం చేశారు. కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ జగనన్న పాలన జనరంజకంగా ఉందని ఆయన పాలనకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని దానికి ప్రధాన కారణం మేనిఫెస్టో హామీల్లో 99.5శాతం అమలు చేసి నిబద్దత చాటుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని, అందించే ఆ సంక్షేమ పథకాలు కూడా అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా సంతృప్తి స్థాయిలో అందించడం ఆయన ధ్యేయం అని ఆయన ఈ నాలుగు న్నర ఏళ్ళలో 99.5శాతం అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ పథకాలు అందించిన జగనన్నకు సంతృప్తి లేదు ఇంకా పథకం అందని ఒక్కరైనా ఉన్నారేమో అనే ఆలోచనతో జగనన్న సురక్ష జగనన్న ఎందుకు కావాలి జగనన్నే భవిష్యత్తు అనే నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి గడప గడపకు వెళ్లి ప్రజలు సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారం చేయడం జరిగింది. జగనన్నకు సంతృప్తి లేదు ఇంకా పథకం అందని ఒక్కరైనా ఉన్నారేమో అనే ఆలోచనలతో జగనన్న సురక్ష జగనన్న ఎందుకు కావాలి జగనన్నే భవిష్యత్తు అనే నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి గడపగడపకు వెళ్లి ప్రజలు సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారం చేయడం జరిగిందని జగనన్న పాలనలో డిబిటీ నాన్ డిబిటీ రూపంలో పేదలకు రూ. 5కోట్ల 80లక్షల కోట్ల మేర పాలనను వికేంద్రీకరణ ద్వారా ఇంటి గుమ్మం వద్దకే సేవలన్నీ అందిస్తూ సామాజిక న్యాయానికి పెద్దపీట వేసి విప్లవాత్మక సంస్కరణలుతో ప్రగతి పథకంలోకి ప్రతీ గ్రామంలో వార్డులలో సుపరిపాలనతో అగ్రభాగన ఏపీ రాష్ట్రాన్ని నిలబెట్టిన గొప్ప నాయకుడు జగనన్న అని,ఆయన పాలన కోసం మనం చెప్పుకోవడం విదితమే ఆయన పాలనను పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం అనుసరించేలా చేసారని దేశ ప్రధాని మంత్రి మోదీ సైతం మెచ్చుకోవడం జరిగింది. అని, ప్రజలుకు మంచి చేయడానికి కావాల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని అది జగనన్నకు ఉందని తండ్రి సంపాదించిన ఆస్తులకు వారసులు ఉన్న ఈరోజుల్లో తండ్రి ప్రజాపాలన ఆశాయాలకు అనుగుణంగా సేవ వారసత్వం పునతిపుచ్చుకున్న గొప్ప నాయకుడు జగనన్న అని కరోనా సమయంలో కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలు అందించారని మహిళలు సాదికారతతో మహిళలే మహరాణులుని చేసిన ఘనత ఒక్క జగనన్నదే అని, ఆయన మహిళా పక్షపాతి కనుక వైసీపీ ప్రభుత్వంలో అన్నింటా మహిళలకు పెద్దపీట వేసారని రాబోయే ఎన్నికల్లో మీరంతా ఆయన పక్షాన నిలబడి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఆయన్ని గెలిపించాలని జగనన్న ముఖ్యమంత్రికావాలని అంటే భీమిలిలో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని మరో ఓటు మన విశాఖ జిల్లా ఎంపీ అభ్యర్థి బొత్సా ఝాన్సీని అఖండ మెజారిటీతో గెలుపించాలని పిలుపునిచ్చారు. ఈప్రచార కార్యక్రమంలో భీమిలి యండలం వైసీపీ శ్రేణులు ఆయా ఆయా పదవుల్లో ఉన్నావారు సచివాలయం కన్వీనర్‌లు గృహసారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ సారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి..

విశాఖపట్నం, మార్చి31, ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగాలని విశాఖ తూర్పు నియోజక వర్గం వైసీపీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ ఎంవివి సత్యనారాయణ అన్నారు. ఆదివారం విశాఖ స్థానిక జీవీఎంసీ 17వ వార్డు ఎంవీపీ కాలనీ సెక్టార్ 2, వెంకోజీపాలెంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం వార్డు కార్పొరేటర్ గేదెల లావణ్య నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలను అభివృద్ధిని ఏకకాలంలో జగనన్న ఆదేశాల మేరకు అర్హు లకు అందించామని ఎంవివి సత్యనారాయణ అన్నారు. విశాఖ తూర్పు నియో జకవర్గంలో ప్రచా రానికి గాను ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రదెడ్డిని మరల ఆశీర్వ దించారు. వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు పార్టీ శ్రేణులు అభిమానులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు, వివిధ అనబంధ సంఘాల నాయకుల పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, KONCHADA SANTOSHI W/O KONCHADA NARAYANA RAMACHANDRA RAO previously called TANGUDU SANTOSHI R/O PNO.27, SRINUVASU NAGAR COLONY, SRIKAKULAM, now changed my name from TANGUDU SANTOSHI to KONCHADA SANTOSHI Henceforth I will be called as KONCHADA SANTOSHI for all purposes.
(Ro.No.56678)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## నిరంతరం ప్రజల్లో ఉండే వ్యక్తి.. వంశీకృష్ణ శ్రీనివాస్‌ని గెలిపించండి

### ఓల్డ్ సిటీని.. గోల్డ్ సిటీగా - గ్రీన్ సిటీగా మారుస్తానన్న వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త



విశాఖ దక్షిణ నియోజకవర్గం ఏళ్ల తరబడి వెనకబడిన ప్రాంతం, గత ఎమ్మెల్యే ఏమాత్రం విశాఖ దక్షిణ నియోజకవర్గం అభివృద్ధిని పట్టించుకోలేదని కాలుష్య భూతం వెంటాడుతుందని అపరిశుభ్ర వాతావరణంలో పారిశుద్ధ్యం లేక ఇటువంటి ప్లేస్‌లో ప్రజలు జీవిస్తున్నారని విశాఖ దక్షిణ నియోజకవర్గంలో యువతకి ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అత్యధికంగా పేద ప్రజలు నివసిస్తున్న విశాఖ దక్షిణ నియోజకవర్గంలో పెరిగిన నిత్యావసరాలు వలన ప్రజల అనేక ఇబ్బందులు పడుతున్నారని అప్పుల పాలు అవుతున్నారని తెలియజేయడం జరిగింది. విశాఖ దక్షిణ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వంశీకృష్ణ శ్రీనివాసుని గెలిపించుకోవాలని ఆయన నేతృత్వంలో జనసేన, టీడీపీ, బీజేపీ ప్రభుత్వంలో విశాఖ దక్షిణ నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తారని, కాలుష్యాన్ని తగ్గించేందుకు పేదరికం తగ్గించేందుకు పరిశుభ్రతను కాపాడేందుకు అనేక చర్యలు తీసుకునేందుకు వంశీకృష్ణ శ్రీనివాస్ ఒక ప్రణాళిక ప్రకారం పని చేస్తారని తెలిపారు. ప్రభుత్వంలో గవర్నమెంట్ పోస్టులు తీయడమే కాకుండా స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ద్వారా నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించి ఉద్యోగాలు కల్పించేందుకు పూర్తిగా కృషి చేస్తారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి అయినటువంటి వంశీకృష్ణ శ్రీనివాస్‌తో విశాఖ దక్షిణ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్కరికి ఉండడానికి ఇల్లు తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట పూర్తిగా ఉంటూ పరిశుభ్రమైన వాతావరణంలో కాలుష్య రహితంగా ఉండేందుకు కృషి చేస్తారని రాజు గౌడ్ యాత జరిగిన సమావేశంలో తెలిపారు. ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి అధ్యక్షుడు రాజు గౌడ్ యాత అధ్యక్షతన జగదాంబలో గల కార్యాలయంలో జరిగిన సమావేశంలో దక్షిణ నియోజకవర్గం మైనారిటీ నాయకుడు సయ్యద్ ముస్తఫా రాజ్ కుమార్, నాయుడు, రమణ పాల్గొన్నారు.

## ఆనంద్ కుమార్ గెలుపునకు కృషి చేయండి



విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త

ఆదివారం 90వ వార్డు పరిధి బుచ్చిరాజుపాలెంలోని శ్రీ కృష్ణ యాదవ సంక్షేమ సంఘం సభ్యులతో వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సోదరి యలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్ల రమాకుమారి ఆత్మీయ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొద్దిరోజుల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్ కుమార్ గెలుపునకు అందరూ కృషి చేయాలని ఆమె కోరారు. ఆనంద్ కుమార్ గురించి నాకంటే కొన్ని నెలలుగా చూస్తున్న మీకే ఆయన పనితీరు గురించి ఎక్కువగా తెలిసినని ఆమె అభిప్రాయపడ్డారు. ఆనంద్ కుమార్‌ని గెలిపించుకుంటే మీ భవిష్యత్తు ఏ విధంగా ఉంటుందో ఇప్పటికే మీకు అర్థమై ఉంటుందని తెలియజేశారు. ఆనంద్‌కుమార్‌ని గెలిపించుకుంటే అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 90 వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను, శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న యలమంచిలి మున్సిపల్ చైర్మన్ రమాకుమారి

విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త



ఆదివారం సాయంత్రం 40వ వార్డు ఏకేసి కాలనీలో బేతేలు చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈస్టర్ వేడుకల్లో వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సోదరి ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పీల రమాకుమారి పాల్గొన్నారు. ఏసు మార్గం అందరికీ అనుసరణీయమని అందరూ శాంతి మార్గంలో నడవాలని ఆమె అభిప్రాయపడ్డారు. గుడ్ ఫ్రైడే తర్వాత మూడు రోజుల తర్వాత దేవుడు సజీవుడై లేస్తాడని క్రైస్తవులు విశ్వసిస్తారని ఆమె అన్నారు. ఈ సందర్భంగా క్రైస్తువులకు ఆమె ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థులతో ఆమె కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి పశ్చిమ నియోజకవర్గం కో-అబ్జర్వర్ పీల ఉమారాణి, వార్డ్ కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, బేతేలు చర్చ్ సభ్యులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కార్యకలాపాలు సాగిస్తున్న వారిపై

## వారిపై చర్యలు తీసుకోవాలని భీమిలి మండలాల కమిటీ డిమాండ్



విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త

భీమిలి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీను అధ్వర్యంలో జరిగిన సమావేశంలో పార్టీ పెద్దలు దాట్ల పెదబాబు యలమంచిలి సూర్య నారాయణ, బోని బంగారు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ 2019 టీడీపీ నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన గాడు వెంకటప్పడు, గాడు తాతినాయుడు, గాడు వెంకట నారాయణ, బుజ్జి రాజు, నేటి వరకు పార్టీలో ఉండి పదవులు పొంది గంటా శ్రీనివాసరావు రాగానే టీడీపీ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించడం చాలా దారుణమైన విషయం అని పార్టీ మారే ముందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అవంతి భిక్ష వలన పొందిన జెట్.పి.టి.సి డిఎల్‌డిఎ చైర్మన్ పదవులకు రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు. పార్టీ మారడం వల్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వచ్చిన నష్టమేమీ లేదని మా పార్టీలో చేరి పదవులు పొంది ఈరోజు వెళ్లిపోతున్న గంటా దొంగలు బ్యాచ్ రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్తామని మరల పార్టీ అధికారంలోకి వచ్చాక భూదందాలపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## టీడీపీపై జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు..

### టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి ఆవేదన



విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త

టీడీపీ పై జగన్‌మోహన్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురివింద గింజకు తన మచ్చ తెలియదు అలాగే జగన్ వ్యవహారిస్తున్నారని ఎద్దేవా చేశారు. టిడిపి డబ్బు ఉన్నవారికే సీట్లు ఇస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఉత్తరాంధ్ర నుంచి నెల్లూరు వరకు బిసిలకు ఇచ్చాం. సీఎం జగన్ రాష్ట్రం నలుమూలల సమన్వయకర్తలు, రెడ్డిలను పెట్టుకున్నారు. 1982 ఇప్పటి వరకు బిసి నేతల్ని టిడిపి తయారు చేసింది. ఒక్కప్పుడు వైపీపీలో ఉన్న కోణతాల రామకృష్ణ, దాడి వీరభద్రరావు జంగా కృష్ణమూర్తి లాంటి వారు వైసీపీలో ఎంత ఇబ్బంది పడ్డారో అందరికీ తెలిసు అని అన్నారు సీఎం కాక ముందు జగన్ ఆస్తి విలువ ఇప్పుడు విలువ ఎంత అని జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖలో టిడిపీ నేతలను అక్రమ కేసులు పెట్టి బైండ్ ఓవర్ రాసున్నారు. బొత్స ఏ మాట్లాడుతున్నారు ఆయనకే తెలియదని చెప్పారు. లోకేష్‌కు జడ్ కేటగిరీ పెడితే ఉలుక్కు పడుతున్నారని అన్నారు. గతంలో లోకేష్ యాత్ర సమయంలో దాడులు చేశారు జడ్ కేటగిరీ భద్రత అనేది కేంద్రం ఇస్తుంది. కేంద్ర నిఘా సంస్థలు నివేదిక ఇచ్చిన ప్రకారం జడ్ కేటగిరీ భద్రత కల్పిస్తారు ఆమాత్రం కూడా తెలియని వైసీపీ నేతలు ప్రజలకి ఏం మేలు చేస్తారని అన్నారు. వాలంటీర్లు వారి వద్ద పరికరాలు కలెక్టర్‌కు అప్పగించాలని ఈసీ ఆదేశించింది. పింఛనుల వాలంటీర్లు ద్వారా వారి వద్ద పరికరాలు కలెక్టర్‌కు అప్పగించాలని ఈసీ ఆదేశించింది పింఛన్లు వాలంటీర్లు ద్వారా ఇవ్వవద్దని ఎన్నికల కమిషన్ మాత్రమే చెప్పిందని అది తెలుగుదేశం పార్టీ పన్నాగం అని తప్పుడు ప్రచారం వైసీపీ నేతలు చేస్తున్నారని అన్నారు వాలంటీర్లు లేకపోతే పంపిణీ ఏమి ఆగదు గతంలో ఎలా పించనులు పంపిణీ జరిగిందే అలాగే జరుగుతుందని అన్నారు.

## టీడీపీ గెలుపే ధ్యేయంగా అందరూ కలిసికట్టుగా పని చేద్దాం..

విశాఖపట్నం మార్చి 31, ప్రభాతవార్త

నర్సీపట్నం టౌన్‌లో 25వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు శంఖారావం కార్యక్రమం ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, చింతకాయల రాజేష్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా విజయ్ మాట్లాడుతూ ఆంధ్ర రార్ష్ణంలో గత ఐదేళ్ళుగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్న ప్రజలు వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఈ సైకో ముఖ్యమంత్రి గద్దె దించవలసిన అవసరం ఉందని తెలియజేశారు. పప్పు, ఉప్పులా దగ్గర నుంచినిత్య వసర వస్తువులపై ధరలు పెంచేసి ప్రజలు నడ్డి విరిచారని యువతకు మోగ డీసెప్సీ అని చెప్పి కనీసం ఒక్క గవర్నమెంట్ పోస్ట్ కూడా తీసిన దాఖలాలు లేవు ఈ సైకో ప్రభుత్వంలో రేపు వృద్ధులకు పెన్షన్లు ఇవ్వడానికి రాష్ట్ర ఖజానాలో డబ్బులు లేకుండా చేశాడని తెలియజేశారు. ఈసైకోకు మరొక అవకాశం ఇస్తే ఆంధ్ర రాష్ట్రాన్ని అమ్మకానికి పెడతారని తెలియజేశారు. దీనితో పాటుగా అభివృద్ధి గురించి మాట్లాడుతూ ఆయ్యన్న మంత్రిగా ఉన్న సమయంలో నర్సీపట్నం రోడ్లు గవర్నమెంట్ హాస్పిటల్ యువతకు డిగ్రీ పాలిటెక్నిక్ కాలేజీలు తీసుకువచ్చి నర్సీపట్నం అభివృద్ధి చేశారని తెలియజేశారు. ఇప్పుడు అదే గవర్నమెంట్ ఆసుపత్రిలో సరైన సదుపాయాలు కూడా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న కనీసం పట్టించుకునే పరిస్థితిలో కూడా లేదు ఈ చేతకాని ఎమ్మెల్యే అని అన్నారు. మరలా నర్సీపట్నం పున :వైభవం తెచ్చుకోవాలి అంటే మన అయ్యన్నని భారీ మోజరిటీతో గెలిపించుకో వాలని చెప్పారు. ఈకార్యక్రమంలో భాగంగా 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేశ్ చింతకాయలు పద్మావతి జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీనివాసరావు తో పాటుగా టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదరీమణులతో ప్రార్థనల్లో పాల్గొన్న ఎంవీవీ



విశాఖపట్నం మార్చి 31, ప్రభాతవార్త

ఈస్టర్ పర్వదినం సందర్భంగా ఆదివారం విశాఖ తూర్పు నియోజకవర్గం బీచ్ రోడ్డు ఏంజిఎం పార్క్‌లో క్రైస్తవ సోదరులు సోదరీమణులతో కలిసి ప్రార్థనల్లో విశాఖ పార్లమెంట్ సభ్యులు వైసీపీ విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ పాల్గొని వారికి ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. విశాఖ ఎంపీ అభ్యర్థి డా.బొత్స ఝాన్సీలు పాల్గొన్నారు.



విశాఖపట్నం విమానాశ్రయం చేరుకున్న బీజేపీ రాజ్యసభసభ్యులు జీవీఎల్ నరసింహారావుకి ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు, వివిధ సంఘాల నేతలు, కార్యకర్తలు, అభిమానులు (విశాఖపట్నం, ప్రభాతవార్త)

## ఇఫ్తార్ విందు లో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు ఉత్తరాంధ్ర ఇంచార్జి వై వి సుబ్బారెడ్డి





విశాఖ గాజువాక లో కార్పొరేటర్ వాజ్ కమిటీ సభ్యులు ఇమ్రాన్ ఆధ్వర్యంలో లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యులు ఉత్తరాంధ్ర ఇంచార్జి వై వి సుబ్బారెడ్డి ఈకార్యక్రమంలో మంత్రి గుడివాడ అమర్నాథ్ ఎమ్మెల్యే నాగిరెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు, మాజీ ఎమ్మెల్యే లు తిప్పల గురుమూర్తి చింతలపూడి వెంకట రామయ్య పాల్గొన్నారు.
-విశాఖపట్నం, ప్రభాతవార్త

## స్వామి వారిని దర్శించుకున్నా క్రికెటర్ గంగోలి



విశాఖపట్నం, మార్చి 31 ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ వరావాలక్ష్మీ నరసింహా స్వామి వారి ని క్రికెటర్ గంగోలి ఆదివారం దర్శించుకున్నారు. ఈ మేరకు ఆలయ ఈవో ఎస్ శ్రీనివాస్ మూర్తి ఆయనకు స్వాగతం పలికారు.

## టీడీపీ నుంచి వైసీపీ లోకి భారీ చేరికలు

**ఉద్దపాలెం గ్రామ యువత ఆధ్వర్యంలో ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు**

విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త



అచ్చుతాపురం పార్టీ కార్యాలయం లో ఎలమంచిలి నియోజకవర్గం శాసన సభ్యులు యు వి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు) మాజీ డిసిసిబి చైర్మన్ యు. సుకుమార్ వర్మ (తేజ) సమక్షంలో ఉద్దపాలెం గ్రామ యువత ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ ని వీడి రాజన నాగరాజు, ఎక్స్ సర్పంచ్ చిప్పడ, అనిమిరెడ్డి రమేష్ నాయుడు, రెడ్డి రమేష్, రాజన్న అప్పలనాయుడు,కారు సంజీవరావు,రాజాన రవి, రాజాన అజయ్, ఎడ్ల హారీస్,అనిమిరెడ్డి దిలీప్ తదితరులు సుమారు 40కుంటుంబాలు వైసీపీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.వీరు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకి కృషి చేస్తామని,ఎమ్మెల్యే కన్నబాబు రాజుని అఖండ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో అచ్చుతాపురం మండలం ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోసం పూర్తి స్థాయిలో సిద్ధం...

**సామాజిక న్యాయం చేసింది వైసీపీ ప్రభుత్వం తండ్రి,కొడుకు జెడ్‌ప్లస్ సెక్యూరిటీ కోసం కూటమిలో చేరారు. బీజేపీ స్టీల్ ప్లాంట్ పై స్పష్టత ఇవ్వకుండా ప్రచారం కోసం రానివ్వద్దు బొత్స సత్యనారాయణ**

విశాఖపట్నం, మార్చి 31 ప్రభాతవార్త

సాధారణ ఎన్నికల కోసం రాష్ట్రంలో అన్ని నియోజక వర్గాలకు పూర్తి అభ్యర్థులను ప్రకటించారని రాష్ట్రమంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని బీసీలకు తమ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి న్యాయం చేశారని తెలిపారు. పేదల అభివృద్ధి కోసం వైసీపీ పాటు పడుతుం దని వారికి కావలసినవి అందించుతున్న జగన్‌మోహన్‌రెడ్డి ని ప్రజలు గుండెళ్లోపెట్టుకు న్నారని తెలిపారు.ఎక్కడి ఎక్కడి వారినో తీసుకొని వచ్చి వేరే ప్రాంతాలలో పెడుతున్న చంద్రబాబు నాయుడు కుతంత్రాలను ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు.ఎలక్షన్‌కమిషన్ ఉత్తర్వులు జారీ చేసిందని అందులో కనీసం వృద్ధప్య పింఛన్ లు కూడా ఇవ్వకుండా చంద్రబాబు పిటీషన్‌లు వేశారని ఆయన ఆరోపించారు. చంద్రబాబు నాయుడు ,ఆయన కుమారుడు లోకేష్ కోసం జెడ్ ప్లస్ సెక్యూరిటీ కోసమే కూటిమి లో చేరారు తప్పా ప్రజల కోసం కాదని ఆయన ఎద్దేవా చేశారు. తాను ఎన్నోసార్లు అధికారంలో ఉండి అధికారం కోల్పోయిన పరిస్థితులు వచ్చాయని అప్పుడు కూడా తనకు ఒక గన్ మ్యాన్ కూడా ఇవ్వలేదని ఆయన తెలిపారు. టీడీపీ 50 శాతం కూడా బలహీన వర్గాలకు ఎంపీ టికెట్లు ఇవ్వలేదని 68 శాతం వరకు వైసీపీ ఇచ్చిందని ఆయన తెలియజేశారు.చంద్రబాబుతో పాటు కూటమి విషయంలో కూడా ఇదే పరిస్థితి అని ఆయన అన్నారు. జనసేన రెండు సీట్లు బీజేపీ నాలుగు సీట్లు ఎవరికి ఇచ్చారో చూడండి అని అన్నారు.బీజేపీ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఒక స్పష్టత ఇవ్వకుండా ప్రజలవద్దకు ప్రచారం కోసం రానివ్వద్దని ఉత్తరాంధ్రప్రజలకు సూచించారు. తమ పార్టీ ఎప్పుడో కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. స్టీల్ ప్లాంట్ విషయం కేంద్రం పరిధిలో ఉంటుందని ఆయన తెలిపారు.విశాఖపట్నం



పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సి మాట్లాడుతూ విశాఖపట్నం అభివృద్ధి చేయ్యాలసింది చాలా ఉందని అన్నారు. యువత మెరుగైన ఉద్యోగాల కోసం బెంగుళూరు. హైదరాబాద్ వెళ్ళుతున్నారని వారికి కావలసి ఉద్యోగావకాశాలు ఇక్కడే కల్పించేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. తాను గతంలో 50 ఏళ్ళులకు పింఛన్‌లు ఇవ్వాలని పార్లమెంట్‌లో తెలిపానని అన్నారు.వైద్యం కోసం మెరుగైన ఆసుపత్రులు పేదలకు అందుబాటులో ఉండాలని వాటికి తాను ఒక ఆలోచనలు చేస్తూన్నామని అన్నారు. ఐటీ జోన్ ఏర్పాటుకోసం ,ఐఐఎమ్ ఏర్పాటు కోసం తాను అప్పుడు చెప్పానని తెలిపారు. రైల్వే జోన్ ఒక కళగా ఉందని దానిని నిజం చేసి ఉంటే ఎన్నో ఉద్యోగావకాశాలు వచ్చేవని పరోక్షంగా ఎంతో మంది బ్రతికేవారని ఆమె తెలిపారు.

## మరోసారి మోదీ ప్రభుత్వానే దేశ ప్రజలు కోరుకుంటున్నారు.



**ఎంపీ జీవిఎల్ నరసిహారావు**

విశాఖపట్నం, మార్చి 31 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రచారం ఊపందుకుంటుందని మరోసారి మోదీ ప్రభుత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటూ న్నారని బీజేపీ ఎంపీ జీవిఎల్ నరసింహా రావు తెలిపారు.ఆదివారం పాండురంగ పురంలో గల ఆయన నివాసంలో విలేకరు ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యన్ని అధికమిస్తామని నమ్మకం ఉందని ఎన్నికలు ప్రకటించిన వెంటనే ప్రజలు ఎవరు కావాలని నిర్ణయించారని ఆయన తెలిపారు. ఖచ్చితంగా దేశంలో మోదీ ప్రభుత్వం గెలుపొందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇతర పార్టీల వారికీ ప్రజలకు ఏమిచెప్పాలో తెలియక కేవలం వ్యక్తి గతంగా దూషించడమే పెట్టుకొన్నారని వాటి వలన ఓట్లు రావని ఆయన హితవు పలికారు. గత ఎన్నికల కంటే ఎక్కువ సీట్లు ఇప్పుడు గెలుస్తామని ఓట్లు శాతం కూడా పెరిగిందని ఆయన తెలియజేశారు. ఆంధ్ర తోపాటు కేరలో కూడా బీజేపీ గెలుస్తూదని ఆయన అన్నారు. దక్షిణాద్రిలో ధన ప్రభావం ఎక్కువ గా ఉందని పార్టీలకు అతీతంగా అందరూ వీటిని వ్యతిరేఖించాలని ఆయన కోరారు. ధనంతో ఓట్లుకు వెళ్ళడం అనేది మంచి సాంప్రదాయం కాదని ఆయన సూచించారు. రాజకీయ పార్టీలు ప్రజలకు ఏమి చేస్తారో తెలపడం తోపాటు రాష్ట్రా బాగోగులు ఏవిధంగా ఉన్నాయో ప్రజలకు తెలుపుతూ ఎన్నికలకు వెళ్ళాలని ఆయన కోరారు. జీవిఎల్ ఫర్ విశాఖ అనేది ఎప్పటికీ ఉంటుందని తనకు పోటీ చేసే అవకాశం ఉన్నా లేక పోయినా తాను విశాఖ ప్రజల కోసం ఉంటానని తెలియజేశారు.

## వైసీపీ గెలుపే లక్ష్యంగా చేసుకోవాలి..



**ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు**

విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త

వైసీపీ గెలుపు లక్ష్య ్యంగా చేసుకునే ముందుకు సాగాలని విశాఖ ఉత్తర నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈమేరకు జీవీఎంసీ 42వ వార్డు పరిధి రైల్వే న్యూ కాలనీ బజార్ లైన్ శివాలయం సమీపంలో 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల 42వ వార్డు కార్యాలయాన్ని ఆదివారం కె కె రాజు ప్రారంభించారు అనంతరం వార్డు నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన ఎన్నికలకు సంబందించి పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు సంక్షేమానికి ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ స్థానిక ప్రజలను సమన్వయ పరచాలన్నారు ఈకార్యక్రమంలో వికెపిసిఐఆర్ చైర్మన్ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటావు విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, జెసిఎస్ మండల కన్వీనర్ బులుసు జగదీష్ జిల్లా యువజన విభాగం ప్రెసిడెంట్ ఆళ్ళ శివ గణేష్, 42వ వార్డు సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ సోదరులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన కె కె రాజు

విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త

ఈస్టర్ దినోత్స వం సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు ఆదివారం పలు చర్చ్ లను సందర్శించారు ఈమేరకు 46వ వార్డు శాంతినగర్ చర్చ్ 48వ వార్డు శ్రీనివాస్‌నగర్ చర్చ్ ను కె కె రాజు సందర్శించారు ఆయా చర్చి లలో నిర్వహించిన ప్రార్ధనల్లో కె కె రాజు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా క్రిస్టియన్ సోదరులుకు కె కె రాజు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. కులా మత, రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిస్వార్థంగా పనిచేస్తున్నారని అన్నారు. సంక్షేమ సమాజ స్థాపన కై ప్రతి ఒక్కరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని విజయం వైపు నడిపించాలని కోరారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావిస్తూ ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని తిరిగి ముఖ్యమంత్రి ని చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు బాణాల శ్రీనివాసరావు, జిల్లా యువజన విభాగం ప్రెసిడెంట్ ఆళ్ల శివ గణేస్, జెసిఎస్ మండల కన్వీనర్లు నీలిరవి, వసంతాల అప్పారావు, బి గోవింద్ కె చిన్న క్రరి రామారెడ్డి, చర్చి పాస్టర్స్ 46వ వార్డు 48వ వార్డు సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ముగింపు వేడుక-మాజీ టైగర్ ట్రయంప్-2024



విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త

ద్వైపాక్షిక ట్రై-సర్వీస్ హ్యుమనిటేరియన్ ఇసిస్టెన్స్ అండ్ డిజాస్టర్ రిలీఫ్ (హెచ్ఎడిఆర్) ఉభయచర వ్యాయామం యొక్క ముగింపు వేడుక భారతదేశం,యుఎస్ మధ్య, టైగర్ ట్రయంఫ్ 2024 యుఎస్ఎస్ సోమర్‌సెట్‌లో 30 మార్చి 2024న జరిగింది.ఈ వ్యాయమం రెండుదేశాల మధ్య భాగస్వామ్యాన్ని సూచిస్తుంది.బహుళజాతి హెచ్ఎడిఆర్ కార్యకలాపాలను చేపట్టడంలో ఉత్తమ పద్ధతులు ,ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలను భాగస్వామ్యం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. హార్బర్ ఫేజ్ విశాఖలో 18 నుండి 25 మార్చి 24 వరకు నిర్వహించబడింది. ఇందులో ప్రీ-సెయిల్ చర్చలు, సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ ఎక్స్ఛేంజ్, స్పోర్ట్స్ ఎంగేజ్‌మెంట్‌లు, షిప్ బోర్డింగ్ డ్రిల్స్ మరియు క్రాస్ విజిట్‌లు ఉన్నాయి. భారతదేశం యొక్క శక్తింతమైన ,స్పష్టమైన సంస్కృతిని ప్రదర్శించే సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంలో భాగంగా రెండు నౌకాదళాల సిబ్బందికలిసి 25 మార్చి 24న హోలీ పండుగను జరుపుకున్నారు. సముద్రదశ 26నుండి 30 మార్చి 24 వరకు నిర్వహించబడింది.ఇందులో రెండు దేశాల యూనిట్లు సముద్రంలో సముద్ర కసరత్తులు చేపట్టడంతోపాటు జాయింట్‌కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుకోసం కాకినాడలో దళాలను ల్యాండ్ చేయడం మరియు హెచ్ఎడిఆర్ కార్యకలాపాల కోసం జాయింట్ రిలీఫ్ అండ్ మెడికల్ క్యాంప్ ఉన్నాయి.యుహెచ్3హెచ్, ఎంహెచ్606 హెలికాప్టర్‌లతో కూడిన క్రాస్ డెక్ హెలికాప్టర్ కార్యకలాపాలు భారత నౌకాదళం,యుస్ నౌకాదళానికి చెందిన కాకినాడ, విశాఖపట్నం నుండి నౌకల మధ్య కూడా చేపట్టబడ్డాయి.మూడు సర్వీసులకు చెందిన స్పెషల్ ఆప్స్ ఫోర్సెస్‌కూడా ఈ వ్యాయామంలో పాల్గొంది.నౌకాశ్రయం మరియు సముద్ర దశలో విశాఖపట్నం మరియు కాకినాడలోసంయుక్తసహచరులతో సంయుక్తంగా కార్యకలాపాలు నిర్వహించాయి.

## ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కె కె రాజు



విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వ వార్డులో సూరిశెట్టి లక్ష్మణ్ జనపురెడ్డి వెంకటరావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు తో కలిసి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలోయన్ రవికుమార్, ఐ రవికుమార్ సిరికి వెంకటరావు, ఆదిరెడ్డి శ్రీను, సింహాచలం గొప్ప సతీష్, పూజారి రాము, చంద్రమౌళి సబ్బవరపు శ్రీను చంద్రశేఖర్ శంకర్ శివ ప్రసాద్, సిహెచ్ శ్రీను, ఇతర పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## అంతా మీకు తెలిసే జరిగింది-అంతా మీరు అనుకున్నట్టే జరిగింది జగన్‌రెడ్డి

**ఎన్నికల ముందు ఇచ్చిన మీ జగన్నాటక దగా డీఎస్సీ కి బ్రేక్ పడింది...**
**చంద్రబాబు ముఖ్యమంత్రి గా ఈసారి తొలి సంతకం మోగా డీఎస్సీ ఫైలు పైనే.....**
**ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఫైర్...**

విశాఖపట్నం, మార్చి31, ప్రభాతవార్త

అంతా మీరే తెలిసే జరిగింది-అంతా మీరు అనుకున్నట్టే జరిగింది జగన్మోహనరెడ్డిగారు అని మాజీ మంత్రి గంటాశ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మీ 'జగన్నాటక' దగా డిఎస్సీ కి బ్రేక్ పడింది. ఐదేళ్ళపాటు నిద్రపోయి ఎన్నికలకు ముందు కోడ్ వస్తుందని తెల్సినా అడ్డగోలు రూల్స్ పెటిట డిఎస్సీ ప్రకటన ఇచ్చి జగనా ్నటకానికి తెరలేపారు. గౌరవ నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఈసారి తొలి సంతకం మెగా డిఎస్సీ ఫైలుపేనేనని ట్విట్టర్ వేదికగా గంటాశ్రీనివాసరావు ఫైర్ అయ్యారు. నిరుద్యోగులు టెట్ అని...డిఎస్సీ అని...శిక్షణకోసం వేల రూపాయలు ఖర్చుపెట్టుకున్నారని , ఎన్నికల ముందు డిఎస్సీ అంటూ హడావుడి చేసి నిరుద్యోగుల నుంచి కోట్ల రూపాయలు ఫీజుల రూపంలో వసూలు చేసుకున్నారు. మీరు చేసిన కుట్ర ప్రతి నిరుద్యోగికి అథమైపోయిందన్నారు.ఈ ఎన్నికల్లో మీకు బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారు జగన్మోహనరెడ్డిగారు అని పేర్కొన్నారు.నారాచంద్రబాబునాయుడు 14 ఏళ్ళఓ ముఖయమంత్రిగా 8 సార్లు డిఎస్సీని తీసుకొచ్చారన్నారు. నా హయాంలో 2014లో...9,061 పోస్టులతోను, 2018లో 7,729 పోస్టులతో మెగా డిఎస్సీలు ప్రకటించి వేలాది మంది ఇరుద్యోగుల కుటుంబాలలో వెలుగులు నింపిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుంద న్నారు.రాష్టంలో మిగిలి ఉన్న అన్ని ఉపాధ్యాయ ఖాలీలతో మెగా డిఎస్సీ ఇచ్చి,మీ ఉద్యోగాలను మీకు ఇచ్చే భాధ్యత చంద్రబాబునాయుడు తీసుకుంటారన్నారు. రేపు అధికారంలోకి రాబోతుంది తెలుగుదేశం- జనసే .-బిజెపి ప్రభుత్వమేనని హెచ్చరించారు. ఇలాంటి ఫేక్‌నో టిఫికేషన్ వలన రాష్టంలోని నిరుద్యోగులు అధైర్య పడాల్సిన అవసరం లేదని, భవిష్యత్ మనదేనని గంటా శ్రీనివాసరావు ఢంకా మీద దెబ్బకొట్టినట్టు చెప్పారు. మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఈసారి తొలిసంతకం మెగా డిఎస్సీ ఫైలుపేనేనని మాజీ మంత్రి గంటాశ్రీనివాసరావు తెలిపారు.



## కింజరాపు అచ్చెన్నాయుడుకి మాతృ వియోగం



విశాఖపట్నం, మార్చి31, ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుకి మాతృవియాగం కలిగింది. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాలి మండలం నిమ్మాడలోని స్వగృహంలో కళావతమ్మ (90) ఆదివారం కన్నుమూశారు. కొంతకాలంగా వయోభారంతో ఆమె అనారోగ్యం బారినపడ్డారు. ఆమెకు నలుగురు కుమారులు, ముగ్గరు కుమార్తెలు కాగా, పెద్దకుమారుడు ఎర్రనాయుడు 12 ఏళ్ళక్రితం రోడ్డుప్రమాదంలో మృతి చెందారు.భర్త దాలినాయుడు 15 ఏళ్ళక్రితం కన్నుమూశారు. రెండోకుమారుడు హరివరప్రసాద్ కోటబొమ్మాలి పివిసిఎస్ అధ్యక్షుడిగా పనిచేసారు.మూడో కుమారుడు ప్రభాకర్ డిఎస్పీగా పనిచేస్తున్నారు. అచ్చెన్నాయుడు తెదేపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు.కళావతమ్మ మృతిపట్ల తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు తన ప్రగాడ సంతాపం తెలిపారు.

## క్రైస్తవ సోదరీమణులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్న ఎంవివి

విశాఖపట్నం మార్చి 31, ప్రభాతవార్త

ఈస్టర్ పర్వదినం సందర్భంగా ఆదివారం విశాఖ తూర్పు నియోజకవర్గం బీచ్ రోడ్డు ఏంజిఎం పార్క్ లో క్రైస్తవ సోదరులు సోదరీమణులతో కలిసి ప్రార్ధనల్లో విశాఖ పార్లమెంట్ సభ్యులు వైసీపీ విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ పాల్గొని వారికి ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. విశాఖ ఎంపీ అభ్యర్థి డా.బొత్స ఝాన్సీలు పాల్గొన్నారు.



## సత్య గోశాలను సందర్శించిన సీతం గర్ల్స్ హాస్టల్ విద్యార్థినిలు



మాధవధార, మార్చి 31, ప్రభాతవార్త

స్థానిక సీతం కళాశాల గర్ల్స్ హాస్టల్ విద్యార్థినిలు సత్య గోశాలను సందర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణ్, ప్రిన్సిపాల్ డి.వి. రామమూర్తి, చీఫ్ వార్డెన్ కెప్టెన్ మీసాల సత్యవేణి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్య అతిథులైన శశిభూషణ్ మాట్లాడుతూ విద్యార్థినిలకు కొన్ని మంచి పద్ధతులను పాటిం చాలని చెబుతూ మనలో వున్న చెడు ఆలోచనలను దూరం చేసి మంచి ఆలోచనలను పెంపొందిం చుకోవాలని సూచించారు. అందరూ కలిసికట్టుగా వుండాలి, ఒకరికి ఒకరి సహాయం చేసుకోవాలని చెప్పారు. వాటితో పాటు గోమహత్యం గురించి చెబుతూ చ్యవన మహర్షి నీటి అడుగున జాలారులకి చిక్కుతాడు. అప్పుడు వారు తనతో సమానమైనది ఏదైనా ఇవ్వమని మహర్షిని అడుగుతారు. అప్పుడు మహర్షి గోవుని వారికి దానంగా ఇచ్చి దాని గొప్పతనం చెబుతారు. గోవులో సమస్త దేవతలు ఉంటారనీ, గోవును పూజించడం వలన సమస్త దేవతలను సేవించిన ఫలితం దక్కుతుందని జాలరులతో చెబుతాడు. గోవును కంటికి రెప్పలా రక్షిస్తూ ఉండాలనీ, గోవును రక్షించడం వలన, వాళ్లంతా కూడా రక్షించబడుతూ ఉంటారని అంటాడు. దాంతో ఆ జాలరులు సంతోషంతో తమ వెంట ఆ గోవును తీసుకెళతారు. అందుకే గోసేవ చేయటం ఎంతో పుణ్యం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గెలిపించండి అనకాపల్లి అభివృద్ధిలో భాగస్వాములు అవుదాం : సీఎం రమేష్



అనకాపల్లి, మార్చి 31, ప్రభాతవార్త

తనను గెలిపిస్తే అనకాపల్లికి మంచి గుర్తింపు తీసుకు వస్తానని, అభివృద్ధిలో అందరమూ భాగస్వాములు అవుదాం అని తెలుగుదేశం జనసేన బిజెపి అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి రాజ్య సభ సభ్యులు సీఎం రమేష్ అన్నారు. శనివారం రాత్రి స్థానిక వైఎంవిఏ హాల్లో ఆర్యవైశ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. అనకాపల్లి ప్రజలు మంచి నాయకులను ఎన్నుకుంటూ వస్తున్నారన్నారు. అందులో కొణతాల రామకృష్ణ, దాడి వీరభద్రరావు, పీలా గోవింద సత్యనారాయణ, గంటా శ్రీనివాసరావు వంటి వారు ఎన్నికయ్యారన్నారు. అనకాపల్లికి మంచి పేరు తీసుకువచ్చారన్నారు. గతంలో వైసీపీ నుండి గెలిచిన గుడివాడ అమర్నాథ్ పరిశ్రమల శాఖ మంత్రిగా ఎన్నికై ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేకపోయారన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించాలన్నారు. వ్యాపారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. అనకాపల్లి యువతకు తగిన ఉద్యోగాలు అవకాశాలు కల్పించేందుకు ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటానన్నారు. మీరు గెలిపిస్తే మీ రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులు సాంప్రదాయ పద్ధతుల్లో వ్యాపారాలు సాగిస్తారని అటువంటి వారికి తగిన సౌకర్యాలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ముందుగా కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు మాజీ మంత్రి టిడిపి, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ వైశ్యుల సహకారంతోనే మెయిన్‌రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగిందన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాజీ శాసనసభ్యులు గోవింద సత్యనారాయణ ప్రసంగించారు. ముందుగా ఆర్యవైశ్యులు తమ సమస్యలను నేతలు దృష్టికి తీసుకువచ్చారు. పలువురు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధ నాగ జగదీష్, ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, నీలబాబు ఉగ్గిన రమణమూర్తి, గొంతిన శ్రీనివాసరావు, పూసర్ల రాజా సూరె సతీష్, వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్‌లో భరత్ ప్రచారం



అనకాపల్లి, మార్చి 31, ప్రభాతవార్త

జీవీఎంసీ 80వార్డులో కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ నగర్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో అనకాపల్లి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ వారి సతీమణి నివేదిత పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్తూ మే 13న జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు. నేను ప్రచారానికి వెళ్తున్నప్పుడు ప్రజల నుంచి విశేష స్పందన లభించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివి నరసింహారావు, కంటపల్లె వెంకట్రావు, జి.గణేష్, లోకేష్, కేయం నాయుడు, విల్లురి శివసూరి, వేగి త్రినాథ్, కర్రీ రుద్రీ నాయుడు, బుద్ధ శ్రీను, 81వ వార్డు అంబేద్కర్ నగర్ వైఎస్ఆర్సీపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## తెదేపాతోనే రాష్ట్ర భవిష్యత్



గాజువాక, మార్చి 31, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం బీజేపీ జనసేన బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి పల్లా శ్రీనువాసరావు మద్దతుగా తోకాడ గ్రామ పరిధిలో ఉన్న శిష్ట కరణం కుటుంబాలు ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీని రాష్ట్రంలో నియోజకవర్గంలో గెలిపించాలని అభివృద్ధికి ఓటు వేయాలని కోరారు. పిల్లలు భవితవ్యం తెలుగుదేశంతోనే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా శిష్టకరణ సాధికారిక కమిటీ కన్వీనర్ బలివాడ సత్యారావు, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ ప్రతాపరావు శ్రీనువాసరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బాసంగి తిరుపతిరావు, ముంగండ సుబ్రమణ్యప్రసాద్, సివ్వాం రమేష్, దుర్గమహంతి ప్రసాదరావు, మణిపాత్రుని సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సినీ హీరో అల్లు అర్జున్ పుట్టినరోజు సేవా కార్యక్రమాల గోడపత్రిక ఆవిష్కరణ



గాజువాక, మార్చి 31, ప్రభాతవార్త

గాజువాక స్టీల్ సిటీ అల్లు అర్జున్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సినీ హీరో అల్లు అర్జున్ జన్మదిన వారోత్సవాలు ఏప్రిల్ 3 నుండి 8 వరకు జరిగే పలు రకాల సేవా కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్స్ గాజువాక టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి పల్లా శ్రీనివాస్ ఆవిష్కరించారు. అల్లు అర్జున్ ఫ్యాన్స్ ప్రతినిధులు కనక రాజు, రవి, రాము, నర్సింగ్, పరశురామ్, అప్పలరాజు, పొట్టి రవి, ఆర్మీ, యువత, ఐకాన్ అభిమాన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు




గాజువాక, మార్చి 31,ప్రభాతవార్త

పెదగంట్యాడ సీయోను శాంతి ప్రార్థన మందిరం పాస్టర్ కణితి శ్రీనివాస్‌రావు (స్టేఫెన్ పాల్) ఆధ్వర్యంలో ఆదివారం భక్తి శ్రద్ధలతో ఈస్టర్ వేడుకలను నిర్వహించారు. యేసు పునరుద్ధరణ కార్యక్రమంలో గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ యేసుక్రీస్తు జీవితం ఒకింత ప్రత్యేకమైనది, విలక్షణమైనది. ఆయన 33న్నర సంవత్సరాల జీవితం ప్రస్థానం ప్రపంచం చరిత్రలో పెనుమార్పులను తీసికువచిందన్నారు. ప్రేమ,దయ, వినయం వంటి స్వభావం వంటి అనేకమైన ఆత్మీయ పదాలకు మనిషి మనసులో చోటు లభించింది. ఒక వ్యక్తి గెలుపుబాటలో అప్రతిహతంగా దూసుకుపోవాలన్న లక్ష్యంతో యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చి,తను ఎవరో లోకానికి తెలిపారు. లోకానికి వెలుగు, జీవహారం, మార్గం, సత్యం, జీవం నేనే అని చెప్పడంలో మనిషి మనసులో ఉన్న ప్రశ్నలకు జవాబు ఇచ్చిన మరణం లేని ప్రజా రక్షకుడు యేసు అని అన్నారు. ఈ కార్యక్రమంలో, పల్లా చినతల్లి,మార్డుపూడి పరదేశి, గొందేశీ సత్యారావు, నక్క వెంకటరమణ, సంపంగి ఈశ్వర్‌రావు, పిట్టా రెడ్డి, తోకడా అప్పారావు, వాసా అప్పలరెడ్డి, టేకేటి శ్రీను, కణితి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు



అనకాపల్లి, మార్చి 31, ప్రభాతవార్త

పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు ఆదివారం శ్రీకాకుళం శ్రీచక్ర శ్రీ రాజరాజేశ్వరిదేవి ఆశ్రమ పిఠాధిపతి తేజోమూర్తుల బాలభాస్కర్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయం మర్యాదలతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఆలయ మండపంలో లలిత సహస్రనామ స్తోత్రం శ్రీ చక్రములకు 500 మంది మహిళల స్వహస్తములతో శ్రీ చక్రములకు కుంకుమ పూజభక్తులు నిర్వహించారు. గురువు లలితా సహస్ర పారాయణం, ఖడ్గమాల సూత్ర పారాయణం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట శత జయంతి ఉత్సవాల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో-చైర్మన్ డా.గ్రంధి శేఘకుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుఘోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవస్థలను అడ్డుపెట్టుకొని జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు



గాజువాక,మార్చి 31,ప్రభాతవార్త

వ్యవస్థలను అడ్డుపెట్టుకొని జగన్మోహన్ రెడ్డి సర్వనాశనం చేశారని గాజువాక తెదేపా, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు ఆరోపించారు. ఆదివారం 70వ వార్డు టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింట తిరిగి బాబు సూపర్ సిక్స్ ద్వారా అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని, తమకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన గాజువాక ఇన్‌చార్జ్ కోన తాతారావు, జనసేన రాష్ట్ర పార్టీ నాయకులు గడసల అప్పారావు, గంధం వెంకట్రావు, జీవీఎంసీ కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్ రావు, టిడిపి నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు, టిడిపి, జనసేన, బీజేపీ కుటుంబ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోవాలి



అనకాపల్లి, మార్చి 31, ప్రభాతవార్త

మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో దూసుకుపోవాలని దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాములమ్మ అన్నారు. మండలంలోని బవులవాడ పంచాయితీ, దర్జీ నగర్ కాలనీలో శారదావేలీ డెవలప్మెంట్ సమితి ఆధ్వర్యంలో లూపిన్ ఫార్మా కంపెనీ మహిళలకు శిక్షణ ఇచ్చింది. శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఎస్ఐ రాములమ్మ హాజరై మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా టైలరింగ్ శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా తన కాళ్లపై నిలుచోవాలని, భర్త సంపాదనకు తన వంతు ఆర్థిక సహాయం అందిస్తే కుటుంబ పరిస్థితులు బాగుంటాయని అన్నారు. వంటింటికే పరిమితమైన మహిళ నేడు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని అన్నారు. ఏ మహిళకు అయిన ఏ సమస్య ఉన్న తమకు తెలియపరచాలని, జిల్లా పోలీస్ మీ భద్రతే మా భాధ్యతని అండగా ఉంటుందని అన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన 60 మహిళలకు సర్టిఫికెట్‌లు అందచేశారు. ఈ కార్యక్రమంలో లూపిన్ కంపెనీ ప్రతినిధి రాజేష్ కేటీ, సంస్థ హెచ్ఆర్ మేనేజర్ శ్రీనివాసరావు, కార్యదర్శి జోగినాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు



పీఎం పాలెం, మార్చి 31, ప్రభాతవార్త

ప్రపంచమంతా శుభ శుక్రవారం ఏసు క్రీస్తు శిలువలో మరణించిన దినాన్ని ఆచరించారు. అలాగే నెతన్య బోయ పాలెం చర్చ్‌లో పాల్గొన్న విశ్వాసులు భక్తి శ్రద్ధలతో ఆరాధించారు. అలాగే ఈస్టర్ పండుగ మరణించిన యేసయ్యా తిరిగి లేచాడు అనే వేడుక సంతోషంగా భక్తులతో బోయపాలెం సంఘంలో ఆచరించారు. ముఖ్యముగా యేసు క్రీస్తు మరణం మరల ఆయన తిరిగి లేవడం అనేది ఒక ప్రత్యేకమైన సందేశం. దేవుడు మనుషుల్ని ప్రేమిస్తున్నాడు, క్షమిస్తున్నాడు, ఆదరిస్తున్నాడు అలాగనే ఒకరినొకరు ప్రేమించుకుని క్షమించుకుని కలిసి ముందుకు వెళ్లాలి. ఇది ఒక మతము కాదు గాని హృదయములో నుంచి వచ్చే ప్రేమ అయి ఉండాలని యేసయ్య తన సందేశాన్ని ఇస్తున్నాడు. ఈ దయ ఈ ప్రేమ ప్రతి మనిషిలో ఉన్నప్పుడు అందరూ జయిస్తారు ప్రతి కీడును జయిస్తారు మేలు క్షేమము అందరికీ కలుగుతుంది. ఇది యేసయ్య సందేశం ఒకరినొకరు క్షమించుకుని ప్రేమించుకుని కలిసి జీవించి ముందుకు నడవాలి ఇది అందరికీ ఎంతో ఉత్తేజాన్ని ఇచ్చే సందేశం ఈస్టర్ పండుగ అన్నారు.

## భీమిలి అసెంబ్లీ క్లస్టర్స్ ఇన్‌చార్జ్‌ల కో-ఆర్డినేటర్స్‌గా ఆనందబాబు గొల్లంగి, దేవగుప్త రమేష్



పీఎం పాలెం, మార్చి 31, ప్రభాతవార్త

టీడీపీ సెంట్రల్ బీసీ కమిటీ, అధికారకంగా విశాఖపట్నం పార్లమెంట్ 7 నియోజక వర్గాలకు క్లస్టర్ ఇంచార్జిల కో-ఆర్డినేటర్స్‌ను ప్రకటించింది. భీమిలి అసెంబ్లీ క్లస్టర్స్ ఇంచార్జ్‌ల కో-ఆర్డినేటర్స్‌గా ఆనందబాబు గొల్లంగిని, దేవగుప్త రమేష్‌ను నియమించింది. ప్రస్తుతం స్టేట్ బీసీ ఫెడరేషన్ వైస్-ప్రెసిడెంట్‌గా ఆనందబాబు గొల్లంగి పనిచేయుచున్నారు. అదనంగా ఈ పోస్టను కూడా ప్రకటించారు. దేవ గుప్త రమేష్ ప్రస్తుతం విశాఖ పార్లమెంట్ నాయి బ్రాహ్మన సాధికార సమితి చైర్మన్‌గా పనిచేస్తున్నారు. వారికీ అదనంగా ఈ పోస్టును ప్రకటించారు. ఇరువురం ఈ పోస్టలు ప్రకటించిన స్టేట్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు జోన్-1 ఇన్‌చార్జి పూతి కోటేశ్వరరావు సూచనల మేరకు భీమిలి క్లస్టర్ ఇన్‌చార్జిలతో భీమిలి బూత్ ఇన్‌చార్జిలతో కలసి కష్టించి పనిచేస్తామని, భీమిలి టీడీపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుటకు ప్రతి క్షణం పనిచేస్తామన్నారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపుకై సమిష్టిగా కృషి చేద్దాం

### రాష్ట్రంలో అరాచక పాలనకు స్వస్తి పలుకుదాం

### -భారతీయ జనతా పార్టీ పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడ కృష్ణారావు



గూడెంకొత్తవీధి, మార్చి 31 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలుపుకు బీజేపీ శ్రేణులంత సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్రంలో అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు తామంతా సిద్ధం కావాలని భారతీయ జనతా పార్టీ పాడేరు నియోజక వర్గం అసెంబ్లీ కన్వీనర్ కూడ కృష్ణారావు అన్నారు. ఆదివారం జీకేవీధి పర్యటించిన ఆయన భారతీయ జనతా పార్టీ మండల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేయడంలో వైఫల్యమయ్యిందని అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనకు స్వస్తి పలికి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ఎన్డీఏ కూటమి గెలుపుకు తెలుగుదేశం జనసేన భారతీయ జనతాపార్టీ కార్యకర్తలందరూ కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే చర్యలు ప్రతి ఒక్క కార్యకర్త తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న దౌర్జన్యాలు దాడులు హత్యలను ఆపాలంటే వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆలోచన చేసి ప్రతి ఒక్కరు ఓటు వేయాలని ఓటర్లకు సూచించారు. భారతీయ జనతా పార్టీ జీకేవీధి మండల అధ్యక్షుడు వనపల జోగిరాజు, కార్యదర్శి లకే రాము, జిల్లా ఉపాధ్యక్షులు మొట్టడం లక్ష్మణరావు, మండల ప్రధాన కార్యదర్శి లక్కీ ప్రసాద్ రావు, జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి మత్స్యరాస రామ్ కిరణ్‌కుమార్ రాజ్, చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి సాగిన నరేంద్ర ప్రసాద్, మామిడి పాపారావు వరుణ్ రాజ్, పొటుకూరి శ్రీను కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఋషికొండ బీచ్‌లో యువకులను కాపాడిన లైఫ్ గార్డులు



విశాఖక్రైమ్ - ప్రభాతవార్త

రుషికొండ సముద్ర తీరంలో మునిగిపోతున్న హైదరాబాదుకు చెందిన ఇద్దరు యువకులను ఆదివారం జీవీఎంసీ లైఫ్ గార్డులు రక్షించి వారి ప్రాణాలను కాపాడారని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. రుషికొండ సముద్ర తీరంలో హైదరాబాదు ప్రాంతానికి చెందిన రాజు వయస్సు 26, సునీల్ కుమార్ వయస్సు 25 సముద్రంలో స్నానాలకు వెళ్లి అలలకు చిక్కుకొని లోపలికి వెళ్ళిపోతు కేకలు పెడుతున్న వారిని జీవీఎంసీ లైఫ్ గార్డులు సతీష్, రాజు సకాలంలో స్పందించి వారిని రక్షించి, ఒడ్డుకు చేర్చి వారి ప్రాణాలను కాపాడారని కమిషనర్ తెలిపారు. విశాఖ నగరానికి విచ్చేస్తున్న సందర్శకులు, పర్యాటకులు, నగర ప్రజలు నగరంలో గల సముద్ర తీర ప్రాంతాల్లో సరదాగా స్నానాలు చేసేందుకు వెళ్ళి ప్రాణాలను పోగొట్టుకుంటున్నారన్నారు. జీవీఎంసీ ఏర్పాటుచేసిన లైఫ్ కార్డులు నిత్యం నిఘాతో పరిశీలిస్తూ వారి ప్రాణాలను కాపాడుతున్నారని ఆయన తెలిపారు. బీచ్ అందాలను ఆహ్లాదకరంగా ఆస్వాదించాలని, సముద్ర లోతుల్లోకి వెళ్లి ప్రాణాలను పోగొట్టుకోరాదని కమిషనర్ సందర్శకులకు పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## చిత్రలేఖనం పోటీలలో విజేతలకు బహుమతులు అందజేత

గాజువాక, మార్చి 31,ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 59వ వార్డు పరిధి మాజీ సైనికుల కాలనీలో క్రీస్తు కింగ్డమ్ చర్చ్ మత బోధకులు రామకృష్ణ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ సోషల్ సర్వీస్ పూర్ పీపుల్స్ హెల్ప్ సొసైటీ సహకారంతో చర్చిలో చిన్నారులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ చిన్నారులను అభినందిస్తూ ఆదివారం చర్చిలో అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైకాపా నగర ప్రధాన కార్యదర్శి సరగడం పత్నీ రావు పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రాంతంలో క్రైస్తవ సోదరులకు చర్చిని ఏర్పాటు చేసి గత 30సం.ల నుంచి ఎన్నో సేవలు అందిస్తున్న పాస్టర్ రామకృష్ణకు అభినందనలు తెలిపారు. సమాజంలో ప్రజల హితవు కోరేవారు చాలా తక్కువ మంది ఉంటారని కానీ పాస్టర్ రామకృష్ణ ప్రతి ఒక్కరూ మంచిగా ఉండాలని కోరుకునే వ్యక్తిని అని అన్నారు. అనంతరం చిత్రలేఖనం పోటీలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చర్చి సభ్యులు చిన్నారులు పాల్గొన్నారు.

## ఉక్కు సిఎండి అతుల్‌భట్‌తో ఎంపి జీవీఎల్ భేటీ

### మరో ఆరు నెలల్లో లాభాల బాటలో ఉక్కు కర్మాగారం : జీవీఎల్



గాజువాక,మార్చి 31,ప్రభాతవార్త

విశాఖ ఉక్కు సిఎండి అతుల్‌భట్‌తో రాజ్యసభసభ్యులు జీవీఎల్ నరసింహారావు విశాఖ విమానాశ్రయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలసి ఉక్కు కర్మాగారాన్ని అభివృద్ధి చేయడం కోసం, ఉదోగుల పేరివిజన్ వంటి పలు విషయాలు చర్చించడం జరిగింది. మరో ఆరు నెలల్లో ఉక్కు కర్మాగారాన్ని లాభాల బాటలో తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తగు కార్యాచరణ చేసిందని బీజేపీ, ఎంపీ, జీవీఎల్ తెలిపారు. కార్యక్రమంలో గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, ఉక్కునగరం మండల అధ్యక్షులు పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలికి బాసటగా..

## సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఎమ్మెల్యే చేతుల మీదుగా రూ.70వేలు చెక్కు అందజేత



గూడెంకొత్తవీధి, మార్చి 30, ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల వారికి బాసటగా పేద వారి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆపదలో ఉంటే ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని మరోసారి రుజువైంది. జీకేవీధి మండలం సీలేరు గ్రామ పంచాయితీ పరిధిలో మహమ్మద్ పైసున్నీసా బేగం అనే ఆమె గత కొన్ని రోజులుగా అనారోగ్యం బారిన పడి బాధపడుతుంది. సర్జరీకి సరిపడేంత నగదు తమ దగ్గర లేకపోవడంతో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ అందించి ఆదుకోవాలని ముఖ్యమంత్రి కార్యాలయానికి దరఖాస్తు పెట్టడంతో స్పందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.70 వేల మంజూరు చేశారు. శనివారం బాధితురాలికి పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చెక్కు అందజేశారు. తమలాంటి పేదవారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుందని స్పందించి తమకు ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటానని బాధితురాలు అన్నారు. సీలేరు సర్పంచ్, సీలేరు ఎంపీటీసీ పాల్గొన్నారు.

అగ్నికి ఆహుతైన గిరి రైతు ఐదు ఎకరాల కాఫీ తోట

## చేతికొచ్చిన పంట అగ్గిపాలు కావడంతో ప్రభుత్వమే ఆదుకోవాలంటూ రోధిస్తున్న కుటుంబం



గూడెంకొత్తవీధి, మార్చి 30, ప్రభాతవార్త

మండలంలో పెదవలస పంచాయితీ బంధవీధి గ్రామానికి చెందిన గిరి రైతు మర్రి చిన్నబ్బాయి ఐదేకరాల కాఫీ పంట అగ్నికి ఆహుతైంది. దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర రోధనకు గురయ్యారు చేతికొచ్చిన పంట అగ్గిపాలు కావడంతో లబోదిబోమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతోనే ఈ ప్రమాదం సంభవించిందని ఎంతో కష్టపడి కాఫీ తోటను పెంచుకున్నామని తమకు ఆధారమైన కాఫీ తోట అగ్నికి ఆహుతి కావడంతో తమ కుటుంబం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయామని బాధితుడు కన్నింటి పర్యంతమయ్యాడు. తమకు ప్రభుత్వమే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సంబంధిత అధికారులు స్పందించాలని వేడుకున్నారు.

## వి.అర్.పురం ఎస్ఐగా కె.నాగరాజు బాధ్యతల స్వీకరణ



వి.ఆర్.పురం, మార్చి 31, ప్రభాతవార్త

వి.ఆర్.పురం ఎస్ఐగా కె.నాగరాజు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్ఐ నాగరాజు ఇటీవల వరకు స్పెషల్ బ్రాంచ్, సిఐడి ఇంటిల్జెన్స్ తదితర విభాగంలో విధులు నిర్వహించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన వి.ఆర్.పురం వచ్చారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎస్ఐ నాగరాజు విలేఖరులతో మాట్లాడారు. ఎన్నికల నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు సమన్వయంగా పనిచేస్తూ, శాంతి భద్రతల పర్యవేక్షణలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని ఎస్ఐ పిలుపు నిచ్చారు.

## నింజాస్ అకాడమీ క్రీడాకారులకు రబ్బర్ మాట్స్ అందజేసిన డైరెక్టర్స్



నర్సీపట్నం, మార్చి 31, ప్రభాతవార్త

నర్సీపట్నం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అకాడమీ సుమారు 50వేల విలువ గల 45 స్పోర్ట్స్ మ్యాట్స్ చైర్మన్ వెలగా నారాయణరావు, డైరెక్టర్స్ సుతాపల్లి బ్రదర్స్ శ్రావణ్, శ్రీకాంత్ స్పాన్సర్ చేసి అందజేసినట్లు డైరెక్టర్స్ పారుపల్లి శ్రీనివాస్, రుత్తల రమా తెలిపారు. వీరిని ఉషా సీనియర్ కోచ్ శేఖర్, వేపాడ ప్రియాంక క్రీడాకారులకు అందజేశారు. అకాడమీ చైర్మన్ వెలగా నారాయణరావు మాట్లాడుతూ నర్సీపట్నం నుండి ఉష కుస్తీ పోటీలు ఎంతో మంది నేషనల్‌కు కూడా వెళుతున్నారని వారు రోజు క్రిందని ప్రాక్టీసు చేస్తూ దెబ్బలు తగలడం చూస్తూ చలించి పోయామని, అందుకే రబ్బర్ మాట్స్లో ట్రైనింగ్ చేస్తే దెబ్బలు తగలకుండా శిక్షణ మెరుగుపడుతుందని ఉద్దేశ్యంతో గత 6 నెలల నుండి మ్యాట్స్లో స్పాన్సర్ కోసం వెతికి చివరకు మేమే వేసుకుని కొనడం జరిగిందని తెలిపారు. మ్యాట్లపై ట్రైనింగ్ అంటే బాగా ఉమా, కిక్ బాక్సింగ్, త్వేకొండో, కరాటే యోగ వంటి ఇతర గేమ్స్ చేసుకోవచ్చని శేఖర్ తెలిపారు.

## వాలంటీర్లు అంటే ఎందుకింత భయం : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, మార్చి 31, ప్రభాతవార్త

టీడీపీ నాయకులకు వాలంటీర్లు అంటే ఎందుకింత భయమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రశ్నించారు. ఆదివారం ఆయన నాతవరంలో మాట్లాడారు. ప్రతీ నెలా 1వ తేదీనే వాలంటీర్ల ద్వారా పింఛన్ ఇచ్చే కార్యక్రమం జరుగుతుందని, అయితే ఏప్రిల్ 1వ తేదీన వాలంటీర్ల ద్వారా పింఛన్లు ఇవ్వకుండా చంద్రబాబు కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా ఒత్తిడి తీసుకువచ్చారన్నారు. వాలంటీర్లను పక్కన పెట్టడం బాధాకరమన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని అందరూ కోరుకుంటున్నారన్నారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు కుటుంబంలో మరో రెండు నెలల్లో అల్లిపూడి వెళ్లిపోవడం ఖాయమన్నారు. రాబోయే రోజుల్లో అయ్యన్న, ఆయన కుమారుడు గుండాయిజం చేస్తే ప్రజలు తొక్కేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

## పొత్తు ధర్మాన్ని పాటిస్తాం... ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తాం

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం, మార్చి 31,ప్రభాతవార్త

పొత్తు ధర్మాన్ని పాటిస్తూ ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. ఆదివారం నర్సీపట్నంలో కృష్ణాపేలస్లో జనసేన పార్టీ బూత్ కమిటీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ భావితరాల భవిష్యత్ కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తులు పెట్టుకోవడం జరిగిందన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయాలకు కట్టుబడి ఉంటామన్నారు. ఉమ్మడి అభ్యర్థి గెలిపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే గణేష్ ఎటువంటి అభివృద్ధి చేయకపోగా ప్రతిపక్ష నాయకులను విమర్శిస్తూ ఐదేళ్లు కాలయాపన చేశారన్నారు. ఏరియా ఆసుపత్రిలో కనీసం లిఫ్ట్ బాగు చేయలేకపోయారన్నారు. సెల్‌ఫోన్ల వెలుగులో ఆపరేషన్లు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. అయ్యన్న హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో అయ్యన్నపాత్రుడు 40వేల మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులంతా ఏకమై వైసీపీ పరాజయమై లక్ష్యంగా పని చేయాలన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాల్సిన అవశ్యకత ఉందన్నారు. జనసేన నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, జనసేన పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## స్వేచ్ఛ శాంతియుతంగా ఎన్నికల నిర్వహణ లక్ష్యం : రూరల్ సీఐ హరి

గొలుగొండ,మార్చి 31, ప్రభాతవార్త



స్వేచ్ఛగా స్వతంత్రంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సిఐఎస్ఎఫ్ దళాల ఫ్లాగ్ మార్చ్‌లో నర్సీపట్నం రూరల్ సీఐ బి.హరి అన్నారు. కృష్ణదేవపేటలో ఏర్పాటుచేసిన ఫ్లాగ్ మార్చ్‌లో ఎస్సై ఉపేంద్ర ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలకు పలు సూచనలు సలహాలు అందజేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇటువంటి ప్రలోభాలకు కానీ దాడులకు గాని ప్రయత్నించిన చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి అనుసరించి ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా స్వతంత్రంగా ఎంచుకునేలా అను అన్ని రకాలైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు. గ్రామాల్లో కవ్వింపు చర్యలు వద్దని వాటర్లను మభ్యపెట్టడం బెదిరింపులకు గురిచేయడం వంటి చర్యలకు ఎవ్వరు పాల్పడిన సమాచారం ఇవ్వాలని కోరారు.

# వేగంగా ఎదురెదురుగా వస్తూ రెండు ద్వీఛక్రవాహనాలుఢీ

### స్పాట్‌లో ఇద్దరు యువకులు దుర్మరణం:ఒక యువకుడికి విరిగిన కాలు



పాడేరు,మార్చి31,ప్రభాతవార్త

శనివారం అర్ధరాత్రి వేగంగా పెళ్లికి వెళుతున్న ద్వీఛక్ర వాహనం అటుగా వస్తున్న మరో ద్వీఛక్రవాహ నం ఎదురె దురు వేగంగా వస్తూ ప్రమాదవు శాత్తు ఢీ కొన్నాయి.ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు సంఘట నా స్థలంలోనే మృతి చెంద గా మరో యువకుడు కాలు విరిగిపో యింది. పాడేరు పోలీస్ సబ్ఇన్స్పెక్టర్ జి.లక్ష్మణరావు స్థానిక విలేకరులకు అందించిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి.పాడేరు మండలం సంతగండి గ్రామంలో జరుగుతున్న వివాహానికి విశాఖపట్నం నుంచి చింతపల్లి మండలం లోతుగెడ్డ పంచాయితీ మేడివాడ గ్రామానికి చెందిన కొర్ర చిరంజీవి(20), విశాఖపట్నం కైలాషపురంకు చెందిన లగుడు శంకర్(21) స్నేహితుడుతో ద్వీఛక్రవాహనంపై సంతగండి గ్రామానికి పెళ్లికి వెళుతుండగా పాడేరు మండలం గొండెలి రహదారిలో కె.కోడాపల్లి గ్రామానికి చెందిన సాగిన ప్రదీప్(23)ఇంకో ద్వీఛక్ర వానంపై స్పీడ్‌గా వస్తుండగా రాత్రి సమయంలో కావడంతో ఎదెరెదురు గా వస్తూ వేగంగా రెండు బైక్‌లు ఢీ కొన్నాయి.దీంతో ఈ ప్రమాదంలో కొర్ర చిరంజీవి(20) అక్కడిక్కడే దుర్మరణం చెందగా లగుడు శంకర్ పరిస్థితి విషమయంగా ఉండటంతో 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తీసుకువస్తుండగా మార్గ మద్యంలో లగుడు శంకర్(21)సంఘటన వద్దే మృతి చెందాడు.కొర్ర చిరంజీవి విశాఖ ఎవిఎన్ కాలేజీలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతన్నాడు,అలాగే మరో బైక్‌లో ఉన్న కె.కోడాపల్లికి చెందిన సాగిన ప్రదీప్(23) కాలు విరిగిపోవడంతో హుటాహుటిన పాడేరు జిల్లా ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేసి అత్యవసర చికిత్సలు కోసం విశాఖ కెజిహెచ్‌కు తరలించారు. ద్వీఛక్రవాహనాల ఢీ కొన్న ప్రమాదంపై కేసు నమోదు చేసి మృతదేహాలను జిల్లా ఆస్పత్రిలో ఉన్న మార్చురీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించి బందువులకు అప్పగించినట్టు ఈ ఘటనపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్టు పాడేరు పోలీస్ సబ్ఇన్స్పెక్టర్ జి.లక్ష్మణరావు తెలిపారు.ఈ ప్రమాదంలో రెండు ద్వీఛక్రవాహనాలు పూర్తిగా ద్వంసం అయ్యాయి.

# 25 నాటుతుపాకులను స్వచ్ఛందంగా పోలీసులకు అప్పగించిన గిరిజనులు

రాజవొమ్మంగి, మార్చి 31, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల రెండు పోలీస్‌స్టేషన్ల పరిధిలో 25 నాటు తుపాకులను గిరిజనులు స్వచ్ఛంద ంగా పోలీసులకు అప్పగించారని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు అన్నారు. ఆదివారం జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ టి.రఘునాధరావు అద్యక్షతన జరిగిన పాత్రికేయులు సమావేశంలో సిఐ మాట్లాడుతూ మారేడుబాక, వంచంగి, ఒకుర్తి గ్రామాలకు చెంది 8 నాటుతుపాకులను ఆదివారం స్వచ్ఛందంగా పోలీసులకు అప్పగించారన్నారు. రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌లో ఇదే రోజున లక్కవరప్పాడు గ్రామానికి చెందిన రెండు తుపాకులను స్వచ్ఛందంగా రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్యకు అప్పగించారన్నారు. జిల్లా ఎస్పీతుహిన్ సిన్హా, రంపచోడవరం అడిసినల్ ఎస్పీ జగదీష్ అడహళ్ళిల వారి ఆదేశాలు మేరకు గ్రామాల్లో పోలీసులు విస్రృతంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాల ద్వారా 25 నాటుతుపాకులను అప్పగించినట్లు సిఐ సన్యాసి నాయుడు వెల్లడించారు. లైసెన్స్ లేని తుపాకులు, నాటు తుపాకులు ఇంకా ఎక్కడైనా ఉంటే అప్పగించాలని లేని యెడల వాటితో పట్టుబడితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో సిఐ సన్యాసినాయుడు, ఎస్ఐ టి.రఘునాధరావు, హెడ్‌కానిస్టేబుల్ సుబ్బారావు, రాజకుమార్, గోవిందరాజులు కానిస్టేబుల్ సురేష్ పాల్గొన్నారు.

# దోమలు మందు పిచికారీ జరిగే గ్రామాలు ఇవే



### మలేరియా సబ్ యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్

రాజవొమ్మంగి, మార్చి 31, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, అడిషినల్ డియంఅండ్ హెచ్ఓ ప్రకాశం వారి ఆదేశాలుతో రాజవొమ్మంగి మండలంలో గల మూడు పిహెచ్సిల పరిధిలో ఎంపిక చేసిన గ్రామాల వివరాలను మలేరియా సబ్ యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్ వెల్లడించారు. గ్రామాలు వారీగా వివరాలు ఇలా ఉన్నాయి. జెడ్డంగి పిహెచ్సిలో బోర్నగూడెం గ్రామంలో ఏప్రిల్ 22 తేదీ, 20 తేదీ జి.శరభవరం గ్రామం, 16 తేదీ పెదరెల్లంగిపాడు, 18 తేదీ దుర్గానగర్, 15 తేదీ ఒకుర్తి, 19 తేదీ మారేడుబాక గ్రామాల్లో దోమలు పిచికారీ వైద్యాధికారులు పర్యవేక్షణలో జరుగుతున్నాయి. ఆరు గ్రామాల్లో 322 గృహాల్లో గల 913 గదుల్లో పిచికారీ చేయాలన్నారు. ఆరు గ్రామాల్లో 1,379 జనాభా ఉన్నట్లు వెల్లడించారు. లాగరాయి పిహెచ్సి పరిధిలో ఏప్రిల్ 26న గడుకుర్తి, 25 తేదీన బోనంగిపాలెం, 23, 24 తేదీల్లో దొనెలపాలెం, 27 తేదీన పెదపల్లి, 29, 30 తేదీల్లో అనంతగిరి, మే 1 తేదీన కింద్ర కాలనీ, మే 2 తేదీన మొల్లిమెట్ట, 3తేదీ నుండి 8తేదీ వరకు లాగరాయి గ్రామాల్లో పిచికారీ జరుగుతుందన్నారు. ఈ ఎనిమిది గ్రామాల్లో960 గృహాల్లో గల 3,140 గదుల్లో పిచికారీ జరుగుతున్నట్లు తెలిపారు. 3,511 జనాభా నివాసం ఉంటున్నారని అన్నారు. రాజవొమ్మంగి పిహెచ్సి పరిధిలో గల 9న దారకొండ గ్రామం. 10 తేదీన కొండపల్లి, 11 తేదీన డి.మల్లవరం, 13, 14 తేదీల్లో గింజర్తి, 15, 16 తేదీల్లో తిలకొండ, 17 తేదీ నుండి 28 తేదీ వరకు రాజవొమ్మంగి గ్రామంలో పిచికారీ జరుగుతుందన్నారు. ఈఊరు గ్రామాల్లో 1,008 గృహాల్లో గల 2,544 గదుల్లో పిచికారీ చేయాలన్నారు. ఈగ్రామాల్లో 4,303 మంది జనాభా ఉన్నట్లు ప్రసాద్ అన్నారు. మూడు పిహెచ్సిల వైద్యాధికారులు, సిబ్బంది సహకారంతో పిచికారీ జరుగుతున్నట్లు చీడిపల్లి ప్రసాద్ అన్నారు.

# లోకసంక్షేమార్థమే యేసు పునరుద్దానం

### మండలంలో భక్తిశ్రద్ధలతో క్రైస్తవుల 'ఈస్టర్' వేడుకలు

కొయ్యూరు, మార్చి31, ప్రభాతవార్త



లోకసంక్షేమార్థమే ప్రభువైన యేసుక్రీస్తు సమాధిచేయబడిన మూడవరోజు పునరు ద్దానం పొందినట్లు దైవసేవకులు ప్రసంగించారు. ఆదివారం మండలకేంద్రంలో యునైటెడ్ చర్చి, ఫిలడెల్ఫియా, పెంతుకోస్తు, ఒలీవల, క్రైస్ట్, ఏలీయ ప్రార్ధనామందిరాలతోపాటు మండలంలోని పలు గ్రామాల్లోని పలుచర్చిల్లో ఈస్టర్ వేడుకలు విశ్వాసులు, దైవసేవకులు ఘనంగా నిర్వహించారు. ఈ రాజేంద్రపాలెం యునైటెడ్‌చర్చి పాస్టర్ కుమారి, విశ్వాసులు మండలకేంద్రంలో ఆధ్యాత్మిక శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ-యేసుపునరుద్ధానం లోకంలోశాంతి, సమాధానం, ప్రేమ,వాత్సల్యం ప్రజలమధ్య పెరిగాయన్నారు. ప్రయాసపడి భారమోసు కునువారు,జనులకు ప్రభువైన యేసుక్రీస్తువలనే విశ్రాంతి లభిస్తుందన్నారు. ఈ వేడుకల సందర్భంగా మండలంలోని చర్చిలన్నీ విశ్వాసుల ప్రత్యేకప్రార్ధ నలతో కిటకిటలాడాయి.

# ఆరోస్టింగ్ టేకుప్లాంటేషన్ల పునరుద్ధరనకు చర్యలు

### నల్లగొండ ప్లాంటేషన్‌ను పరిశీలించిన ఎపిసిసిఎఫ్ చిరంజీవిచౌదరి



కొయ్యూరు, మార్చి31, ప్రభాతవార్త

దశాబ్దాలుగా ప్రభుత్వరిజర్వు అటవీభూముల్లో నాటినటేకుతోటలను తొలగించకేంద్రంలో ఆరోస్టింగ్ పూర్తి చేసిన టేకుతోటల్లో తక్షణమే ప్లాంటేషన్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని ఎపిసిసిఎఫ్ రాష్ట్రఅటవీశాఖ ముఖ్యసం రక్షణ ధికారి చిరంజీవిచౌదరి అన్నారు. మండలంలోని బూదరాళ్ల,పెదవలస ప్రాంతాల్లో తమ అటవీబృ ందంతో కలిసి ఆదివారం పర్యటించిన ఆయన మండలంలోని నల్లగొండలో ఉన్న 62,63టేకు ప్లాంటేషన్లను కూడా పరిశీలించారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్లాంటేషన్ చెక్కుచెదర కుండా ఉండటంపైన స్థానిక అటవీఅధికారుల పనితీరుపైనా, నల్లగొండ గ్రామస్థుల సహకారంపైనా ఆయన సంతృప్తి వ్యక్తంచేసారు. అనంతరం ఏపుగా ఉన్న ప్లాంటేషన్ పరిశీలించిన ఆయన ఆరోస్టింగ్ ప్రారంభించాలని, టేకుకలప నిల్వచేయవలసిన డిపోలను ఆదేశించారు. అదేసమయంలో ఆయాస్థానంలో రీప్లాంటేషన్ పునరుద్ధరణ పనులు కూడా త్వరితగతిన ప్రారంభించాల న్నారు. కొమ్మికొండ, నల్లగొండ ప్లాంటేషన్లలో ఆరోస్టింగ్ పూర్తవుతున్నవేళ సూర్యాప్లాంటేషన్ పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ పర్యటనలో విశాఖసిసిఎఫ్ శ్రీకాంత్‌రెడ్డి, డిఎఫ్ఒ జగన్నాథ్‌సింగ్, చింతపల్లిడిఎఫ్ఒసూర్యనారాయణ,నర్సీపట్నం సునీల్‌కుమార్.పాడేరుడిఎఫ్ఒ. వినోద్‌కుమార్ స్క్వాడ్ డిఎఫ్ఒశ్యాముల్ దొర, కృష్ణదేవిపేట రేంజర్ వెంకట్రావు,పెదవలస రేంజర్ జగదీష్, సిబ్బంది జగన్నాథ్ డిఎఫ్ఒ సబ్బా రావు, బాలరాంబెల, సత్యనారాయణ,స్థానికబీట ఎరుకులమ్మ, నల్లగొండగ్రామపెద్దల లోతుట్టవకొండ, చిన్నబ్బాయి, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

పాడేరు, మార్చి31, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు ఆదివారం ఉదయం నుంచి చేరుకుని తీరారు.అమ్మవారి దర్శనానికి వచ్చినభక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజ లు నిర్వహించి మొక్కులను తీర్చుకున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు,ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొట్టగుళ్లి రామారావు ఆధ్వర్యంలో ఉచిత ప్రసాదం పంపిణీ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఆనాటి హృదయాలు కలిసిన వేళ..!

### 'గెట్‌టుగెదర్' గురుకులపూర్వవిద్యార్థుల 'హగ్ఈచ్అదర్'



కొయ్యూరు, మార్చి31, ప్రభాతవార్త

ఆనాటి హృదయాలు ఒక్కచోట కలుసుకుని ఆనందంలో ఆనాటి తీపిజ్ఞాప కాలు ఒకరికొకరు పంచుకుంటూ, ఒకరినొ కరు ఆత్మీయంగా ఆలింగ నం చేసుకున్న అరుదైన సంఘటన ఆదివారం మండలం లోని కాకరపాడులో ఓ శుభకార్యంలో అనుకోకుండా చోటుచేసుకుంది.కొయ్యూరు గురు కులపాఠశాల పూర్వవిద్యార్థులైన 1998-99 పదోతరగతి బ్యాచ్‌కు చెందినవారంతా ఒకేచోటకు చేరి, సుమారు 25ఏళ్లనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ప్రస్తుతం ఎవరెవరు జీవితాల్లో ఏఏరంగాల్లో స్థిరపడ్డారో? ఒకరినొకరు ప్రేమ, ఆప్యాయ తలతో అడిగితెలుసుకున్నారు. మరోసారి మరోచోట కలవాలని నిర్ణయించుకుని బాధాతప్త హృదయాల తోనే ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకున్నారు.కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు కాఫీబోర్డుసభ్యులు జైతిప్రభా కర్,ఉపాధ్యాయులు రామకృష్ణ, పద్మనాభం,ఐసిడిఎస్ సీఓ ప్రవీణ్, చిన్నబ్బాయి పాల్గొన్నారు.

# పాడేరు టిడిపి అభ్యర్థి 'కిల్లు'ను మార్చాల్సిందే!

### మండలకేంద్రంలో టిడిపిశ్రేణులు ఆందోళన

కొయ్యూరు, మార్చి31, ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికలదృష్ట్యా పాడేరు టిడిపిఅభ్యర్థిగా కిల్లు వెంకటరమేష్‌నాయుడును ప్రకటించిన అధిష్టానం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటూ నియోజకవర్గంలో టిడిపికి ఓటమితప్పదని మండల టిడిపినేతలు, కార్యకర్తలు హెచ్చరించారు. ఈమేరకు ఆదివారం మండలకేంద్రంలో రాజేంద్రపాలెం వారపు సంతలో కొంతసేపు నిరశన కార్యక్రమంచేపట్టి అధిష్టాన నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. కొత్తగా పార్టీలోనికి వచ్చినవారికి టికెట్ ఎలా కేటాయిస్తారంటూ ప్రశ్నించారు. కిల్లురమేష్‌నాయుడుకి ఇచ్చిన టికెట్‌ను వెనక్కితీసుకుని,జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్‌కు కేటాయించాలని వారు డిమాండ్ చేసారు. కార్యక్రమంలో టిడిపినేతలు మొట్టడం రాజశేఖర్, చక్రి, కోసూరురాంబాబు, శ్రీనువాసుచౌదరి(టింకు, అనిశెట్టి నాగేశ్వరావు తదితరులు పాల్గొని, పెద్దఎత్తున నినాదాలు చేసారు.

# ఘనంగా శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి ఆలయ 14వ వార్షికోత్సవం



పాడేరు,మార్చి31,ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు పట్టణం జిసిసి కార్యాలయం ఎదురుగా ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయం 14వ వార్షి కోత్స వం ఆదివారం ఆలయ ధర్మకర్త, క్లాస్-1 కాంట్రాక్టర్ పరిటాల నాగేశ్వరరావు, గంగాభవానీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వార్షికో త్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.శ్రీ అభయ ఆంజనేయుని దర్శించు కుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు రమణి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా అలాగే వాసవి హిల్స్ ప్రతినిధి శ్రీనాధు శ్రీనివాసరావు తదితరులు ప్రత్యేక పూజలు చేసారు.

# ఘనంగా స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స ఎక్స్‌పో -2024

విశాఖపట్నం, మార్చి 31 ప్రభాతవార్త



స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్‌పో-2024 పోర్టు కళావాణి ఆడిటోరియం విశ్వనాథ్ కన్వెన్షన్స్‌లో ఘనంగా నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ ఎం. రామునాయుడు,ప్రిన్సిపాల్ఎం.వాణిశ్రీ ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమంలో భారతదేశం నలుమూ లల నుండి అధ్యాపకులు,వివిధ పాఠశాలల అధి పతులు,విద్యావేత్తలు హాజరయ్యారు. భారతీయ విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్న స్కూల్ ఆఫ్ వండర్‌కిడ్స్ ఎక్స్‌పో ఈ వెంట్ పట్ల హర్షం వ్యక్తం చేశారు. వివిధ పాఠశాలల్లో విద్యను పెంపొందించడం కోసం భారతదేశంలోని ఇతర విద్యావేత్తలతో పంచుకునే లక్ష్యంతో కేజీ స్థాయిలో ఎలాంటి పుస్తకాలు లేకుండా పాఠశాలలో వినూత్న విధానాలు, ఉత్తమ అభ్యాసాలను పెంపొందించడంపై అభినందనలు తెలియజేశారు. ఈవెంట్‌లో భాగంగా పిల్లలు అసాధారణ ప్రతిభను ప్రదర్శించారు. యుకేజీ పిల్లలు ప్రపంచ పటంలోని అన్ని దేశాలను వారి రాజధానులతో పాటు గుర్తించడం ద్వారా ప్రేక్షకులను ఆశ్యర్యపరిచారు. ఎల్‌కేజి పిల్లలు వెయ్యి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. భారతదేశ మ్యాప్‌లోని అన్ని రాష్ట్రాలను వాటి రాజధానులు భౌగోళిక స్వభావాలతో పాటు గుర్తించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు.

# ప్రముఖ కార్మికనాయకుడు డికె శర్మకు ఘన సన్మానం



జగదాంబ, మార్చి31, ప్రభాతవార్త

గీతా మకరందం సంస్థ ఆరో వార్షికోత్సవం సందర్భంగా మాతృమూర్తులకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ యూనియన్‌నాయకులు కార్మిక నేత డికె శర్మను డాక్‌లేబర్‌బోర్డు అండ్ విశాఖపట్నం పోర్టు అథారిటి కార్మికులు ఘనగా సత్కరించారు. ఈ సందర్భంగా గీతా మకరందం సంస్థప్రతినిధులు మాట్లాడుతూ త్రి సంవతసరం వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న మాతృమూర్తుఉ ప్రతి సంవత్సరం ఘనంగా సత్కరించారు. ఈ ఏడాఇకూడా మాతృమూర్తుల సేవతోపాటు కార్మికనేత శర్మను ఘనంగా సత్కరించడం మా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

# రంపచోడవరం అసెంబ్లీ టిడిపి అభ్యర్థిని మార్చకపోతే మూకుమ్మడి రాజీనామాలు

### అరకు పార్లమెంట్ టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు

రాజవొమ్మంగి, మార్చి 31, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం అసెంబ్లీ ఎన్నికలకు మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా మిరియాల శిరీషాదేవిని ఎంపిక చేయడంపై ఆదివారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో టిడిపి పార్టీ అన్ని స్థాయిల నాయకుల సమా వేశం జరిగింది. ఈసందర్భంగా అరకు పార్లమె ంట్ టిడిపి ఉపాధ్యక్షులు దంతులూరి శివరామ చంద్రరాజు మాట్లాడుతూ గత ఐదేళ్ళుగా టిడిపి పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేసిన మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి వంతల రాజేశ్వరిని కాకుండా ఎవరికీ తెలియని ఒక వ్యక్తిని పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించడం చాలా అన్యాయమని అన్నారు.ఈవిషయంలో వంతల రాజేశ్వరికి కాని పార్టీ కోసం పనిచేసిన మరొకరికి టిక్కెటు మార్పు చేయకపోతే,మూకుమ్మడి రాజీనామాలను చేయాల్సి వస్తుం దంటూ మూకుమ్మడి తీర్మానాలను చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో 19 పంచాయతీలకు చెందిన సీనియర్ నాయకులు, మండల, గ్రామ, నియోజకవర్గ,పార్లమెంట్,రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైకుంఠపురంలో గల వనదుర్గాదేవికి బోనాలుతో పూజలు



రాజవొమ్మంగి, మార్చి 31, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయతీ వైకుంఠపురంగ్రామ సమీప అటవీ ప్రాంతంలో ఆర్అండ్‌బి రహదారి ప్రక్కనే ఉన్న వనదుర్గాదేవి ఆలయంలో ఆదివారం బోనాలుతో బోర్నగూడెం గ్రామస్థులు పూజలను చేసారు. బోర్నగూడెం గ్రామస్థులు అందరూ బోనాలుతో వనదుర్గాదేవి ఆలయానికి వెళ్ళి జలధారతో అమ్మవారికి ముందుగా పూజలు చేసారు. ప్రతీ ఇంటి నుండి తీసుకుని వెళ్ళిన పసుపు, కుంకుమ, గాజులు, చీరలు, నైవేద్యంలను అమ్మవారికి సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. గ్రామప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలా చూడాలంటూ దుర్గాదేవిని కోరుకున్నారు. ఆలయం మంతా భక్తజనులుతో కిక్కిరిసిపోయింది. చుట్టూ దట్టమైన అడవి మధ్య ఉన్న ఆలయం చుట్టూ ప్రశాంత వాతావరణంలో ఓపండుగలా కార్యక్రమం సాగింది. దుర్గాదేవి నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. ఈకార్యక్రమంలో దాసరి ఏసుబాబు, సలాది నాగమణి, కట్టా నూకరత్నం, రాజ్య వరలక్ష్మి, పసల శివరామకృష్ణ, దాసరి పైడిమల్లి, బీముని లక్ష్మణరావు, సూర్యబాస్కరరావు, యర్రంశెట్టి సూర్యాకాంతం, ఉలిసే సూర్యాకాంతం, బాలెం పెదకాపు, పావంతి తాతాజీ. అడ్లబోయిన అమ్మాజీ, భీముని రాజారావు, కొడవలి వీరలక్ష్మి, రెడ్డి సత్య, గుమ్మ జ్యోతి, బూడిద మల్లిఖార్జున, కేశంశెట్టి శ్రీనివాస్, జర్తా సత్యవతి, మాకాడ వీరలక్ష్మి, కురుముళ్ళ శేషు, భీముని లక్ష్మణరావు, భీముని సూర్యబాస్కరరావు, కాళ్ళ వీరబాబు, టీచర్ యర్రంశెట్టి వెంకటేశ్వరరావు, గ్రామస్థులు అందరూ పాల్గొన్నారు. బోర్నగూడెం గ్రామంలో గల కొండరాజులుబాబు, సింగారమ్మతల్లి, వీరభద్రుల ఆలయాల్లో గ్రామస్థులు అందరూ ఐక్యంగా ఇదే రోజున పూజలను చేసారు.

# 4వ 'శివసాయి' సినీ సంగీత విభావరి

జగదాంబ, మార్చి31, ప్రభాతవార్త

ఈనెల 4వ తేదీ సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో శివసాయి సాంస్కృతిక సంగీత సంస్థ ఆధ్వర్యంలో సాయంత్రం 5.30 గంటల నుండి 'మనసు గతి ఇంతే..మనిషి బ్రతుకింతే' శీర్షికన సినీ సంగీత విభావరిని నిర్వహిస్తున్నటు వ్యవస్థాపకుడు,గాయకుడు విఎం గోపాలరావు తెలిపా రు.ఈ మూడుగంటల సినీ సంగీత విభావరిలో ఘంటసాల సుశీల,బాలు ఆలపించిన మధుర గానాలతో సంగీ తప్రియులను అలరించనున్నారు.అభిమానులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులు సస్పెన్షన్

జగదాంబ, మార్చి31, ప్రభాతవార్త

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వైఎస్సార్‌సిపి నేతలు భీమిలి జడ్‌పిటిసి సభ్యుడు వెంకటప్పడు, సింగనబంద సర్పంచ్‌గాడు వెంకటనారాయణ, తాళ్ళవలస ఉప సర్పంచ్ బిఎస్ఎన్ రాజు, లక్ష్మీపురం సచివాలయం కన్వీనర్ గాడు తాతినాయుడులను పార్టీ నుండి సస్పెండ్ చేసినట్టు భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ ప్రకటించారు.

# గాయిత్రి కళాశాలలో ఆస్త్రా 2024 మేనేజ్మెంట్ సదస్సు ముగింపు

విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త




గాయిత్రి విద్యా పరిషత్ డిగ్రీ పీజీ కళాశాల రుషికొండ క్యాంపస్‌లో గత రెండు రోజులుగా నిర్వహించిన జాతీయ స్థాయి మేనేజమెంట్ విద్యార్థి సమావేశం ఆస్త్రా 2024 ఆదివారంతో ముగిసింది. విద్యార్థులకు అభ్యాసం నెట్‌వర్కింగ్ ప్రేరణ అనే ప్రధాన అంశాలుగా నిర్వహించారు. 32కళాశాల ల నుంచి 400మందికి పైగా విద్యారు లు పాల్గొన్నారు.ఆస్త్రా యువ మేనేజ్‌మెంట్ ఔత్సహికుల అపారమైన ప్రతిభను ప్రదర్శించింది. ఈకార్యక్రమంలో విభిన్నమైన అధికారిక అనధికారిక కార్యకలాపాలు జరిపారు.ఔత్సాహిక విద్యార్థులకు వారినైపుణ్యాలను ప్రదర్శించడానికి ఒక వేదికను అందించింది. ఈకార్యక్రమానికి ఇంటిగ్రల్ ట్రేడింగ్ లాజిస్టిక్స్ మేనేజింగ్ పార్టనర్ రాజేష్ గ్రంధి ముఖ్య అతిధుగా విచ్చేయగా గాయిత్రి విద్యా పరిషత్ వ్యవస్థపకు సభ్యులు ప్రొఫెసర్ పి వి శర్మ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్ రజని ఇతర అధ్యాపకులు బృందంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# యునైటెడ్ నేషన్స్‌లో అక్షయపాత్ర 4 బిలియన్ల భోజన మైలురాయిని జరుపుకుంది

జగదాంబ, మార్చి31, ప్రభాతవార్త

యునైటెడ్ నేషన్స్ ట్రస్టీషిప్ కౌన్సిల్ చాంబర్స్‌లో పోషణ వేడుకను చూడండి. అక్షయపాత్ర ఫౌండేషన్ గత 24 సంవత్సరాల నుంచి భారత ప్రభుత్వ భాగస్వామ్యంతో భారతదేశంలో ఆకలిని నిర్మూలించడంలో తన అంకితభావాన్ని ప్రదర్శిస్తుంది. భారతదేశపు పిల్లలకు 4 మిలియన్ల భోజనాన్ని అందించడంలో అక్షయపాత్ర యొక్క అద్భుతమైన ప్రయాణాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది. శుచిశుభ్రత కలిగిన వంటశాలల నుండి ఆనందకరమైన ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదులలో చదివే విద్యార్థుల కోసం ప్రతిరోజు 22 లక్షల పోషకాలతో కలిగిన భోజనాలను పంపడం జరుగుతుంది. ప్రతి భోజనం విద్యార్థుల కలలతో నిండిన భవిష్యత్ వైపు ఒక అడుగు వేస్తున్నారు. ఇది కేవలం భోజనంకాదు, ఇది జీవితాలను మార్చే లక్ష్యం.ప్రతిరోజు 2.2 మిలియన్ల మంది పిల్లలు పోషణ పొందుతుండడంతో అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రయాణంకొన సాగుతుంది.అక్షయపాత్ర ఫౌండేషన్ 24 సంవతసరాల్లో 4 బిలియన్ల భోజనాలు పంపిణి పూర్తికావించిన సందర్భంగా ఏప్రిల్ 2,2024న యునైటెడ్ నేషన్స్ ట్రస్టీషిప్‌కౌన్సిల్ ఛాంబర్స్‌లో పోషన వేడుకలు నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ నిస్కించిన భక్తదాస ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ వేడుకలు యునైటెడ్ నేషన్స్ ట్రస్టీషిప్‌కౌన్సిల్ చాంబర్స్‌లో నిర్వహించడం చారిత్రక విషయంగా అక్షయపాత్ర రీజినల్ ఆపరేషన్ మేనేజర్ వి.రామమోహన్ తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి పాల్‌ను గెలిపించాలి

జగదాంబ, మార్చి31, ప్రభాతవార్త



విశాఖ అభివృద్ధి, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ, నిరుద్యోగ సమస్యలు లేకుండా చేయాలంటే విశాఖ ఎంపిగా తనని అందరూ గెలిపించా లని డాక్టర్ కె.ఎ.పాల్ పేర్కొన్నారు. గాజువాక నియోజకవర్గం నుండి భారీగా తరలివచ్చిన కార్యకర్తలు ప్రజాశాంతిపార్టీలో చేరికలు జరిగా యని తెలిపారు.ప్రజాశాంతి పార్టీ జాతీయ అధకార ప్రతినిధి జిలకరరవికుమార్ మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలతో వచ్చి ప్రజాశాంతిపార్టీలో చేరిన కాకినాడ ఈవ్వరరావును అభినందిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కోఆర్డినేటర్ బాబోజీరావు, భీమిఇ నియోజకవర్గ నాయకులు,పశ్చిమ నియోజకవర్గం నాయకురాలు ఎం.ఝాన్సీ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గీతం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త



స్థానిక సాగర్ నగర్ గ్రామంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో ఆదివారం నా మారనత చిల్డ్రన్ హోమ్‌లో ప్రత్యేక కార్యక్ర మాన్ని నిర్వహించారు ఈకార్యక్రమ ంలో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్ పాల్గొని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లును అభినందిం చారు.ఈకార్యక్రమంలో మానసిక వికలాంగులకు వివిధ రకాల సేవలను ఆటపాటులు నిర్వహి ంచి రెండు రోజులు పాటు వికలాంగులకు సేవలు అందించారు ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫార్మశీ ప్రొఫెసర్ ఎస్ రాజా,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సుమంతో మండల్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రీస్తు పునరుత్థాన వేడుకలు

జగదాంబ, మార్చి31, ప్రభాతవార్త



పిజె స్టీఫెన్‌పాల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సంస్థ అధిపతులైన డాక్టర్ పిజె.స్టీఫెన్‌పాల్, సిస్టర్ శైలాపాల్ యేసుక్రీస్తు పునరుత్థాన ఆరాధన నగరంలోని న్యూకాలనీ సుబ్బలక్ష్మికళ్యాణ మండపంలో నిర్వహిం చారు.ఈ సందర్భంగా సిస్టర్ శైలాపాల్ దైవసందేశం ఇస్తు యేసుక్రీస్తు సిలువలో తన ప్రాణాన్ని అర్పించిన ఘట్టంను వివరించారు.మరలా మూడోరోజైన ఆదివా రం యేసుక్రీస్తు ప్రభువు మరణంను జయించిన వివరాలను దైవ వాక్య సందేశం ద్వారా ప్రసంగిచా రు.ప్రజలు వేలాదిగాభక్తి శ్రద్ధలతో పాల్గొని ఉత్సాహంతో ప్రభువును కొనియాడారు. మృత్యుంజయుడైన యేసుక్రీస్తును ప్రజలంతా ఆరాధించారు.

# టీడీపీ గెలుపే ధ్యేయంగా అందరూ కలిసికట్టుగా పని చేద్దాం..

విశాఖపట్నం మార్చి 31, ప్రభాతవార్త

నర్సీపట్నం టౌన్‌లో 25వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు శంఖారావం కార్యక్రమం ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, చింతకాయల రాజేష్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా విజయ్ మాట్లాడుతూ ఆంధ్ర రార్ష్టంలో గత ఐదేళ్ళుగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్న ప్రజలు వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఈ సైకో ముఖ్యమంత్రి గద్దె దించవలసిన అవసరం ఉందని తెలియజేశారు. పప్పు, ఉప్పులా దగ్గర నుంచినిత్య వసర వస్తువులపై ధరలు పెంచేసి ప్రజలు నడ్డి విరిచారని యువతకు మోగ డీసెప్సీ అని చెప్పి కనీసం ఒక్క గవర్నమెంట్ పోస్ట్ కూడా తీసిన దాఖలాలు లేవు ఈ సైకో ప్రభుత్వంలో రేపు వృద్ధులకు పెన్షన్లు ఇవ్వడానికి రాష్ట్ర ఖజానాలో డబ్బులు లేకుండా చేశాడని తెలియజేశారు. ఈసైకోకు మరొక అవకాశం ఇస్తే ఆంధ్ర రాష్ట్రాన్ని అమ్మకానికి పెడతారని తెలియజేశారు. దీనితో పాటుగా అభివృద్ధి గురించి మాట్లాడుతూ ఆయ్యన్న మంత్రిగా ఉన్న సమయంలో నర్సీపట్నం రోడ్లు గవర్నమెంట్ హాస్పిటల్ యువతకు డిగ్రీ పాలిటెక్నిక్ కాలేజీలు తీసుకువచ్చి నర్సీపట్నం అభివృద్ధి చేశారని తెలియజేశారు. ఇప్పుడు అదే గవర్నమెంట్ ఆసుపత్రిలో సరైన సదుపాయాలు కూడా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న కనీసం పట్టించుకునే పరిస్థితిలో కూడా లేడు ఈ చేతకాని ఎమ్మెల్యే అని అన్నారు. మరలా నర్సీపట్నం పున :వైభవం తెచ్చుకోవాలి అంటే మన అయ్యన్నని భారీ మోజరిటీతో గెలిపించుకో వాలని చెప్పారు. ఈకార్యక్రమంలో భాగంగా 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేశ్ చింతకాయలు పద్మావతి జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీనివాసరావుతో పాటుగా టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత ఆధ్వర్యంలో వీల్‌చైర్ వితరణ



గాజువాక,మార్చి 31,ప్రభాతవార్త

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గాజువాక శాఖ నెల వారి సమావేశం భాగంగా ఆదివారం తోకాడ గ్రామానికి చెందిన నడవలేని స్థితిలో ఉన్న పూడిపెద్ది వరప్రసాద్‌కు వీల్ చైర్‌ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ దీనంకొండ కృష్ణంరాజు మాట్లాడుతూ గాజువాక మానవతా సంస్థ ప్రారంభమైన నాటి నుంచి సుమారు 280 పార్థివ దేహాలకు శాంతిరథం పంపించడం, సుమారు వంద పార్థివ దేహాలకు ఫ్రీజర్‌ను పంపించడం, మెరిట్ విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం, పర్యావరణం పరిరక్షణకు కృషి చేయడం జరిగిందని అన్నారు. అలాగే గాజువాక ఏసీపీ త్రినాథ్ ఆదేశాల మేరకు కెజిహెచ్‌కు సుమారు 7 గుర్తు తెలియని మృతదేహాలను అందజేసినట్లు తెలిపారు. ఉత్తమ సమాజాన్ని నిర్మిద్దాం అనే వ్యవస్థాపకులు పిలుపు మేరకు, ఎక్కువ మంది సభ్యులు ఇందులో భాగస్వామ్యం అయి సేవచేసే భాగ్యం కల్పించడంపై అవగాహన చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో అధ్యక్షులు ఎంవి సుబ్బరాజు, కార్యదర్శి బలివాడ సత్యారావు కో-చైర్మన్ డివి ప్రసాదరావు, కోశాధికారి డి.పావని, డైరెక్టర్ జి.పద్మావతి, డైరెక్టర్ కంటిమహంతి గోవిందరావు, ఏరియా కార్యదర్శి జీవిఎస్‌ఎన్ రాజు, అడ్వైజర్ ఎస్.అప్పారావు, గాజువాక అనుబంధ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థలు అయిన కూర్మన్నపాలెం యూనిట్ కార్యవర్గం కారుమూరి మహేశ్వరరావు, ఉక్కునగరం యూనిట్ శ్రీనువాసరావు, శాంతిరథం డ్రైవర్ ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ ప్రజాప్రతినిధులకు అనిత సత్కారం

నక్కపల్లి, మార్చి 31, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను, పార్టీకి ఎన్నో సేవలు అందించిన కార్యకర్తలను ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత నక్కపల్లి క్రిష్ టౌన్‌షిప్ వద్దగల ఆమె ఇంటి వద్ద పాయకరావుపేట టీడీపీ నియోజకవర్గపు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. వారు పార్టీకి చేసిన 45సం.ల సేవలు పట్ల కొనియాడుతూ శాలువాలు కప్పి, పూలమాలలతో గౌరవించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు పార్టీకి చేసిన సేవలు మరువలేనివి, మరపురానివి అని అన్నారు. సీనియర్‌ల సలహాలు, సూచనలు పార్టీ అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, అమలకంటి అబద్దం, పెద్దిరెడ్డి చిట్టిబాబు జానకి శ్రీను పార్టీ జిల్లా నాయకులు కురందాసు నూకరాజు, కందుల వెంకటేశ్వరరావు, దేవర సత్యనారాయణ, గుడిబంటి శాంతమ్మ, గింజల లక్ష్మణరావు, గోసల చిన్న తాతారావు గొర్ల రాజబాబు, కొప్పిశెట్టి కొండబాబు, కొప్పిశెట్టి బుజ్జి, గుర్రం రామకృష్ణతోపాటు కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అందరి సహకారంతో పేటలో జెండా ఎగరేద్దాం

### రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత



నక్కపల్లి, మార్చి 31, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు ముఖ్య నాయకులు ఒకే త్రాటిపై ఉండి పాయకరావుపేట నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగరవేసే విషయంలో కష్టపడి పని చేద్దామని అటువంటి సహకారం మీ అందరూ అందించాలని బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి పాయకరావుపేట టిడిపి అభ్యర్థి వంగలపూడి అనిత పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం రాత్రి నక్కపల్లి క్రిష్ టౌన్‌షిప్ వద్ద ఉన్న తన గృహంలో జరిగిన మాజీ సర్పంచులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహంపై పెద్దఎత్తున చర్చించారు. ఓటర్లు ఇప్పటికే ఈ రాష్ట్ర ప్రభుత్వం తీరితేనులపై విసిగి చెంది ఉన్నారని వారిని బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ ద్వారా ఎటువంటి గ్యారంటీ టిడిపి ఇవ్వబోతుంది అనేది క్షుణ్ణంగా వివరించి యువకులను చైతన్యవంతులు చేసి 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని పాయకరావుపేటలోని టీడీపీ జెండా ఎగరవేసేటట్లు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## సుందరపు సమక్షంలో వైసీపీ సర్పంచ్ జనసేన పార్టీలో చేరిక

మునగపాక, మార్చి 31, ప్రభాతవార్త



మండలంలో వైసిపి పార్టీ నుండి జనసేన పార్టీలో 60 మంది చేరారు.మునగపాక పార్టీ కార్యాలయంలో ఎలమంచిలి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్ సమక్షంలో గంటవానిపాలెం పంచాయితీ వైసీపీకి చెందిన సర్పంచ్ కోన వెంకటలక్ష్మి, 30 మంది పంచాయితీ వార్డు మెంబర్ కోన అప్పలరాజు, లక్కరాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పల్లపు ఆనందపురం, కుమార్‌పురం పంచాయితీ నుండి వరిసే ఆదిత్య కుమార్, కర్రి కేశవ ఆధ్వర్యంలో 30 మంది వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరారు. వీరందరికీ విజయ్‌కుమార్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కన్నబాబు నీచమైన రాజకీయాలు నియోజవర్గంలో చేస్తున్నారని, ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని అన్నారు. సీటు ప్రకటించిన అధిష్టానం ఎలమంచిలి నియోజకవర్గ అసెంబ్లీ సీటు మారుస్తారంటూ తప్పుడు ప్రచారాలు వైసిపి చేస్తుందని ధ్వజమెత్తారు. అధికార పార్టీకి అప్పుడే భయం మొదలైందని యుద్ధానికి సిద్ధమని సవాలు విసిరారు. ప్రజలు వారి మాయమాటలు నమ్మవద్దని వివరించారు. నియోజవర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు జనపరెడ్డి శ్రీనివాసరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం, ఏ.వి సత్యనారాయణ, కాళ్ళ చంద్రమోహన్, మొల్లేటి ఆనంద్, పాలిపిని రాము, అల్లవరపు రమణబాబు, ఆడారి శ్రీకాంత్, యల్లపు సంతోష్, సూరిశెట్టి అప్పలనాయుడు, కోరుకొండ కాశి, వీర మహిళలు కె.సరోజిని, సరస్వతి జన సైనికులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా స్టేడియం బయట బ్లాక్ టికెట్స్ విక్రయాలు

### -చోద్యం చూస్తూ కూర్చన్న పోలీసులు -స్టేడియం వద్ద కలర్ జెరాక్స్‌లు

### -ఐపిఎల్‌లో కాసులకు కకుర్తి పడ్డ ఏసీఏ అధికారులు

విశాఖపట్నం, మార్చి 31 ప్రభాతవార్త

ఆఫ్ లైన్‌లో అమ్మకాలు నిల్ –బ్లాక్ మార్కెట్ లో టికెట్స్ ఫుల్ ... 2019 సీజన్ తర్వాత దాదాపు 5 ఏళ్ళ నిరీక్షన అనంతరం ఢిల్లీ క్యాపిటల్ టీం పుణ్యమని 2024 సీజన్‌లో 2 మ్యాచ్‌లి కేటాయించారు. అదే అదునుగా చూసుకుని ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ అధికారులు తమ ప్రతాపాన్ని చూపించారు. ఏకంగా విఐపీలకు, అధికారులకు, ప్రముఖులకు, మీడియా ఉచితంగా ఇవ్వాల్సిన కాంప్లిమెంటరీ టికెట్‌లను బ్లాక్‌మార్కెట్‌లో 3 వేలు నుండి 5 వేల వరకూ విక్రయించారు. వీటిపై నిర్వాహకులు తీవ్ర విమర్శలకు గురైయ్యారు ఆదివారం కావటం ధోనీ, రవీంద్ర జడేజా, డేవిడ్ వార్నర్ వంటి ప్రధాన క్రీడాకారులు ఆడుతుండటం ఆడుతుండటం ఆదేవిధంగా ఆదివారం కావడంతో మాచ్‌కు ఒక్కసారిగా క్రేజ్ పెరిగింది. అదే అదునుగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధికారులు తమకు కేటాయించిన కాంప్లిమెంటరీ టికెట్‌లను బ్లాక్ మార్కెట్లో విక్రయించి తమ అవినీతి బుద్దిని మరోకసారి ప్రదర్శించారు. మరోవైపు విశాఖ స్టేడియం వద్ద కలర్ జెరాక్స్ తిసినటువంటి టికెట్స్ అమ్మిన వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నాట్లు తెలుస్తూంది. గేటు వద్దనే బ్లాక్‌లో అమ్మేవాళ్ళ టికెట్లు చేతినపట్టుకిని అమ్ముతుంటే చూసేవారు ముక్కున వేళ్ళువేసుకున్నారు.

## పాడేరులో ఘనంగా ఈస్టర్ వేడుకలు

పాడేరు, మార్చి31, ప్రభాతవార్త



ఏసుక్రీస్తు పునరుద్ధానం పొందిన ఈస్టర్ పర్వదినాన్ని అల్లూరి జిల్లాలో క్రైస్తవులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ప్రేమ, శాంతిని బోధించిన ఏసుక్రీస్తు సర్వ మానవాళి చేసిన పాప క్షమాపణ కోసం తన రక్తాన్ని చిందించి శిలువపై ప్రాణాలర్పించి తిరిగి మూడో రోజు సమాధి నుంచి లేచిన దినమే ఈస్టర్ పర్వదినమని పాస్టర్లు బోధించారు. క్రైస్తవ మత విశ్వాసం ప్రకారం యేసుక్రీస్తు శుక్రవారం (గుడ్ ఫ్రైడే) శిలువ వేయబడ్డారు. ఆదివారం (ఈస్టర్ పర్వదినం) తిరిగి మూడో రోజు సమాధి నుంచి లేచిన దినం. ఈ నేపథ్యంలో క్రీస్తు ప్రభువును స్మరించుకుంటూ అల్లూరి జిల్లాలోని క్రైస్తవులు ఈస్టర్ పర్వదిన వేడుకను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా పాడేరు పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాడేరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రిలోని రోగులు త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ బిషప్ డా.దైవకృప చిక్కాల, బాబురావు, జాషువా, డేవిడ్, సాల్మన్, డానియల్, మత్స్యరాజు, యోబు, పాపిటిరావు, జోషి పాల్, యుసివైఎ సలహాదారులు ఎస్.కళ్యాణం, ప్రధాన కార్యదర్శి స్టీవెన్ శ్రీనివాస్, సంజీవ్ పాల్గొన్నారు.



విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రాజబాబు, ఉద్యోగ విరమణ సందర్భంగా రాజబాబు దంపతులు శాలువాతో సన్మానించి గౌతమ బుద్ధుని చిత్రపటం అందజేస్తున్న పాఠశాల కమిటీ కో - ఆప్షన్ మెంబర్ పిల్లా సూరిబాబు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పోతిన నాయుడ, సెక్రటరీ బోర అప్పలురెడ్డి, పాఠశాల పూర్వ అధ్యక్షులు ఎన్.సూర్యప్రకాష్, మరుపిల్లి శ్రీనివాస్ తదితరులు (పీఎం పాలెం, ప్రభాతవార్త)

## గృహ సారథి మృతికి ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నివాళి



పాడేరు,మార్చి31,ప్రభాతవార్త

పాడేరు మండలం గుత్తులుపుట్టు గ్రామానికి చెందిన గృహ సారథి కోడా మత్స్యరాజు ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గుత్తులపుట్టు చేరుకొని మత్స్యరాజు పార్థివ దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పార్టీకి గృహసారథిగా మత్స్యరాజు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం మత్స్యరాజు కుటుంబానికి, పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అత్యంత విశ్వాసంగా పనిచేసే మత్స్యరాజును కోల్పోవడం బాధాకరమని ఆ కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు. గృహ సారథికి పార్టీ కల్పించిన బీమా వచ్చేటట్లు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి భాగ్యలక్ష్మి ఆర్థిక సహకారం అందించారు. మత్స్యరాజు మృతదేహానికి నివాళులర్పించిన వారిలో సుశీల, కోటి, పార్టీ మండల ప్రెసిడెంట్ రాంబాబు, చిట్టిబాబు, దశమూర్తి, కన్నపాత్రుడు, జి.మాడుగుల సర్పంచ్, పాంగి చిట్టిబాబు, మసాడి గంగరాజు తదితరులు ఉన్నారు.

### గృహ సారథి కోడా మత్స్యరాజు పార్థివ దేహానికి

## వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు నివాళి

పాడేరు, మార్చి31, ప్రభాతవార్త



పాడేరు మండలం గుత్తుల పుట్టు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గృహ సారథి కోడామత్స్యరాజు అనారోగ్యంతో బాధపడుతూ నిన్న సాయంత్రం తుదిశ్వాస విడిచారు. సమాచారం తెలుసుకుని మత్స్యరాస విశ్వేశ్వర రాజు గుత్తుల పుట్టు గ్రామానికి చేరుకుని కీర్తిశేషులు కోడా మత్యరాజు పార్థివ దేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించారు. మత్స్యరాజు మరణం పట్ల చింతిస్తూ కుటుంబ సభ్యులకు ఓదార్చే ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వేశ్వరరాజుతో పాటు నివాళులు అర్పించిన వారు మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, ఎంపీటీసీ దూసురు సన్యాసిరావు, నాయకులు కోడా సుశీల, ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శి కూడ సురేష్ కుమార్ పలసి రాంబాబు, అల్లంగి ప్రసాద్, కిండా బొంజుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో ఇఫ్తార్ విందు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, మార్చి31, ప్రభాతవార్త

రంజాన్ పర్వదినాలను పురస్కరించుకొని చింతపల్లిలోని మసీదులో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ విందులో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ ప్రార్థనల సందర్భంగా ముస్లింల నుంచి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్, చింతపల్లి ఎంపీపీ అనూష దేవి, చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత, మండల ప్రెసిడెంట్ మోరి రవి, జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీటీసీ తార పద్మ, మత్స్యరాజు, మసీద్ అధ్యక్షులు షేక్ మీరా, కో-ఆప్షన్ సభ్యులు నాజర్ వలీ, అమీర్, వల్లి, నూర్ తాజ్, నాగూర్, షేక్ రెహమాన్ మసీద్ హిమామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమం

ముంచంగిపుట్టు, మార్చి 31, ప్రభాతవార్త



సోమవారం 1 ఏప్రిల్ ఉదయం 9గం.కు రంగబయలు పంచాయితీ, వనుగుమ పంచాయితీ, బుంగపుట్టు పంచాయితీ, లక్షిపురం పంచాయితీ, బరడ పంచాయితీ పరిధి కొన్ని గ్రామాలలో మేము సిద్ధం మా బూత్ సిద్ధం, మేమంతా సిద్ధం అనే కార్యక్రమంలో అరుకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ, అరుకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్యలింగం, అరుకు పార్లమెంట్ అభ్యర్థి గుమ్మ తనూజరాణి, ఉమ్మడి జిల్లా చైర్‌పర్సన్, అరుకు నియోజకవర్గ పరిశీలకురాలు జల్లిపల్లి సుభద్ర, శోభా హైమవతి, (పరిశీలకురాలు) వీరి ఆధ్వర్యంలో నిర్వహించారు. కావున ఈ కార్యక్రమాన్ని పైన తెలుపబడిన స్థానిక సర్పంచు, ఎంపీటీసీలు, గ్రామ సచివాలయ కన్వీనర్లు గృహ సారధులు ప్రత్యేక చొరవతో నిర్వహించాలి. కావున వైసీపీ పార్టీ కుటుంబ సభ్యులు, ప్రతి ఒక్కరూ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు, ఉపాధ్యక్షురాలు, జిల్లా జేసిఎస్ కోఆర్డినేటర్, మండల జేసిఎస్ కన్వీనర్, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల డైరెక్టర్లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా ప్రతినిధులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, బూత్ కమిటీ సభ్యులు, అభిమానులు, పాత్రికేయ మిత్రులు, ప్రతి ఒక్కరూ పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

### మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమైన

## ఉత్తర నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు

మాధవధార, మార్చి 31, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం బీజేపీ, తెలుగు దేశం, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి మాజీ శాసన సభ్యులు విష్ణు కుమార్‌రాజు ఆదివారం మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసుకున్న మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను విష్ణుకుమార్ రాజు ఆత్మీయంగా పలకరించి జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం అని, విశ్రాంతి లేని ఉద్యోగులు జర్నలిస్టులు అని, ప్రస్తుత పరిస్థితిలో జర్నలిస్టుల వెల్ఫేర్ కోసం అసోసియేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, రానున్న ఎన్నికలలో తనకు మద్దతు తెలిపాలని అన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాధవధార జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన డైరీని అందజేసి సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ డా.సెల్ చైర్మన్ బొడ్డేపల్లి రఘు, బీజేపీ నాయకులు కెవి రమణ, పద్మజ, జర్నలిస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 29వ వార్డులో ఎలక్షన్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న

విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం 29వ వార్డు రామజోగిపేటలో జనసేన టిడిపి బిజెపి పార్టీల దక్షిణ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.వంశీకృష్ణ శ్రీనివాస్ అఖండ విజయమే ధ్యేయంగా పనిచేస్తామని కూటమి శ్రేణులు తెలిపారు. అడుగు అగుగునా హారతలుతో అపూర్వ స్వాగతం పలుకుతున్నారని అన్నారు.ప్రతి వార్డులో పండుగలా ప్రచారం జరుగుతుందని అన్నారు. వార్డులో ప్రతి గడపకు వెళ్లి స్థానిక ప్రజలకు ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు గాజు గ్లాసు కు ఓటు వేయాలని ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌కి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక కూటమి శ్రేణులుతో పాటు అధిక సంఖ్యలో మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్ధులకు గుణపాఠం చెప్పాలి

విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త

సీఎం జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రత పేదవాడికి చేరాలన్న వారుమరింత వృద్దిలోకి రావాలన్న సీఎం జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ సీఎం చేయడమే ధ్యేయంగా కూటమి అభ్యర్థలకు గుణపాఠం చెప్పే విధంగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా వైసీపీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ తెలిపారు. జిల్లాలోని యస్ రాయవరం పాయకరావుపేట రోలుగుంట మండలాల్లో జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి పరిచయ వేదికలో (ఎంపీ అభ్యర్థి) డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొని తను వార్డు నెంబర్ స్థాయి నుంచి అంచెలంచెలుగా డిప్యూటీ సీఎంగా చేరుకోవడానికి గల కారణం రోజులో 18గంటలు కష్టపడి పనిచేశానని, ఎంపీగా ఎన్నిక అయ్యాక కూడా నిరంతరం అదే స్థాయిలో జిల్లా వ్యాప్తంగా కష్టపడి ప్రజ లకు అందుబా టులో ఉంటానని తెలి పారు. అనంతరం వైసీపీ నాయకులు, కార్యకరలుకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో మండలాల జడ్పీ టీసీలు ఎంపీపీలు పార్టీ అధ్యక్షులు ఎంపి టీసీలు సర్పంచు లు ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీని వీడిన పలువురు నాయకులు, కార్యకర్తలు

విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త

అచ్చుతాపురం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ఎమ్మెల్యే యువి రమణమూర్తి (కన్నబాబు రాజు),మాజీ డిసిసి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) సమక్షంలో అచ్చుతాపురం మండలం సెజ్ కాలనీ పిట్లపాలెం 4వ వార్డు నెంబర్ పోలారపు చిట్టిబాబు యాత శెట్టి బలిజ అచ్చుతాపురం మండలం కన్వీనర్ పిల్లి వెంకటరమణ, ఆధ్వర్యంలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీని వీడి పోలారపు సత్యనారాయణ, పోలారపు సత్తిరాజు, పోలారపు సత్తిబాబు, పిల్లి కొండలరావు, పిల్లి పుష్పరాజు కోసెట్టి తాతబాబు, పోసెట్టి సన్యాసిరావు, మనసా అప్పలరాజు, మరిస నాగరాజు, పిట్లవానిపలెం గ్రామస్థులందరూ వైసీపీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే కన్నబాబురాజు పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తమ గ్రామ అభివృద్ధి, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులమై ఎమ్మెల్యే సారధ్యంలో పనిచేయుటకు రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యేనీ బారి మెజారిటీతో గెలిపిస్తామని వారు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పిట్లపాలెం గ్రామ పెద్దలు అచ్యుతాపురం మండలం ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## భీమిలి అభివృద్ధి చేసింది మీరే

### భవిష్యత్తులో చేసేది మీరే -ప్రజలు దీవెనలతో గెలిచేది మీరే అంటున్న భీమిలి ప్రజానీకం

విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం 6వ వార్డు సాయి బాబా మందిరం లాస్ట్ బస్ స్టాప్ వద్ద 14వ రోజు కూడా అలుపేరగని శ్రామికుడు వలే 6వ వార్డులో గడప గడపకు వెళ్ళి భీమిలి వైసిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అవంతి శ్రీనివాస్ ఘనంగా ప్రచారం చేశారు. ప్రచారంకి విచ్చేసిన అవంతికి జై జగన్ జై అవంతి నినాదాలతో అడుగడుగునా ప్రజలు నాయకులు, అభిమానులు సాదర స్వాగతం పలికారు.వైసిపి ప్రభుత్వ పాలనపై ప్రజలను అభిప్రాయం తెలుపమని అవంతి అడగగా గతంలో ఇదే భీమిలిలో చాలా మంది ఎమ్మెల్యేగా మంత్రులుగా అధికారం అనుభవించారు గాని మమ్మల్ని పట్టించుకునే పరిస్థితి లేదని వైసిపి ప్రభుత్వం పాలనలో మీరైతే భీమిలిలో అన్ని ప్రాంతాలతో పాటు మా వార్డుకి పలు మార్లు వచ్చి నేరుగా మా బాధలు అడిగి తెలుసుకుని పరిష్కారం చేశారని మేమంతా మీ పాలన వలన సంతోషంగా ఉన్నామని ప్రజలు సంతోషంతో హర్షం వ్యక్తం చేస్తూ రాబోయే ఎన్నికల్లో మేమంతా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించేది మిమ్మల్నే అని ముక్త కంఠంతో పలికారు. అనంతరం అవంతి ప్రజలతో మాట్లాడుతూ ఈ 5ఏళ్ళలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో నియోజకవర్గంలో ప్రతీ పేదవాడి సొంతింటి కల అయిన జగనన్న కోలనీల ఇళ్ళు పట్టాలు 30 వేలు మందికి జగనన్న కోలనీలు నిర్మాణం చేపట్టడం జరిగిందని, గత ప్రభుత్వాలు అధికారం కోసం పాటు పడితే వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం ప్రజలు సంక్షేమ అభివృద్ధి కోసం పాటు పడుతున్నారని గత ప్రభుత్వంలో పెదోడు ఏడిస్తే జగనన్న ప్రభుత్వం లో ఉన్నోడు ఏడుస్తున్నాడని కులంమతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా ప్రజలు పార్టీ కార్యాలయాలు ప్రభుత్వ కార్యాలయాలు అదికారులు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగకుండా వాలంటీర్లు ద్వారా నేరుగా ప్రజలకే సేవలు అందించడం జరుగుతుందని, ఆయన పాలనలో భీమిలి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేయడం చేశానని, ఒక్క భీమిలి నియోజకవర్గం లోపే ఈ 5 ఏళ్ళలో 2,500 కోట్లు సంక్షేమం అభివృద్ధి క్రింద ఖర్చు చేయడం జరిగిందని, ఆయన ఈ రెండింటిని రెండు కళ్ళుగా చూసి అన్ని వర్గాలకు పెద్దపీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని అలాంటి నాయకుడే మరల ముఖ్యమంత్రి అయితే మరింత పాలన అందిస్తారని మీరంతా ఆయనకు మద్దతుగా నిలిచి రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం గెలుపుకు తోడ్పాడాలని, భీమిలిలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించాలని నేను గెలిస్తేనే జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని అప్పుడే మీరు కోరుకున్న మునుపటి మా పాలన మరింత బాగుగా అందించడం జరుగుతుందని ఇది మీరు మరవకూడదని పిలుపునిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు జీవిఎంసి 6వ వార్డు వైసిపి శ్రేణులు, సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా వాల్తేరు సెమెట్రీలో క్రీస్తు పునరుత్థాన వేడుకలు

జగదాంబ, మార్చి31, ప్రభాతవార్త

జివిఎంసి కార్యాలయం సమీపంలో గల వాల్తేరు సెమెట్రీలో సెమెట్రీ అధ్యక్షుడు జార్జిఖీడి,కార్యదర్శి డా.జి.మా థ్యూపీటర్‌ల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది.ఆదివారం తెల్లవారు జాము నుంచే క్రీస్తు పునరుత్థానంను పురస్కరించుని వందలాదిగా తమ ఆత్మీయుల సమాధులను పూలతో అలంకరిం చుకుని వారి అభిమానాన్ని, ఆత్మీయతను తెలియచేసుకుంటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బిజెడ్‌ఎల్ క్వయర్‌వారు మృధుమధురమైన భక్తి సంగీతం అందరిని ఆకట్టుకుంది. ముందుగా పలువురు పాస్టర్లు మృతిచెందిన వారి సమాధుల వద్ద ప్రార్థనలు నిర్వహించి వారి ఆత్మకు శాంతి కలగాలని, బంధువులను ఓదార్చారు.యేసుక్రీస్తు ప్రభువు గుడ్‌ఫ్రైడేనాడు మృతిచెంది మూడురోజుల తర్వాత సమాధి నుండి సజీవంగా తిరిగి లేచిన దినాన్ని ఈస్టర్ పండుగగా ఆచరిస్తారని దైవభక్తులు పేర్కొన్నా రు.ఈ సందర్భంగా వాల్తేరు సెమెట్రీలోని సమాధులను ఆత్మీయుల సమాధులను పూలతోను, బొకేలతోను, క్యాండిల్స్ వెలిగించి ప్రార్థనలు జరిపారు.ఈ సందర్భంగా విచ్చేసిన వారికి ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా మంచినీటి సౌకర్యం, మజ్జిగను సెమెట్రీ అధ్యక్షుడు జార్జిఖీడీ, కార్యదర్శి జి.మాథ్యూ పీటర్,కోశాధికారి జార్జిపులేట్‌లు, కార్యవర్గ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. ఈ సందర్భంగా శనివారం నుంచే వాల్తేరు సెమెట్రీని విద్యుద్దీపాల వెలుగులతో నింపారు.వివిధ ప్రాంతాల నుంచి వారి బంధువుల సమాధుల వద్దకు వందలాదిగా ఆత్మీయులు తరలివచ్చారు.

## ఐపిఎల్‌లో ఢిల్లీ ఘన విజయం

విశాఖపట్నం, మార్చి 31 ప్రభాతవార్త

ఏడీసీఏ వేదికగా చైన్నైతో జరుతున్న మ్యాచ్‌లో దిల్లీ భారీ స్కోరు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసింది. టాప్-3 బ్యాటర్లు పృధ్వీ షా (45), డేవిడ్ వార్నర్ (52), రిషభ్ పంత (51) చేశారు. టాస్ గెలిచిన దిల్లీ కెప్టెన్ రిషభ్ పంత్ బ్యాటింగ్ ఎంచుకున్నారు.

### దిల్లీ జట్టు..

వృధ్వీ షా, డేవిడ్ వార్నర్, మిచెల్ మార్ష్, రిషభ్ పంత్ (కెప్టెన్) , ట్రిస్టన్ స్టబ్స్, అక్షర పటేల్, నోకియా, మకేశ్ కుమార్, ఇషాంత్ శర్మ, ఖలీల్ అహ్మద్

### చెన్నై టీమ్..

రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్) రచిన్‌రవీంద్ర, అజింక్యరహానె, డెరిల్ మిచెల్, రవీంద్ర జడేజా, సమీర్ రిజ్వీ, మహేంద్ర సింగ్ ధోనీ, దీపక్ చాహర్, మతీశా పతిరన, తుషార్ దేశ్‌పాండే, ముస్తాఫీజుర్ రెహ్మాన్ టాస్ గెలుచుకున్న దిల్లీ బ్యాటింగ్ ప్రారంభించిన తరువాత ఓపెనర్లుగా వృధ్వీ షా వార్నర్ గ్రౌండ్‌లోకి దిగారు. మొదటి ఐదు బంతుల్లో మూడు రన్స్‌రాగా చివరి బంతికి డేవిడ్ వార్నర్ (4) బౌండరీ బాదాడు. తుషార్ దేశ్‌పాండే కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడు రెండు ఓవర్‌లో మూడు సింగిల్స్ మాత్రమే ఇచ్చాడు. 2 ఓవర్లకు దిల్లీ స్కోర్ 10 పరుగులు చేశారు. దీపక్ చాహర్ వేసిన ఐదో ఓవర్‌లో మూడో బంతికి సిక్స్ బాదిన అతను తర్వాత రెండు బంతులను బౌండరీకి పంపాడు. ఈ ఓవర్‌లో మొత్తం 18పరుగులు వచ్చాయి. వృధ్వీషా కూడా దూకుడు పెంచాడు ముస్తాఫీజుర్ రెహ్మాన్ వేసిన ఆరో ఓవర్ హ్యాట్రిక్ ఫోర్లు చేశారు. దీంతో 7వ ఓవర్లుకు దిల్లీ స్కోరు 75 పరుగులకు చేరుకుంది. డేవిడ్ వార్నర్ 32 బంతుల్లోనే అర్ధ శతకం అందుకున్నాడు. జడేజా వేసిన తొమ్మిదో ఓవర్‌లో మొదటి బంతికి సిక్స్ బాదిన అతడు తర్వాత రెండు సింగిల్స్ తీసి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. తరువాత 35 బంతుల్లో 52 పరుగులు చేసి ఔటయ్యాడు. ముస్తాఫీజుర్ వేసిన పదో ఓవర్‌లో మూడో బంతికి వార్నర్ రివర్స్ స్క్యూప్ షాట్ అడగా పతిరన గాల్లోకి ఎగిరి ఒంటిచేత్తో క్యాచ్ పట్టడంతో వార్నర్ వెనుదిరిగాడు. వృధ్వీషా 27 బంతుల్లో 43 పరుగులు చేసి ఔటయ్యాడు, ఈ వ్యాచ్‌లో వృధ్వీ షా క్యాచ్ పట్టడం ద్వారా ధోనీ టీ20ల్లో 300 డిస్మిసల్స్ (క్యాచ్‌లు,స్టంపౌట్‌లు) పూర్తి చేశారు. దీంతో దిల్లీ బ్యాటర్లు నిలకడగా ఆడుతుండగా 15 ఓవర్లకు స్కోరు 134 పరుగులు చేయగా 4 వికెట్లు కోల్పోయారు. రిషభ్ పంత్ 32 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు చేయ్యాగా 51 పరుగులు చేసి ఔటయ్యాడు. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసింది ఆ జట్టులో టాప్ -3 బ్యాటర్లు వృధ్వీ షా 27 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 45 పరుగులు చేశారు. డేవిడ్ వార్నర్ 35 బంతులల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లుతో 52 పరుగులు, రిషభ్ పంత్ 32 బంతులల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 51 పరుగులు చేశారు.

### చెన్నై టార్గట్ 192 పరుగులు..

దిల్లీ నిర్దేశించిన 192 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన చైన్నైకి తొలి ఓవర్‌లోనే గట్టి షాక్ తగలింది. ఖలీల్ అహ్మద్ వేసిన మొదటి ఓవర్ చివరి బంతికి రుతురాజ్ గైక్వాడ్(1) వికెట్ కీపర్ పంత్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్‌య్యాడు. 3వ ఓవర్‌లో చెన్నై రెండో వికెట్ కోల్పోయింది. అప్పటికి 7 పరుగులకు 2 వికెట్లు కోల్పోయారు. చెన్నై బ్యాటర్లు దూకుడు పెంచారు. 10వ ఓవర్‌లో చెన్నై మూడో వికెట్ కోల్పోయింది. డారిల్ మిచెల్ ఔటయ్యాడు. తరువాత అజింక్య రహానె దూకుడు పెంచాడు. మిచాల్ మార్ష్ వేసిన 12 ఓవర్‌లో 14 పరుగులు రాగా రహానె 45 వరుసగా రెండు ఫోర్లు బాది అర్ధ శతకానికి చేరువయ్యాడు. 13 ఓవర్ తరువాత చెన్నై సోరు 101 పరుగులుకు చేరుకుంది కానీ రహానె 30 బంతుల్లో 45 పరుగులకు ఔటయ్యాడు. అప్పటికి చెన్నై సగం వికెట్లు కోల్పోయింది చెన్నై సాధించాల్సిన రన్‌రేట్ అంతకంతకూ పెరిగిపోతుంది. శివమ్ దూబె ఔటయ్యాడు తరువాత ధోనీ క్రీజులోకి వచ్చాడు. ధోనీ క్రీజులోకి రావడంతోనే ఎదుర్కొన్న తొలి బంతినే బౌండరీకి పంపాడు. 17 ఓవర్లుకు 134 పరుగులు చేయాగా 6 వికెట్లు కోల్పోయారు. ధోనీ దూకుడుగా ఆడాడు. చెన్నై ఓటమి ఖయమైంది 19వ ఓవర్‌లో ఆ జట్టు ఐదు పరుగులే వచ్చాయి. ఆట ముగిసే సమయానికి 171 పరుగులకు 6 వికెట్లు కోల్పోయారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుల సాధనకు బిజెపితో కూటమి..

విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త

విశాఖకు కేంద్ర ప్రాజెక్టులను ఏ విధమైన జాప్యం లేకుండా సాధించాలంటే భారతీయ జనతాపార్టీ సహకారం అవసరమని కూటమి ప్రధాన లక్ష్యం కూడా అదే అని విశాఖ పార్లమెంట్ కూతమి ఉమ్మడి అభ్యర్థి తెలుగుదేశం పార్టీ యువనేత ఎమ్ శ్రీభరత్ పేర్కొన్నారు. భారతీయు జనతా పార్టీతో ఆదివారం జరిగిన సమన్వయ సమావేశంలో ఆయన ప్రసంగించారు. తెలుగుదేశం ప్రభుత్వం హాయాంలో విశాఖకు పెట్రోలియం ఇనిస్టిట్యూట్ ఐఐఎమ్ వంటి విద్యాసంస్థలతో పాటు రైల్వేజోన్‌ను కేంద్రం కేటాయించగా ఐఐఎమ్ వినహ మిగిలిన వాటికి భూ కేటాయింపులు జరగలేదని ఇది ప్రభుత్వం నిర్లక్ష్య మేనన్నారు. కేంద్రం ఎన్నో ప్రాజెక్టులు ప్రకటిస్తున్నా వాటిని సద్వినియోగం చేసుకోవడంలో రాష్ట్రం విఫలమవు తోందన్న భావన విశాఖ ప్రజలలో ఉందన్నారు. విశాఖలోని ప్రభుత్వ ఆస్తులు తకట్టు పెట్టినా ప్రాజెక్టుల లో ప్రగతి లేదని దీనికి మెట్రో రైలు ఉదాహరణ అన్నారు. భారతీయ జనతాపార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్రనాథ్ రెడ్డి తెలుగేదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు గండి బాబ్జి, విశాఖ ఉత్తర నియోజకవర్గం అభ్యర్థి పి విష్ణుకుమార్‌రాజు, శాసనమండలి మాజీ సభ్యులు పివి ఎన్ మాధవ్, సీనియర్ నాయకులు రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఎన్నికలలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు, నాయకులు మధ్య సమన్వయానికి తీసుకోవాలసిన అంశాలను ప్రచార వ్యూహాలను చర్చించారు.

## ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ రమకుమారి

విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త

కరాసలోని శాంతి వనంలో ఆదివారం ఉదయం 52వ వార్డులో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈస్టర్ వేడుకల్లో వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సోదరి ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పీల రమకుమారి పాల్గొన్నారు. ఏసు మార్గం అందరకి అనుసరణీయమని అందరూ శాంతి మార్గంలో నడవాలని ఆమె అభిప్రాయపడ్డారు. గుడ్‌ఫ్రైడే తర్వాత మూడు రోజుల తర్వాత దేవుడు సజీవుడై లేస్తాడని క్రైస్తవులు విశ్వసిస్తారని ఆమె అన్నారు. ఈసందర్భంగా క్రైస్తవులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిప్యూటతీ మేయర్ జియ్యాని శ్రీధర్, మార్కెటింగ్ కమిటి చైర్మన్ ఆల్ఫా కృష్ణ, స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు, శాంతివనంకార్యవర్గ సభ్యులు క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రండి... కలిసికట్టుగా పని చేద్దాం



గజపతినగరం, మార్చి 31 ప్రభాతవార్త

చిన్న చిన్న విబేధాలు మనస్పర్ధలు వీడి అందరూ కలిసికట్టుగా పని చేస్తే విజయం మనదే అని కూటమి ఎమ్మెల్యేఅభ్యర్థి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆన మండలంలోని జిన్నాం, లింగాలవలస, పురిటిపెంట గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత టీడీపీ, బిజెపి, జనసేన కూటమికి అనుకూలమైన వాతావరణం కనిపిస్తుందని ప్రతి ఒక్కరూ శ్రమించి పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి జగన్మోహన్‌రెడ్డి అవినీతి పాలన ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిలారి అప్పలనాయుడు, కిలారి పైడితల్లి, తిప్పల వెంకటేశ్వర్లు, ఇజ్జిరోతు కృష్ణ, లింగాలవలస గ్రామంలో మాజీ సర్పంచ్ కుమిలి లక్ష్మణరావు, అప్పలనాయుడు, ఆగురు బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

### పురిటిపెంటలో పలువురు చేరిక

పురిటిపెంట గ్రామానికి చెందిన ఐదారు వంగర అప్పలరాజు, సన్యాసిరావులతో పాటు మరికొందరు కర్రోతు రాంబాబు, గంట్యాడ అదిలక్ష్మి, బంగారునాయుడు, సమక్షంలో ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## ఎమ్మెల్యేగా గెలిపించండి మీ రుణం తీర్చుకుంటాను

దత్తిరాజేరు, మార్చి 31 ప్రభాతవార్త



ఎమ్మెల్యేగా గెలిపించండి మీ రుణం తీర్చుకుంటాను టీడీపీ కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ దత్తిరాజేరు టీడీపీ, జనసేన, బిజెపి మండల నాయకులు కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేసే నియోజకవర్గం ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని నియోజకవర్గ కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రాజుల రామచంద్రపురంలో టీడీపీ క్లస్టర్ స్థాయి జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ పప్పల తవుడు, వైసిపీ నుంచి టీడీపీలో చేరారు. ఆయనతో పాటు మరో యాభై కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కూటమి అభ్యర్థి శ్రీనివాసరావు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమం అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి ఘనత చంద్రబాబునాయుడుదేనన్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. కూటమి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని కోరారు. మే 13 జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకే ఓటేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే యువతకు ఉద్యోగ అవకాశాలు పొందాలన్నా టీడీపీని పార్టీని గెలిపించాలన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ పెద్దింటి మోహన్ మండల ప్రధాన కార్యదర్శి మిత్తి రెడ్డి ఈశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జిలు మజ్జి మహేష్, బెజవాడ బంగారునాయుడు, గుషిడి జగన్నాథం, చెల్లూరి సత్యారావు, కెల్ల శ్రీను, పేరుచెర్ల కొండబాబు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణిని కలిసిన అరుకు ఎంపి

కురుపాం, మార్చి 31 ప్రభాతవార్త



అరుకు పార్లమెంటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చెట్టి తనూజ రాణి మాజీ ఉప ఉఖ్యమంత్రి గిరిజన శాఖ మంత్రి, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి దంపతులకు కలిశారు. ఆదివారం చిన్న మేరంగి కోటకు వచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అరుకు పార్లమెంటుకు తనను ఎం.పి అభ్యర్థిగా పార్టీ నిర్ణయించిందని, ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షత్ రాజు, ఎమ్మెల్యే పుష్పశ్రీవాణికి మర్యాదపూర్వకంగా కలిశానని తనకు సహకరించాలని కోరినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు ఆమెకు పరిచయం చేసుకున్నారు. కురుపాంనకు చెందిన ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, కురుపాం సర్పంచ్ గార సుజాత, ఎంపిటిసిలు మాజీ జడ్పీటీసీ అంధవరపు కోటీశ్వరరావు, వైఎస్సార్‌పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నాగేశ్వరరావు, వైస్ సర్పంచ్ షేక్ ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## నాకు పదవులు ముఖ్యం కాదు ప్రజలకు సేవ చేయడం ముఖ్యం

శృంగవరపుకోట, మార్చి 30 ప్రభాతవార్త



నాకు పదవి ముఖ్యం కాదని ప్రజలకు సేవ చేయడమే ముఖ్యమని ఎస్.కోట నియోజకవర్గ యువనేత గొంపకృష్ణ తెలిపారు. ఆదివారం ఎస్.కోటలోని ఆకులడిపో వద్ద యువనేత గొంపకృష్ణ తన వర్గీయులైన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అభిమానులతో బారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. అనంతరం బహిరంగ సభలో గొంపకృష్ణ మాట్లాడుతూ నేను ఎస్.కోట ప్రాంతంలోని ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించానని పెద్ద చదువులు చదువుకుని మంచి ఉద్యోగం సంపాదించకుని అమెరికాలో స్థిరపడ్డానని తెలిపారు. నేను రాజకీయాల్లోకి ఆస్తులు సంపాదించడం కోసం రాలేదని నేను కష్టపడిన సంపాదనతోనే గత రెండేళ్ళుగా నియోజకవర్గ ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. ఇక లోకేష్‌బాబు రమ్మంటేనే రాజకీయాల్లోకి వచ్చానని అప్పటి వరకు ఎస్.కోటలో చచ్చిపోయిన టీడీపీ పార్టీని మళ్ళీ నేను బతికించానని ఆఖరు వరకు నాకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇస్తానని చెప్పి అదిష్టానం తనను మోసం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తనకు టిక్కెట్ ఇవ్వకపోయినా టీడీపీ పార్టీపై గౌరవం పోలేదని, ఇపపటికి లోకేష్‌పై గౌరవం ఉందని తెలిపారు. మీ అందరి అభిప్రాయంతోనే ముందుకు వెళతామన్నారు. నేను ఇండిపెండెంట్‌గా పోటీ చేయడం ఖాయమని తెలిపారు. గొంపకృష్ణ సతీమణి రమాదేవి మాట్లాడుతూ రాజకీయాల్లో గొంపకృష్ణకు ఒక సతీమణిగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతరం దేవిబొమ్మ జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జంక్షన్ వద్ద దుర్గాదేవి ఆలయంలో అమ్మవారికి గొంపకృష్ణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ గొంపకృష్ణ వర్గానికి చెందిన భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## జమ్మునారాయణపురంలో ఎన్నికల ప్రచారం : కోలగట్ల



విజయనగరం అర్బన్, మార్చి 31 ప్రభాతవార్త

మండలంలోని జమ్మునారాయణపురం గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో కోలగట్ల వీరభద్రస్వామి, పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ ఇరువురు సంయుక్తంగా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళ్ళి వైసీపీకి మద్దతుగా ప్రజలు నిలవాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి పార్లమెంటు సభ్యునిగా బెల్లాన చంద్రశేఖర్‌ను, శాసనసభ్యునిగా కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం వారివురు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో పారదర్శకంగా జరిగాయని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను అమలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అవినీతి రహితంగా పూర్తి పారదర్శకంగా అర్హులందరికీ పథకాలను అందించామన్నారు. జమ్మునారాయణపురం గ్రామానికి స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, కె.ఎ.పి.రాజు, సర్పంచ్ యడ్ల సత్తిరాజు, సువ్వాడ శ్రీను పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంద కుటుంబాలు టీడీపీలో చేరిక

లక్కవరపుకోట, మార్చి 31 ప్రభాతవార్త



మండలంలోని రెల్లిగైరమ్మపేట గ్రామం నుంచి మండల పార్టీ అధ్యక్షుడు చుక్కాకు మల్లునాయుడు, మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపిపి కొలి రమణమూర్తి సారథ్యంలో లక్కవపుకోటలో ఎస్.కోట నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కోళ్ల లలితకుమారి నివాసం నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ళ లలితకుమారి సమక్షంలో వైఎస్సార్ పార్టీ నాయకులు తుంపాల అప్పన్నదొర వారి అనుచవర్గం నుంచి వంద కుటుంబాలు టీడీపీ సభ్యతం తీసుకున్నారు. వారందరినీ కోళ్ళ లలితకుమారి మర్యాదపూర్వకంగా టీడీపీ కండువాఉల కప్పి పార్టీలోనికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల .కోట మండల తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ,యువత తదితరులు పాల్గొన్నారు.

## 23,25వ డివిజన్‌లలో ప్రచారం చేపట్టిన ఉమ్మడి అభ్యర్థి అదితి గజపతిరాజు



విజయనగరం అర్బన్, మార్చి 31 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ పాలనలోనే అభివృద్ధి చెందిందని ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. ఆదివారం 23,25 డివిజన్లలో గల గంటస్తంభం దగ్గర గల కూరగాయల మార్కెట్, పిడబ్ల్యుమార్కెట్ నందు తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అదితిగజపతిరాజు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌లో ఉన్న అందరి వ్యాపారస్తులతో సరదాగా మాట్లాడుతూ అందులో భాగంగా ఎన్నికల ప్రచారాన్ని కూడా చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ వైద్యశాలకు ఆధునాత సౌకర్యాలు కల్పించారని, పట్టణంలో 12 రోడ్లకు అనుమతి తీసుకుని 8 రోడ్లు పూర్తి చేసిన ఘనత టీడీపీదేనన్నారు. నాలుగు రోడ్లు పూర్తి చేయడానికి ఈ ప్రభుత్వానికి ఐదు సంవత్సరాలు పట్టిందని ఎద్దేవా చేశారు. మంచినీటి సౌకర్యం ఆనాడు తన తండ్రి కేంద్ర మాజీ మంత్రి తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్‌గజపతిరాజు హయాంలో విజయనగరం పట్టణ ప్రజల దాహార్తిని తీర్చిన విషయాన్ని ప్రజలంతా ఒక్కసారి గమనించాలన్నారు. నేడు మహిళలకు రక్షణ లేదు సరికదా నిరుద్యోగం గణనీయంగా పెరిగిందని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుని, దేశానికి ప్రధానమంత్రిగా నరేంద్రమోడీని గెలిపిస్తేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథాన నడుస్తుందని అన్నారు. లేదంటే పది సంవత్సరాలు వెనుక్కే వెళతామని ఈ విషయాన్ని ప్రజలంతా గమనించి ఓట్లు వేసేటప్పుడు రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ పార్లమెంటరీ ప్రదాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు ప్రసాదుల లక్ష్మిప్రసాద్, పలువురు దేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరికలు

విజయనగరం అర్బన్, మార్చి 31 ప్రభాతవార్త



విజయనగరం పట్టణం 26వ డివిజన్‌కు చెందిన పలు కుటుంబాలు తెలుగుదేశంపార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరారు. వీరందరినీ ఉమ్మడి అభ్యర్థిని పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు సాదరంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికీ తెలుగుదేశంపార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలు కాలంలో పాలకుల పనితీరుపై విసిగు చెంది తెలుగుదేశంపార్టీ ఆకర్షితులైన వీరు వార్డులో ఉన్న వారితో కలిసి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని సూచించారు. తెలుగుదేశంపార్టీతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. అన్న నందమూరి తారకరామారావు పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఈ పార్టీని స్థాపించారని ఆ తరువాత చంద్రబాబునాయుడు అన్ని రంగాల వారిని అభివృద్ధి చేశారన్నారు. నేటి ప్రభుత్వం అలా కాకుండా విధ్వంసకార పరిస్థితులను కల్పించిందన్నారు. అందువల్ల ప్రతీ ఒక్కరూ తెలుగుదేశంపార్టీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంటరీ తెలుగుదేశం అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు, విజయనగరం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, బొద్దల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే కూలీలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న సిరిసహస్ర

విజయనగరం అర్బన్, మార్చి 31 ప్రభాతవార్త



విజయనగరం రైల్వేస్టేషన్‌లో రైల్వే కూలీలు పడుతున్న బాధలను చూసి జిల్లాపరిషత్ చైర్మన్ కుమార్తె మజ్జి సిరిసహస్ర లగేజీ తీసుకెళ్లేందుకు ట్రాలీ బండిని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో తాను ఈ కూలీలకు హామీ ఇచ్చానని నేడు ఆ హామీని నెరవేర్చానని పేర్కొన్నారు. గతంలో వారికి బట్టలు కూడా అందజేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ తరువాత వారితో అల్పాహార విందు చేసి వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఆనాడు ఇచ్చిన మాటను నేడు నెరవేర్చేందుకు తమ సొంత నిధులతో ఈ బండిని వారికి అందజేయడం ఆనందంగా ఉందని అన్నారు. రైల్వే కూలీలు ఎంతో కష్టపడి పనిచేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నారని వారికి కష్టానికి తగ్గ ప్రతిఫలం ఉండాలని ఆ భగవంతుడుని కోరుకుంటున్నానన్నారు. భవిష్యత్ వీరికి ఏ విధమైన సహాయ సహకారాలు కావాలంటే తమ సంస్థ చిన్న శ్రీను సోల్జర్స్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోటశ్రీను, జగదీష్, శివ, దక్షిణామూర్తి, రామకృష్ణ, శ్రీనువాసరాజు, చందక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యంసీసాలు పట్టివేత



బొబ్బిలి, మార్చి 31 ప్రభాతవార్త

అక్రమ మద్యం కలిగి ఉన్నారన్న సమాచారం ఎక్సైజ్ సి.ఐ బి.మురళీదర్ తెలుసుకుని మాటు వేసి మహిళను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సి.ఐ మాట్లాడుతూ మండలంలో కారాడ గ్రామానికి చెందిన చింతాడ అప్పమ్మ 30మద్యం బాటిళ్లను అక్రమంగా అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో మద్యం బాటిళ్ళు సీజ్‌చేసి అమెపై కేసు నమోదు చేసి స్టేషన్ బెయిల్‌తో విడుదల చేసామని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ ఎస్.వి రామారావు, సిబ్బంది ఎల్.తిరుపతిరావు, సిహెచ్.బి మాదవి,దేవి,బి ఆదినారాయణ, వై సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## కళావతమ్మ మృతికి బేబినాయన సంతాపం

బొబ్బిలి, మార్చి 31 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు ఎర్రంనాయుడు తల్లి కింజరాపు కళావతమ్మ (90) ఆనారోగ్యంతో మృతి చెందారు.ఈమె మృతికి బొబ్బిలి టీడీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈమెకు ప్రస్తుతం ముగ్గురు కుమార్తెలు,నలుగురు కుమారులు ఎర్రంనాయుడు, హరివరప్రసాద్, ప్రభాకరరావు(డిఎస్పీ) అచ్చెంనాయుడు, రేపు కోటబొమ్మాళి మండలం నిమా ్మడ స్వగ్రామంలో దహన సంస్కారాలు జరుగుతున్నాయని, వారికుటుంబీకులకు ప్రగాఢ సంతాపం తెలియజేసారు.

## చీపురుపల్లి అభ్యర్థి పున: పరిశీలన చేయాలి : కిమిడి

గరివిడి, మార్చి 31 ప్రభాతవార్త



చీపురపల్లి అసెంబ్లీ అభ్యర్థి విషయంలో అదిష్టానం పున: పరిశీలన చేసి టిక్కెట్ తనకు కేటాయిస్తారని ఆశిస్తున్నానని మాజీ జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. చీపురపల్లిలో ఆదివారం కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థులు చివరి జాబితా వెల్లడి అనంతరం చీపురుపల్లి దేశం కార్యకర్తలు, నాయకుల్లో నిరాశ నిస్పృహలు వచ్చిన మాట వాస్తవం అన్నారు. ప్రజల నుంచి వచ్చిన స్పందన ఏంటి అనేది కూడా చూస్తా ఉన్నాం కొన్ని ప్రతిస్పందనలు గుండెకి హత్తుకున్నాయని పేర్కొన్నారు. నాగార్జున అనే వ్యక్తి చీపురుపల్లి నియోజకవర్గం కాదు ఈ ఏడు నియోజకవర్గాలు కాదు ఈ రెండు జిల్లాల్లో కూడా ఎంత మంది గుండెల్లో ఉన్నారని నాకు కూడా ఈ సంఘటన జరిగిన తరువాత తెలుస్తోందన్నారు. ఎంతోమంది ఫోన్ చేసి మీరు చాలా కష్టపడ్డారు మీకు మంచి భవిష్యత్ ఉందని చెప్పారన్నారు. మీకు సీటు రావాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నామని పేర్కొంటున్నారన్నారు. నియోజకవర్గంలో కార్యకర్తలు యువత, మహిళలు మా గుండెల్లో ఉన్నారని అభిమానిస్తున్నారని నాగార్జున పేర్కొన్నారు. బాబుకే సీటు రావాలి నాగార్జున బాబుని మేము గెలించుకుంటామని కూడా వాళ్లందరూ చెబుతున్నారన్నారు. కాగా నారా లోకేష్ కార్యాలయం నుంచి సమావేశానికి ఆహ్వానించారని ఆయన చెప్పారు. మా కార్యకర్తలు, నాయకులు అందరితో కూడా ఇదే విషయం చర్చించడం జరిగిందన్నారు. నారా లోకేష్ దగ్గరికి వెళ్లి ఇక్కడున్న వాస్తవ పరిస్థితులు ఏంటి అనేది తెలియజేస్తామన్నారు. చీపురుపల్లి సీటు పునరాలోచించమని చెబుతూ చీపురుపల్లి సీటు మనకే తిరిగి రాబోతుందన్న నమ్మకం కూడా నాలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు రౌతు కామునాయుడు, పైల బలరాం, తాడ్డే సన్యాసినాయుడు, దన్నాన రామచంద్రుడు, సారేపాక సురేష్‌బాబు, మండల చంటి, మహంతి రమణమూర్తి, అరతి సాహు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## పింఛన్ల సొమ్మును సొంత కాంట్రాక్టర్లను ఉడ్చిపెట్టిన జగన్మోహన్‌రెడ్డి

లక్కవరపుకోట, మార్చి 31 ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రతీనెల ఒకటో తేదీన వృద్ధులు, వికలాంగులకు, వితంతువులకు ఇవ్వాల్సిన పెన్షన్ డబ్బులు తమ పార్టీకి చెందిన సొంత కాంరటాక్టర్స్‌కే ఇచ్చేసి ఇప్పుడు ఈసి వాలంటీర్స్‌ను పెన్షన్ పంపిణీలో పాల్గనకుండా చేయడం వల్ల పెన్షన్లు ఆలస్యమవుతాయని చెబుతూ వైసిపి నాయకులు వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి తప్పించుకునే ప్రయత్నం చేస్తూ నాటకాలు ఆడుతున్నారని ఎస్.కోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆరోపించారు. ఆదివారం ఎల్.కోటలో ఆమె విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శిలతో పింఛన్లు పంపిణీ చేయించకపోవడానికి నిధులు కొరతే కారణమని ఎన్నికల కమిషన్ కాదని ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా యుద్ధ ప్రాతిపదికన పింఛన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. డీటీపీ అధికారంలోకి రాగానే ఇంటి వద్దకే నెలకు రూ. నాలుగు వేల పింఛన్ అందిస్తోందని సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పింఛన్లు ఒకటో తేదీన వారి ఇంటికి చేర్చేందుకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాలంటీర్ల ఎనినకల కోడ్ ఉల్లంఘించే విధంగా చేసి వందల మందిని సస్పెన్షన్‌కు, వారిపై క్రిమినల్ కేసులు నమోదుకు జగన్మోహన్‌రెడ్డి కారకుడయ్యాడని ఆమె తప్పుబట్టారు. వాలంటీర్లను రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వేపాడ మండల పార్టీ ప్రదాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, కొట్యాడ విజయ్‌కుమార్, నిరజోగి అమ్మతల్లినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లపై బాబుకు ఎందుకంత కక్ష? : ఎమ్మెల్యే అభ్యర్థి అప్పలనర్సయ్య

గజపతినగరం, మార్చి 31 ప్రభాతవార్త




వాలంటీర్లపై చంద్రబాబునాయుడుకు ఎందుకంత కక్ష అని ఎమ్మెల్యే అప్పలనర్సయ్య సూటి ప్రశ్న వేశారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు వాలంటీర్లపై కక్ష కట్టారని అందుచేతనే ఈసీ ద్వారా వాలంటీర్ సేవలను నిలిపివేశారని స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స అప్పలనర్సయ్య విమర్శించారు. ఆదివారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు నిర్వాకం కారణంగానే ఒకటో తేదీన అందాల్సిన పింఛన్లు పంపిణీ ఆలస్యం జరుగుతుందన్నారు. వాలంటీర్లు వ్యవస్థపై ఉనన పగను, వృద్దులు, వికలాంగ పింఛన్ లబ్దిదారులపై చూపిస్తున్నట్లు ఉందన్నారు. వృద్దులు, వికలాంగులు సచివాలయాలకు వెళ్ళి పెన్షన్ తీసుకోవడం కష్టంగా మారుతుందన్నారు. చాలా మంది పింఛన్‌దారులకు బ్యాంకు అకౌంట్లు లేని కారణంగా డిబిటి ద్వారా అందజేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. సిటిజన్ పర్ డెమెక్రసీ వ్యవస్థాపకుడు నిమ్మగడ్డ రమేష్ కుమారుడు అడ్డుపెట్టుకుని ఈసీ ద్వారా వాలంటీర్ సేవలను చంద్రబాబు నిలిపివేయించారని ఆక్షేపించారు. చంద్రబాబునాయుడు చౌకబారు రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. వాలంటీర్లుపై ఉన్న కోపాన్ని పేద ప్రజలపై చూపడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గార తవుడు, పిఎసిఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, సర్పంచ్ బెల్లాన త్రినాధరావు, ఉప సర్పంచ్‌లు మండల సురేష్, కర్రి రాంనాయుడు, జెసిఎస్ కన్వీనర్ కనకల సుబ్రహ్మణ్యం, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, రరేగ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం బాగుపడాలంటే టీడీపీ రావాలి

మక్కువ, మార్చి 31 ప్రభాతవార్త



టీడీపీ కూటమి అభ్యర్థి గమ్మడి సంధ్యా రాణి మక్కువ మండలంల శంబర గ్రామంలో పలు కుటుంబాలు ఆమె ఆధ్వర్యంలో పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ప్రచార రథంపై నుంచి అభివాదం చేస్తూ బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కొంతమంది మహిళలు బుద్దులు వచ్చి ఈ వేసవి కాలంలో నీటి కొరత చాలా ఎక్కువగా ఉంటుందని చాలా ఇబ్బంది పడుతున్నామని, మాకు అమ్మఒడి రాలేదని, గొర్రెల లోన్లు, పింఛణ్లు లేవని, గర్భిణీ స్త్రీలకు వైటిసి ద్వారా మెరుగైన వైద్య,ం పౌష్టిక ఆహారం అందించి తల్లి, బిడ్డలను క్షేమంగా ఇంటికి పించేవారని టీడీపీ ప్రభుత్వంలో చాలా పథకాలు సంక్రాంతి కానుకలు, వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీతో వాహనాలు, వడ్డీ లేని రుణాలు తదితర ఇచ్చేవారని ఇపుపడు అలాంటేదీ రావటం లేదని వారు తెలిపారు. ఈ సందర్భంగా గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ రానున్న రోజుల్లో టీడీపీ గెలిపించిన వెంటనే నిత్యావసరాల వస్తువులు అందరికీ అందుబాటు ధరలలో ఉంటాయని, లబ్దిదా రులు అందరికీ అన్ని పథకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాలరావు, మావుడి ప్రసాద్, రావునాయుడు, బొంగు వాసుదేవరావు, గొంగాడ భువన్, అక్యాన తిరుపతిరావు, చింతల తవిటినాయుడు, పి.మల్లేశ్వరరావు, సంబర గ్రామ నాయకులు మైదాన తిరుపతి,పాల్గొన్నారు.

## వలంటీర్లపై బాబుకు ఎందుకంత కక్ష ?

### ఎంఎల్ఏ అప్పలనర్సయ్య సూటి ప్రశ్న

గజపతినగరం, మార్చి 31 ప్రభాతవార్త




తెలుగుదేశం అదినేత చంద్రబాబు నాయుడు వలంటీర్లపై కక్ష కట్టారని , అందుచేతనే ఈసి ద్వారా వలంటీర్ సేవలను నిలిపివేశారని ఎంఎల్ఏ బొత్స అప్పలనర్సయ్య విమర్శిం చారు. ఆదివారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబునాయుడు నిర్వాకం వల్ల ఒకటో తేదీన అందవలసిన పింఛన్లు పంపిణీ ఆలస్యం జరుగుతుందని అన్నారు. వలంటీర్ల వ్యవస్థపై ఉన్న పగను, వృద్దులు, వికలాంగ పింఛన్ లబ్దిదారులపై చూపిస్తున్నట్లుగా ఉందన్నారు. వృద్దులు, వికలాంగులు సచివాలయాలకు వెళ్లి పింఛను తీసుకోవడం కష్టంగా మారుతుందని అన్నారు. చాలా మంది పింఛను దారులకు బ్యాంక్ అక్కౌంట్‌లు లేని కారణంగా డిబిటి ద్వారా అందజేయలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సిటిజన్స్ ఫర్ డెమెక్రసీ వ్యవస్థాపకుడు నిమ్మగడ్డ రమేష్ కుమార్ అడ్డుపెట్టుకుని ఈసి దాౖర వలంటీర్‌సేవలను చంద్రబాబునాయుడు నిలిపివేయించారని ఆక్షేపించారు. చంద్రబాబునాయుడు చౌకబారు రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. వలంటీర్‌పై ఉన్న కోపాన్ని పేద ప్రజలపై చూపడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గార తవుడు,పిఎసిఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, సర్పంచ్ బెల్లాన త్రినాధరావు,ఉపసర్పంచ్ లు మండల సురేష్,కర్రి రామునాయుడు,జెసిఎస్ కన్వీనర్ కనకల సుబ్రహ్మణ్యం,మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, రేగ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## కిట్టాలపాడులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రెడ్డి శాంతి తనయుడు

పాతపట్నం, మార్చి 31 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు రెడ్డి శాంతి తనయుడు వైఎస్సార్ సీపీ యువనాయకుడు రెడ్డి ఓంశ్రీకృష్ణ హిరమండలం మండలంలోని కిట్టాలపాడు గ్రామంలో పర్యటించి స్థానిక ప్రజలను కలిసి జగనన్న సంక్షేమ పాలనను వివరిస్తూ సార్వత్రిక ఎన్నికల్లో పాతపట్నం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా తన తల్లి రెడ్డి శాంతి అదే విధంగా శ్రీకాకుళం పార్లమెంటరీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పేరాడ తిలక్ పోటీ చేస్తున్నందున ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వీరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

emtpy file:Layout 1 1/1/02 5:55 AM Page 1



# మంజుమ్మల్ బాయ్స్ ట్రైలర్ రిలీజ్

సౌబిన్ షాహీర్, గణపతి, ఖలీద్ రెహమాన్ , శ్రీనాథ్ బాసి ప్రధాన పాత్రల్లో చిదరంబరం ఎస్ పొందువల్ దర్శకత్వం వహించిన మలయాల సర్వైల్ థ్రిల్లర్ మంజుమ్మల్ బాయ్స్.. ఇండస్ట్రీ హిట్ అయ్యింది. మలయాళంలో 200 కోట్లకు పైగా గ్రాస్‌తో ఈ ఏడాది ఇండియాలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది.. పరవ ఫిలింస్ పతాకంపై బాబు షాహిర్, సౌబిన్ సాహిల్, పాన్ అంటోనీ నిర్మించారు. ఈచిత్రం తమిళంలో కూడ మంచి విజయం సాధించింది.



పాన్ఇండియా ప్రొడక్షన్ హైస్, , మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు ప్రేక్షకుల ముందు ఈ సర్వైవల్ థ్రిల్లర్‌ను తీసుకొస్తున్నారు. తెలుగు వెర్షన్‌ను నవీన్‌యెర్నేని, రవిశంకర్ యలమంచిలి సమర్పిస్తు న్నారు. ఏప్రిల్ 6న ఈచిత్రం తెలుగు రాష్ట్రాల్లో విడుదలకానుంది. తాజాగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. హ్యాపీ గో లక్కీ యంగ్ ఫ్రెండ్స్ బ్యాచ్ తమిళనాడులోని కొడైకెనాల్‌కు డ్రీమ్ టూర్‌కు వెళ్లారు.. వారు హిల్‌స్టేషన్‌తోపాటు కమల్‌హాసన్ గుణ చిత్రీకరించబడిన డెవిల్స్ కిచెన్ అని పిలవబడే గుణ కేవ్స్‌ను ఎక్స్‌ప్లోర్ చేస్తారు. అయితే దురదృష్టశాత్తూ , స్నేహితుల్లో ఒకరు గుహలోకి లోతైన గుంతల్లో ఒకదానిలో పడిపోతాడు. మిగతావారు భయాందోళనలకు గురవుతారు. మిగతా అంతా ఆ వ్యక్తిని రక్షించే రిస్క్యూ మిషన్ గురించి ట్రైలర్ సూచించినట్టుగా చిత్రం కూడా వోప్. గ్రిల్ గురించి ఉంది.. ఇది నిజమైన కథ ఆధారంగా రూపొందించబడింది.. ఓపెనింగ్ షార్ట్స్ బ్యాచ్ స్నేహాన్ని చూపిస్తే, చివరి సగం భావోద్వేగాలు, థ్రిల్స్‌తో నిండి ఉంటుంది.. దర్శకుడు చిదంబరం అద్భుతంగా తీశారు.. మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు వెర్షన్‌కు బ్యాకింగ్ ఇవ్వటంతో సినిమా సేఫ్ హ్యాండ్స్‌లో ఉంది.. డబ్బింగ్‌లోని సూపర్‌లేటివ్ క్వాలిటీ మనకు స్ట్రెయిల్ సినిమా చూస్తున్న అనుభూతిని కల్గిస్తుంది.

# రామ్ మిర్యాలచే 'పైలం పిలగా' ఫస్ట్‌లుక్ పోస్టర్

స్టార్ హీరోలందరికీ అభిమానులుంటారు. అదేవిధంగా సచిన్ టెండూల్కర్, దోనీకి ఉంటారు. కానీ అంబానీకి ఎవరైనా అభిమానులుంటారా? ఒక్కరున్నారు... ఆతనే శివ... 21 ఏళ్ల వయస్సున్న అతను అంబానీకి అరవీర అభిమాని.. ఉద్యోగం, వ్యవసాయం కాదు. వ్యాపారం చేసి వేలు కాదు. కోట్లు కాదు.. వేల కోట్లు సంపాదించాలని ఇతని ఆశ... అదృష్టానికో, దురదృష్టానికో ఉన్న ఊళ్లోనే ఇతనికి కోట్లు సంపాదించే అవకాశం వస్తుంది. కానీ చీమకు ఏనుగు ఆహారంగా దొరికిన పరిస్థితి. ఎత్తుకెళ్లి పుట్టలో పెట్టుకోలేదు.. తిని అరిగించుకోలేదు.. ఈ లోపు వేట కుక్కలు, హైనాలు, రాంబదుల్లాంటి మనుషులకు, వైకుంఠపాళి వ్యవస్థలోని అధికార పాములను తప్పించుకుటంటూ తట్టుకుని ఈ శివ అనే చిరు చీమ.. ఏ నిచ్చెనెక్కి.. ఎ చుక్కలనందుకున్నాడు



చెప్పే హాస్యభరిత వ్యంగం చిత్రం 'పైలం పిలగా'. విలువలేని వ్యవసాయం చేయలేక, వలసపోయి కార్పొరేట్ బానిస అవలేక ఉన్న ఊళ్లోనే.. ఎంట్రప్రెన్యూర్‌గా మారి పది మందికి పని కల్పించి.. అంబానీల లక్షలు, కోట్లు సంపాదించాలని అత్యుత్సాహంతో కలలు కన్న ..ఓ మధ్యతరగతి యువకుడు , పద్మవ్యూహపు మన బ్యూరోక్రసీ వ్యవస్థల సమస్త అవస్థలు పడుతూ, ఏ ప్రస్థం చేరుకున్నాడో చెప్పే హాస్యభరిత చిత్రం పైలం పిలగా.. హ్యాపీ హార్స్ ఫిలిమ్స్ నిర్మాణంలో రామకృష్ణ బొద్దుల, ఎస్‌కె శ్రీనివాస్ నిర్మాతలుగా ఆనంద్ గుర్రం దర్శకత్వం వహించిన చిత్రం పైలం పిలగా.. ఈచిత్రం పోస్టర్, ఫస్ట్‌లుక్‌ను ఇటీవల విజయవాడలోని కెఎల్ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో రామ్ మిర్యాల మ్యూజిక్ కన్సర్ట్‌లో విద్యార్థులచేఆవిష్కరణ చేశారు.. ఇన్నోవేటివ్‌గా , ఫన్నీగా ఉన్న ఈ పస్ట్‌లుక్ విద్యార్థుల్లో అమితాసక్తిని కల్గించింది. పిల్ల పిలగాడు వెబ్‌సిరీస్ ఫేమ్ సాయి తేజ హీరోగా, పుష్ప ఫేమ్ పావని కారణం హీరోయిన్‌గా నటించారు. ఈచిత్రంలో డబ్బింగ్ జానకి, చిత్రం శీను, మిర్చి కిరణ్ తదితరులు నటించారు.. చౌరస్తా యశ్వంత్ నాగ్ సంగీతం అందిస్తున్నారు.. ఆరు పాటలను రామ్ మిర్యాల, చిత్ర, శ్రావణ భార్గవి ఆలపించారు.. ఈచిత్రానికి సహనిర్మాతలుగా కృష్ణమనుసూరి, రవి వాషింగ్టన్, విజయ్ గోపు వ్యవహరించారు.

# 'గేమ్ ఛేంజర్' రొమాంటిక్ సాంగ్

స్టార్ డైరెక్టర్ శంకర్, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ కాంబినేషన్‌లో రాబోతున్న పాన్‌ఇండియా మూవీ గేమ్ ఛేంజర్.. ఈచిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈసినిమాలో అన్ని రకాల కమర్షియల్ ఎలిమెంట్స్‌ను పెడుతున్నారు దర్శకుడు. వచ్చేనెల్లో మొదలుకానున్న షెడ్యూల్‌లో రామ్‌చరణ్, కియారా ఆద్వానీ మధ్య ఓ రొమాంటిక్ సాంగ్‌ను కూడ షూట్ చేయబోతున్నారు.. ఈ సాంగ్‌లో చరణ్ స్టెప్పులు కూడా చాలా ట్రెండీగా ఉంటాయని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఈచిత్రంలో అంజలి, శ్రీకాంత్, ఎస్‌జె సూర్య, నవీన్ చంద్ర వంటి ప్రముఖ నటీనటులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈసినిమాలో రామ్ చరణ్ తన కెరీర్‌లోనే బెస్ట్ లుక్‌లో కన్పించనున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు. నాటు.. పాటకు ఆస్కార్ వచ్చిన తర్వాత రామ్‌చరణ్ ఇమేజ్ గ్లోబల్ రేంజ్‌కు వెళ్లింది.. అందుకే దర్శకుడు శంకర్ కూడా చరణ్‌సినిమాను ఆ రేంజ్‌లోనే ప్లాన్ చేస్తున్నారు.. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ భారీ సినిమాలో బరువైన ఎమోషన్స్‌తోపాటు గ్రాండ్ విజువల్స్ కూడా ఉంటాయని తెలిసింది.



న్యూ ఫోటో లుక్: రాశీఖన్నా

# డబ్బింగ్ కార్యక్రమాల్లో సుహాస్ మూవీ

గత ఏడాది బలగం వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ చిత్రాన్ని నిర్మించిన దిల్ రాజు ప్రొడక్షన్స్, ఇపుడు క్రేజీ చిత్రాలను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ సినిమాలను రూపొందిస్తున్న ఈనిర్మాణ సంస్థలో డిఫరెంట్ రోల్స్‌తో మెప్పిస్తూ... వెర్సటైల్ యాక్టర్‌గా పేరు తెచ్చుకున్న సుహాస్ హీరోగా ఈసినిమాను నిర్మిస్తున్నారు. . దిల్ రాజు ప్రొడక్షన్



బ్యానర్‌లో ప్రొడక్షన్ నెంబ 4గా తెరకెక్కుతున్న ఈచిత్రాన్ని మే 24న విడుదల చేస్తున్నారు.. సుహాస్‌కు జోడీగా సంకీర్తన విఫిన్ నటిస్తోంది.. నిర్మాత శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్షితా రెడ్డి నిర్మిస్తున్నారు. సలార్ చిత్రానికి డైలాగ్ రైటర్‌గా పనిచేసిన సందీప్‌రెడ్డి బండ్ల ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తునాననరు.. ప్రస్తుతం ఈచిత్రం డబ్బింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించిన ఫొటోలను యూనిట్ విడుదల చేసింది.. ఈసినిమా ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్న ఒక ఫన్నీ కోర్టు డ్రామగా రాబోతోంది.. ఈచిత్రం ట్రైలర్‌ను త్వరలో ప్రకటిస్తామని నిర్మాతలుతెలిపారు.. ఈ చిత్రానికి సాయి శ్రీరామ్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. విజయ్ బుల్గానిస్ సంగీతం అందిస్తున్నారు. త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.



# 'ఫ్యామిలీ స్టార్' సక్సెస్‌పై నమ్మకంతో ఉన్నాం: దర్శకుడు పరశురామ్ పెట్ల

సకుటుంబ ప్రేక్షకుల్ని మెప్పించేలా సినిమాలు రూపొందించటం కొందరు దర్శకులకే సాధ్యమవుతుంది.. అలాంటి దర్శకుల్లో పరశురామ్ పెట్ల ఒకరు.. సోలో, శ్రీరస్తు శుభమస్తు.. గీత గోవిందం.. లాంటి కఉటుంబ కథా చిత్రాలతో సూపర్‌హిట్స్ అందుకున్నా రాయన.. ఇపుడు విజయ్ దేవరకొండ హీరోగా ఆయన రూపొందిస్తున్న కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఫ్యామిలీ స్టార్'. ఈసినిమా ట్రైలర్ రీసెంట్‌గా రిలీజై సినిమాపై మరింత హైప్ పెంచుతోంది.. ట్రైలర్‌ను ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారు. పరశురామ్ పెట్ల తనదైన హీరో క్యారెక్టరైజేషన్, మేకింగ్ స్టైల్‌ను ఫ్యామిలీ స్టార్‌లో మరోసారి చూపించ,ఆరు.. ఈసినిమా సక్సెస్‌పై సూపర్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారాయన. అందుకే ఆయన ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో ఐ ఫీస్ట్ లాంటి ఫ్యామిలీ స్టార్ సినిమాను, హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌ను ప్రతి తెలుగు ప్రేక్షకుడు, ప్రతి తెలుగు కుటుంబం కొన్నేళ్ల పాటు గుర్తుంచుకుంటారు అని చెప్పారు.. సమ్మర్‌లో సకుటుంబంగా ప్రేక్షకులు చూసి ఎంజాయ్ చేసే మూవీ అన్నారు. ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ నిర్మించారు.. ఫ్యామిలీ స్టార్ సినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఈసినిమాను ఏప్రిల్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురా బోతున్నారు.



# విజయ్ దేవరకొండ మూవీ టికెట్ బుకింగ్స్ స్టార్ట్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటించిన ఫ్యామిలీ స్టార్ సినిమా రానున్న శుక్రవారం గ్రాండ్‌గా థియేటర్లలోకి వచ్చేందుకు రెడీ అవు తోంది.. ఈ సినిమా టికెట్ బుకింగ్స్ కూడా స్టార్ట్ అయ్యాయి.. టీజర్, లిరికల్ సాంగ్, ట్రైలర్‌తో ఫ్యామిలీ స్టార్ సినిమా పై భారీ హైప్ క్రియేట్ అయ్యింది.. ఇది టికెట్స్ బుకింగ్స్ లోనూ క్లియర్‌గా కన్పిస్తోంది. థియేటర్స్, మల్టీప్లెక్స్ లో టికెట్స్ బుకింగ్ ఫాస్ట్‌గా జరుగుతున్నాయి. హోల్‌సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కాబట్టి ఫ్యామిలీతో కలిసి ఫ్యామిలీస్టార్ చూడాలనుకుంటున్నారు. ఫ్యామిలీ స్టార్ సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వరి క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ నిర్మించారు.. ఈ సినిమాను ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు పరశురామ్ పెట్ల రూపొం దించారు.. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. ఫ్యామిలీ స్టార్ సినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఈసినిమాను ఏప్రిల్ 5న గ్రాండ్‌గా ప్రేక్షకులకు ముందుకు విడుదల చేయనున్నారు మేకర్స్.



# 'భరతనాట్యం' కంటెంట్ ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది: ఆనంద్ దేవరకొండ

సూర్య తేజ ఏలే డెబ్యూ మూవీ భరతనాట్యం.. దొరసాని ఫేమ్ కెవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు. పిఆర్ ఫిలింస్ పతాకంపై పాయల్ సరాఫ్ నిర్మించారు.. మీనాక్షి గోస్వామి హీరోయిన్.. ఇప్పటికే విడుదలైన ఈసినిమా ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. వేసవి కానుకగా ఏప్రిల్ 5న విడుదల కానుంది. ఈనేపథ్యంలో యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈవేడుకలో



హీరోయిన్ శివాత్మిక, జీవిత రాజశేఖర్, నవదీప్, దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య, విరించి వర్మ, నిర్మాతలు అభిషేక్ అగర్వాల్, మధుర శ్రీధర్, లగడపాటి శ్రీధర్ అతిథులుగా పాల్గొన్నారు. ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ, భరతనాట్యం ప్రమోషనల్ కంటెంట్ చలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు.. క్రైమ్ కామెడీ నా ఫేవరేట్ జోనర్ అని అన్నారు. చాలా ఆసక్తికరమైన కథ అన్నారు. చాలా మంది ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈసినిమాకు పనిచేస్తున్నారని చెప్పారు. వివేక్ సాగర్ చాలా అద్భుతమైన సంగీతం ఇచ్చారన్నారు. నిర్మాతలకు ఈచిత్రం మంచి విజయం అందించాలని కోరుకుంటున్నానని అన్నారు. దాదాపు అందరూకొత్తవాళ్లతో ఈసినిమాను చేశామన్నారు. ఈసినిమా మా అందరి కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచిందని, ఈచిత్రం పెద్ద విజయం సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో హీరో సూర్యతేజ ఏలే, దర్శకుడు కెవిఆర్ మహేంద్ర, సీనియర్‌నటి జీవితా రాజశేఖర్, హీరోయిన్ శివాత్మిక, హీరోయిన్ మీనాక్షి గోస్వామి, నిర్మాత పాయల్ సరాఫ్, హీరో నవదీప్, దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య, దర్శకుడు విరించి వర్మ, నిర్మాత అభిషేక్ అగర్వాల్, నిర్మాత మధుర శ్రీధర్‌రెడ్డి, ధని ఏలే తదితరులు మాట్లాడారు.

# బాబీ డియోల్ మూవీ కోసం భారీసెట్

నటసింహ నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బాబీ కాంబినేషన్‌లో ఓసినిమా రాబోతోంది.. ప్రస్తుతం ఈసినిమాలోని ఓకీలక యాక్షన్ సీక్వెన్స్ కోసం భారీసెట్స్ వేస్తున్నట్టు తెలిసిందఇ.. ఈ సీక్వెన్స్ విలన్ బాబీ డియోల్ పాత్రతోనే స్టార్ట్ అవుతుందని టాక్.. ఈచిత్రంలో బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నారు. ఏప్రిల్ రెండోవారం నుంచి బాలకృష్ణ, బాబీ డియోల్‌లపై యాక్షన్‌సీక్వెన్స్‌ను చిత్రీకరించనున్నారు.. ఈసినిమాలోని యాక్షన్ విజువల్స్ కూడా వండర్ ఫుల్‌గా ఉంటాయని, ఇప్పటికే దర్శకుడు బాబీ తెలిపారు. ముఖ్యంగా బాలయ్య గెటప్ అండ్ సెటప్ చాలాథ్రిల్లింగ్‌గా ఉంటుందని తెలిసింది. ఈచిత్రంలో ఊశ్వరి రౌతేలా, బాబీ డియోల్, చాందిని చౌదరి ముఖ్యపాత్రల్లో నటిస్తునాననరు. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ పతాకంపై నాగవంశీ, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌పై సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు.



## లక్ష్మీపురంలో ఒడియా కళాకారుల ప్రాంతీయ సమావేశం



కంచిలి, మార్చి 31 ప్రభాతవార్త

కుమ్మరినౌగాం పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో లిమ్మేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఒడియా కళాకారుల మహాసంఘం ప్రాంతీయ సమావేశం ఖగేశ్వర గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో నివాసముంటున్న ఒడియా కళాకారులకు గృహవసతి, కళాకారుల పెన్షన్, విద్యార్థులకు పాఠశాలల్లో ఒడియా పాఠ్యాంశాలు ఉచిత సరఫరా, మృదంగం, కంజర, డోలక్, హార్మోనియం, ఇత్యాది కళా పరికరాలు అందివ్వాలని ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం 46 మంది ఆంధ్రాలో నివాసముంటున్న ఒడియా కళాకారులకు గుర్తింపు కార్డులను సంఘం తరపున అందజేయడం జరిగింది. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ తిరుపతి సాహు,సురేష్‌కుమార్ పాణిగ్రాహి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కుమార్ నాయక్, సుభాష్ రోషన్ సాహు, నల్ల నీలకంఠం, జలంధర్‌సాహు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన శ్రీవిజ్ఞాన్ విద్యార్థులు

కంచిలి, మార్చి 30 ప్రభాతవార్త



గత పది సంవత్సరాలుగా జవహర్ నవోదయ జాతీయ స్థాయి పరీక్ష ఫలితాల్లో శ్రీ విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు విజయ పరంపర కొనసాగిస్తున్నారు. ఆదివారం విడుదలైన జవహర్ నవోదయ జాతీయ స్థాయి పరీక్ష ఫలితాల్లో పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని కాలవ జ్యోష్న ఎంపికైంది. ఇప్పటి వరకు 32 మంది విద్యార్థులు నవోదయ జాతీయ ప్రవేశ పరీక్షకు ఎంపిక కాబడ్డారు. ఈ విజయం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా, కరస్పాండెంట్ ఆదినారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థినికి అభినందనలు తెలిపారు. అలాగే కంచిలి ప్రాథమిక పాఠశాల నుంచి నర్తు రామ్‌రన్వీర్, కంబాల మహిత్‌రెడ్డి, ఇంటెనుక కౌశిక్‌లు ఆదివారం విడుదలైన నవోదయ ఫలితాల్లో చక్కని ప్రతిభ కనబరిచారు. వీరికి శిక్షణ ఇచ్చిన నల్లాన రవిని ఎంఈఓ సప్పటి శివరాంప్రసాద్, చిట్టిబాబు, పాఠశాల హెచ్ఎం రెల్ల కామరాజు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ వంకల దుర్యోధన, పాఠశాల సిబ్బంది జె.భగవతిరావు, ఢిల్లేశ్వరరావు, బాసంతి, శంకరరావు, నాగరత్నం, డి.భాగ్యంలు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## నవోదయకు ఎంపికైన గాయత్రి స్కూల్ విద్యార్థి

వీరఘట్టం, మార్చి 31 ప్రభాతవార్త



మండల కేంద్రం వీరఘట్టంలోని శ్రీగాయత్రి స్కూల్‌లో కోచింగ్ తీసుకుంటున్న వడ్డి జీవన్ దీక్షిత్ ఇటీవల జరిగిన నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలో ఎంపికై ఘన విజయం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ లోకేష్ ఆదివారం విలేకర్లకు తెలిపారు. మండలంలోని విక్రమపురం గ్రామానికి చెందిన వడ్డి సతీష్‌కు మార్ కుమారుడు తమ పాఠశాలలో ప్రత్యేకంగా నవోదయ కోచింగ్‌ను తీసుకున్నాడని ఆయన తెలిపారు. ఈ విద్యార్థికి తమ పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా తర్ఫీదునిచ్చి నవోదయ పాఠశాలకు ఎంపికయ్యే విధంగా కృషి చేశారన్నారు. పాఠశాల ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే ఇంతటి ఘన విజయాన్ని సాధించిన జీవన్ దీక్షిత్‌కు కరస్పాండెంట్ లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయ బృందానికి కూడా ఆయన ప్రశంసించారు. భవిష్యత్తులో తమ పాఠశాల ద్వారా మరిన్ని విజయాలు సాధించి ఇటు విద్యార్థులకు,అటు తల్లిదండ్రులకు మంచి గుర్తింపును తీసుకొస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## అచ్చెన్నాయుడికి మాతృవియోగం

శ్రీకాకుళం, మార్చి 31 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు మాతృమూర్తి, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు నాన్నమ్మ కళావతమ్మ (90) తన నివాసంలో వృద్ధాప్యం కారణంగా ఆదివారం నిమ్మాడలోని తన స్వగృహంలో ఆమె తుది శ్వాస విడిచారు .కళావతమ్మకు సంతానం ముగ్గు రు ఆడపిల్లలు,నలుగురు మగపిల్లలు. కళావ తమ్మ కుమారులు ఎర్రన్నాయుడు,హరివరప్రసాద్,ప్రభాకరరావు డిఎస్పీ, అచ్చె న్నాయుడు.కళావతమ్మ మృతితో ఆ కుటుంబంతో పాటు గ్రామమంతా శోకసం ద్రంలోమునిగిపోయింది.ఆమె భౌతికకాయానికి సోమవారం దహన సంస్కారాలు నిర్వహించను న్నారు.

## వాలంటీర్ల అంశమై ఈసీ పునరాలోచన చేయాలి

### స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, మార్చి 31 ప్రభాతవార్త

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏర్పాటు చేసిన వాలంటరీ వ్యవస్థపై ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచన చేయాలని శాసనసభాపతి తమ్మినేని సీతారాం కోరారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ వాలంటీర్లు సర్వీస్‌మోటోతో పని చేస్తున్నారని అటువంటి వారి సేవలు ప్రభుత్వానికి ఉపయోగ పడుతున్నాయని అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం వలన ఒక్కసారిగా సేవలకు సంక్షోభం ఏర్పడుతుందని గుర్తు చేశారు. దీనిపై ఎన్నికల కమిషన్ పునరాలోచన చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు అందించడమే వాలంటీర్ల లక్ష్యమని అన్నారు. సంస్థను ఏర్పాటు చేసి 15 రోజుల నాటికి వాలంటీర్లపై ఫిర్యాదు చేయడం అటువంటి సంస్థలకు తగదన్నారు. ఫిర్యాదు చేసే నిమ్మగడ్డ రమేష్‌కుమార్ ఆయన సమయంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలు చేస్తూ దోషిగా చేతులు కట్టుకుని నిలబడే వ్యక్తి అని ఆరోపించారు. ఇటువంటి వాటిని కమీషన్ ఎందుకు పరిశీలనలోకి తీసుకోలేదని అన్నారు. ప్రజలకు సేవ చేస్తుంటే చూసి ఓర్వలేక కోర్టుల ద్వారా అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమన్నారు. వారి కుటుంబాల ఆవేదన పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. వాలంటీర్లు వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కొంత మంది కుట్రలు పన్నుతున్నారని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో తగదని అన్నారు. వ్యక్తులపై విషం చిమ్మే విధానాలు విడనాడాలని సేవా పరులైన వాలంటీర్ల అంశమై పునరాలోచన చేయాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ వాలంటీర్లను ఎన్నికల విధులు నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం ప్రభుత్వం ఏర్పాటు చేసే వ్యవస్థను అడ్డుకోవడమే అన్నారు. దీంతో కుట్రలు చేసేవారు ఎవరో మేలు చేసే వారు ఎవరో ప్రజలకు అర్థమైందని రానున్న ఎన్నికల్లో ఆ ప్రభావం ఉంటుందని తెలిపారు.

## జనసేన నాయకులకే టికెట్ ఇవ్వండి

వీరఘట్టం, మార్చి 31 ప్రభాతవార్త



జనసేన పార్టీ టికెట్ జనసేనలో ఉన్న పార్టీ నాయకులకే ఇవ్వాలని ఉత్తరాంధ్ర జనసేన నాయకులు, తూర్పుకాపు సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బిపినాయు డు, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు సభ్యత్వ వాలంటీర్ మత్స పుండరీకంలు అన్నారు.ఆదివారం వారు విలేకర్ల తో మాట్లాడారు. పొత్తులో భాగంగా పాలకొండ నియోజకవర్గం జనసేనకి కేటాయించిన సంగతి తెల్సిందే. కానీ ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో నాయకులు జనసేన పార్టీలో చేరుతాము మాకు టిక్కెట్ ఇవ్వాలని కోరుతున్నారు. ఇది ఎంత వరకు సమంజసమని వారన్నారు. తెలుగుదేశం పార్టీలో జయకృష్ణ వర్గం, పడాల భూదేవి వర్గం ఉన్నాయి. వీరిద్దరిలో ఎవరికి టిక్కెట్ ఇచ్చినా ఒక వర్గం పని చేయదు కనుక, జనసేనపార్టీ సమన్వయకర్త, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, గిరిజన నేత నిమ్మల నిబ్రంకు ఇవ్వాలని వారు కోరారు. పాలకొండ టిక్కెట్ వర్గపోరుకి వద్దు-జనసేన పార్టీ ముద్దు, వర్గపోరుకు వద్దు-నిమ్మల నిబ్రంకి ముద్దు అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సాయిపవన్, ప్రేమ్‌కుమార్, జామి అనిల్ పాల్గొన్నారు.

## ఆస్తిపన్ను బకాయిలు వసూళ్ల పేరిట మోసం

ఇచ్ఛాపురం, మార్చి 31 ప్రభాతవార్త

సైబర్ నేరగాళ్లు మోసం చేయడంలో రోజుకో కొత్త పుంతలు తొక్కుతున్నారు. తాజాగా మున్సిపల్ కమిషనర్ పేరిట ఆస్తిపన్ను బకాయిలు చెల్లించాలని మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఆర్థిక సంవత్సరం చివరిరోజు కావడంతో డైలీమార్కెట్ జంక్షన్ వద్ద గల లొల్లీ ఫ్యాషన్స్ యజమాని బత్తుల నాగరాజుకు ఫోన్ చేసి ఆస్తిపన్ను బకాయి చెల్లించాలని తెలిపారు. ఆఫీసుకు వచ్చి చెల్లిస్తామని చెప్పగా సిబ్బంది అంతా వసూళ్ల కోసం బయట ఉన్నారని ఫోన్‌పే చేయాలని నెంబర్ ఇవ్వడంతో 1050 రూపాయలు ఫోన్‌పే చేశారు. అపరాధ రుసుంగా మరో 570 రూపాయలు చెల్లించాలని చెప్పారు. అనంతరం పరిశీలించగా మోసపూరిత కాల్‌గా గుర్తించారు. ఇలా మున్సిపాలిటీ పరిధిలో సుమారు ముగ్గురు వరకు బాధితులు ఉన్నారు. ఈ విషయమై కమిషనర్ ఎన్.రమేష్ తమ దృష్టికి వచ్చిందని లిఖితపూర్వకంగా ఫిర్యాదు తీసుకుని పోలీసులకు సమాచారం ఇస్తామని చెప్పారు.

## సంక్షేమం, అభివృద్ధి సమపాలలో కొనసాగాలంటే తిరిగి జగనే సీఎం కావాలి

### ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, మార్చి 31 ప్రభాతవార్త

రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిలో సాగాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అప్రతిహతంగా కొనసాగాల్సిన ఆవశ్యకత ఉందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆదివారం ఆముదాలవలస మండలం మునగవలస పంచాయతీ పరిధిలోని మునగవలస, దన్నానపేట,సంత కొత్తవలస గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని ఏపీ స్పీకర్, స్థానిక వైఎస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ఈ నియోజకవర్గ పరిధిలో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాల పత్రికను ప్రజలకు అందించి ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లోనూ పయనిస్తూ సంక్షేమ పాలనపరంగా అన్ని వర్గాల ఆదరాభిమానాలను చురగొందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం నాలుగు మూల స్తంభాలుగా పరిపాలన కొత్తపుంతలు తొక్కిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెరెడ్డి సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని పనులను వైసీపీ ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అన్నింటిని అమలు చేయడంతో పాటు ప్రజలకు వాగ్దానాలు ఇవ్వని పనులు కూడా చేపట్టడం జరిగిందని సభాపతి వివరించారు. సంక్షేమ రాజ్య స్థాపన జగనన్నతోనే సాధ్యపడిందని, దేశంలో మరే రాష్ట్రంలోనూ అమలు జరగలేని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో అమలు సాగుతుందన్నారు. ఇంటి ముంగిటకే పాలన తీసుకొచ్చేందుకు సచివాలయ వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి దేశంలో అగ్రగామిగా నిలిచామన్నారు. కులం, మతం, రాజకీయాలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ నాయకుడు చేయని విధంగా రాష్ట్రానికి అన్ని రంగాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధితో ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శరీరమూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, నాయకులు దన్నాన సత్యనారాయణ, అజయ్‌కుమార్, రవి, బగాది ఎర్రమనాయుడు, రాయి చిన్నారావు, ఎన్ని రామచంద్రరావు, పరపతి సంఘం అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, గొంటి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో వలంటీర్లపై ఆంక్షలు సరి కాదు

ఇచ్ఛాపురం, మార్చి 31 ప్రభాతవార్త



వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయరాదంటూ ఎలక్షన్ కమిషన్ ఆంక్షలు విధించడం సరికాదని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. విలేకర్లతో మాట్లాడుతూ వికలాంగులు, వృద్ధులు వేసవికాలంలో పింఛన్లు తీసుకునేందుకు ఇబ్బందులు పడతారని చెప్పారు. తెలుగుదేశం నాయకులు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అంతకు ముందు 5 మరియు 6 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. 8వ వార్డులో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే ప్రతినిధి పిరియా విజయ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, పట్టణ పార్టీ అధ్యక్షులు బలివాడ ప్రకాష్ పట్నాయక్, కౌన్సిలర్లు పల్లంటి మధుమూర్తి, పరపటి మంజులత, సుగ్గు ప్రేమ్‌కుమార్, తేజేశ్వరరావు, సాలిన ఢిల్లీరావు, హిరమణి బెహరా, ప్రత్తి అన్వేష్, పరపటి కోటి, జగన్నాయకులు,పిలక సంతు,కాళ్ల మనోజ్, కాళ్ల సత్యం, నీలాపు ఢిల్లీ, చాట్ల లోహిదాసు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఈస్టర్ సండే ప్రార్థనలు



ఇచ్ఛాపురం, మార్చి 31 ప్రభాతవార్త

ఏసుక్రీస్తు శిలువ వేసిన శుభ శుక్రవారం తర్వాత మూడవ రోజు ఆయన కళ్లు తెరవడంతో ఆయన రాకను కాంక్షిస్తూ ఈస్టర్ సండే ప్రార్థనలు నిర్వహించారు. గొల్లవీధి ఆంధ్రా బాపిస్టు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఫాస్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు ప్రత్తి విజయ్‌కుమార్, ఎంవిఎస్ఎన్ మూర్తి, గోపాలరావు, వెంకటేష్, లక్ష్మీనారాయణ, జోష్‌కుమార్, వీరకుమార్, శివరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మంచి జరిగితే సహించలేని బాబుకు అవ్వాతాతల ఉసురు తగులుతుంది

### మంత్రి డాక్టర్ సీదిరి



కాశీబుగ్గ, మార్చి 31 ప్రభాతవార్త

పేదలకు మంచి జరిగితే సహించలేని బాబుకు అవ్వాతాతల ఉసురు తగులుతుందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ఆదివారం పలాసలోని ప్రగతిభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో మంత్రి డాక్టర్ సీదిరి మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ నుంచి వచ్చిన ప్రత్యేక ఉత్తర్వులు చూశామని, వలంటీర్లు ఎవరూ పింఛన్లు పంచరాదని, మొబైల్ ఫోన్లను సచివాలయాలకు అందించాలని, వాలంటీర్లు ఎవరూ సేవలు అందించరాదని దాని సారాంశమని మంత్రి అన్నారు. వలంటీర్లపై ఫిర్యాదులు ఇచ్చింది నిమ్మగడ్డ రమేష్ చౌదరి అని, ఈ నిమ్మగడ్డ రమేష్ చౌదరి గతంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా ఉండేవారని, ఉన్నతమైన పదవిలో ఉన్నప్పటికి చంద్రబాబు కోసం మాత్రమే పని చేశాడని మంత్రి తెలిపారు. బీసీలకు ఉన్న రిజర్వేషన్ ఉండకూడదని సర్పంచ్ ఎన్నికల్లో బీసీలపై విషం చిమ్మాడని ఆయన అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఒక్కటంటే ఒక్క ఇంటిస్థలం ఇచ్చిన సంఘటన లేదని కానీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రంలో ప్రతి పేదవాడి సొంత ఇంటి కల సాకారం చేశారని ఆయన అన్నారు. ఇంటివద్దే సేవలందిస్తున్న వాలంటీర్లపై విషం చిమ్మడం తగదని, కోవిడ్ సమయంలో ఇదే నిమ్మగడ్డ, చంద్రబాబులు ఇంటిలో కూర్చుని ఉంటే వాలంటీర్లు ప్రాణాలకు తెగించి పని చేశారని ఆయన అన్నారు. చంద్రబాబు పాలనలో అవ్వాతాతలకు సరైన పింఛను ఇవ్వకపోగా జన్మభూమి కమిటీ సభ్యుల వద్ద మోకరిల్లి చేతులు కట్టుకునేలా చేశాడని అధికారం కోసం ఆర్భాటం తప్పా చంద్రబాబు ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని అటువంటప్పుడు చంద్రబాబుకి అధికారి దేనికని ప్రశ్నించారు. విద్య, వైద్యం మరియు పారిశ్రామిక రంగాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తే పద్నాలుగేళ్ల ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చేసిన నీకు చెప్పుకోవడానికి ఏముందని చంద్రబాబుని ప్రశ్నించారు. అవ్వాతాతల ఉసురు నీకు తగులుతుందని, మరో నెల పదిహేను రోజుల్లో ఈ దరిద్రం శాశ్వతంగా మన రాష్ట్రంలో రూపు మాపేందుకు ప్రజలందరూ సిద్ధం కావాలని మంత్రి డాక్టర్ సీదిరి పిలుపునిచ్చారు.

## మధుకర్‌జీని మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ బిజెపి నేత 'సిరిపురం'

### బిజెపి రాష్ట్రష అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరితో భేటీ అయిన సిరిపురం



కొత్తూరు, మార్చి 31 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ బీజేపీ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) మధుకర్‌జీతో పాతపట్నం నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకుడు సిరిపురం తేజేశ్వరరావు భేటీ అయ్యారు. ఈ మేరకు సిరిపురం ఆదివారం విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మధుకర్‌జీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఇటీవల బీజేపీలో చేరిన సిరిపురం తేజేశ్వరరావు గత నాలుగు రోజులుగా ఢిల్లీలోని బీజేపీ జాతీయ నాయకత్వాన్ని ఇతర నాయ కుల్ని కలిసి వారి ఆశీస్సులు తీసుకు న్నారు. ఆదివారం సిరిపురం ఢిల్లీ నుంచి నేరుగా విజయవాడ చేరుకుని పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని కలిసి వారి మార్గదర్శకత్వం పొందారు. పాతపట్నం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో కాషాయ జెండా ఎగురవేయడమే తన లక్ష్యమని పార్టీ బలోపేతానికి రాష్ట్ర నాయకత్వం నుంచి అవసరమైన దిశా నిర్దేశం చేసి సహాయ



సహకారాలు అందించాలని మధుకర్ జీని సిరిపురం తేజేశ్వరరావు కోరారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్ని విధాల రాష్ట్ర నాయకత్వం అండగా ఉంటుందని మధుకర్ జీ తేజేశ్వరరావుకు భరోసా ఇస్తూ పలు సూచనలు అందించారు. అలాగే బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరిని సిరిపురం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సిరిపురం ఆమెతో మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పని చేస్తానని హామీని ఇస్తూ అందుకు తగిన సహాయ సహకారాలు రాష్ట్ర, కేంద్రస్థాయి నాయకులు అందించాలని పార్టీ అధ్యక్షులు పురందేశ్వరిని సిరిపురం కోరారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి మీ వంతు కృషి చేయండి తప్పక మా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆమె సిరిపురం తేజేశ్వరరావుకు భరోసా ఇచ్చినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా సిరిపురం రాకతో జిల్లాలో బీజేపీకి కొత్త ఊపు వచ్చిందన్న ఊహాగానాలు ఇటీవల ఊపందుకున్నాయని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# శ్రీకాకుళం వార్త



## జగన్ రుణం తీర్చుకోవడానికి వాలంటీర్లు రాజీనామా



కాశీబుగ్గ, మార్చి 31 ప్రభాతవార్త

వలంటీర్లుకు ఉన్న విధులను తప్పించేందుకు చంద్రబాబు ఎప్పటి నుంచో చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా ఇప్పుడు నిమ్మగడ్డ రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎలక్షన్ కమిషన్ తాజాగా విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం వలంటీర్లుకు ఇచ్చిన పరికరాలను సచివాలయంలో అందజేసి తమ విధులను కూడా రెండు నెలల పాటు పక్కన పెట్టడాన్ని నిరసిస్తూ మళ్లీ జగన్‌ని సిఎం చేయడానికి పలాస మండలం బొడ్డపాడు వలంటీర్లు మూకుమ్మడి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ జగన్ మాకు గౌరవించి వాలంటీర్‌గా సేవ చేసే అవకాశం ఇచ్చిన జగన్‌కు సహాయం చేయడానికి ఉపయోగపడని ఈ వలంటీర్ పోస్టు మాకు అక్కర్లేదని అందుకే మేము స్వచ్ఛందంగా రాజీనామా చేసి జగన్ గెలిపించుకోవడానికి మా వంతు సహాయం చేస్తామని ప్రకటించారు.

## 29 మద్యం బాటిళ్లు స్వాధీనం... వ్యక్తిపై కేసు నమోదు

రేగిడి, మార్చి 31 ప్రభాతవార్త



మండలం మజ్జిరాముడుపేట జంక్షన్ వద్ద ఓ వ్యక్తి మద్యం విక్రయిస్తుండగా పట్టుబడ్డాడని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై ఈ.శ్రీనివాస్ తెలిపారు. వివరాల్లోకి వెళితే మజ్జిరాయుడిపేట జంక్షన్ వద్ద ఓ వ్యక్తి మద్యం విక్రయిస్తుండగా పట్టుబడ్డాడని ఇతను వద్దనుంచి 29 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.ఈ వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం రాజాం కోరుటకు తరలించనున్నట్లు తెలిపారు. ఎస్సై శ్రీనివాస్‌తో పాటు హెడ్ కానిస్టేబుల్ శ్రీను, కానిస్టేబుల్ శివ ఉన్నారు.

## నిస్సహాయస్థితిలో ఉన్న స్నేహితురాలికి ఆర్థికసాయం



ఇచ్ఛాపురం, మార్చి 31 ప్రభాతవార్త

స్థానిక బ్రాహ్మణవీధికి చెందిన సుమిత్ర నంద అనే మహిళ 17ఏళ్ల క్రితం పక్షవాతం వచ్చి మంచాన పడింది. ఐదేళ్ల క్రితం కోమాలోకి వెళ్లింది. ఆమెకు తిరిగి స్పృహ రావడంతో 2000వ సంవత్సరం 10వ తరగతి సీ సెక్షన్ విద్యార్థుల బృందం తోటి స్నేహితురాలి పరిస్థితి సుకుని67,500 రూపాయలు ఆర్థికసహాయా అందించారు.గతంలో కూడాఈమెకు ఆర్థికసాయం చేశారు.ఆమెను ఆదుకోవాలని స్నేహితులు కోరారు.

## పట్టించుకోని గెయిల్ ఇండియా

### చోద్యం చూస్తున్న ఆర్‌అండ్‌బి అధికారులు పొలాల్లోకి దూసుకుపోయిన కారు రహదారి మధ్యలో ఏర్పడిన రంధ్రం

సంతబొమ్మాళి, మార్చి 22 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల కేంద్రం పాలేశ్వర స్వామి ఆలయం సమీపంలో ప్రధాన రహదారిపై ఏర్పడిన పెద్ద గొయ్యిని తప్పించబోయి ఒక కారు గత రాత్రి పొలాల్లోకి దూసుకుపోయింది. అయితే ఎవరికి ఎలాంటి గాయాలు కాకుండా ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఇటీవల గెయిల్ ఇండియా కంపెనీ యాజమాన్యం గ్యాస్ పైపులైన్ కోసం తవ్వకాలు చేయడంతో రహదారి మధ్యలో గొయ్యి ఏర్పడింది. ప్రమాదం పొంచి ఉందని తెలిసినా అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంతబొమ్మాళి-బోరుభద్ర రహదారి మధ్యలో పెద్దగొయ్యి ఏర్పడి వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా గెయిల్ ఇండియా సిబ్బందికి తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ రహదారిలో వెళ్లే వాహనాలకు ప్రమాదం పొంచి ఉందని పలుమార్లు పత్రికలు హెచ్చరించాయి. నిత్యం ఈ రహదారిలో బస్సులు, లారీలు, ఆటోలు తిరుగుతుంటాయి. ఎవరైనా అదమర్చి వాహనాలు నడిపితే గోతిలో పడాల్సిందే. ఇటీవల గెయిల్ ఇండియా కంపెనీ యాజమా న్యం గ్యాస్ పైప్‌లైన్ కోసం కాలువలు తవ్వివే శారు.ఈ పైపు లైన్ కోసం ప్రధాన రహదారులు రోడ్లు తవ్వకుండా అండర్ గ్రౌండ్ డ్రిల్లింగ్ జరిపి పైపులు వేశారు.అయితే ఈ అండర్ గ్రౌండ్‌లో తవ్విన చోట రహదారి కుంగిపోయి పెద్ద గొయ్యి ఏర్పడింది.ప్రస్తుతం దీనిపై చెట్టు కొమ్మలు వేసి ప్రమాదం జరగకుండా కొంత మంది యువకులు తాత్కాలిక చర్యలు చేపట్టారు.ఇంత ముందు ఇక్కడ రహదారి కుంగిపోయి రంధ్రం పడితే రహదారులు, భవనాలు శాఖ అధికారులు సూచనల మేరకు గెయిల్ ఇండియా అధికారులు సూచనల మేరకు గెయిల్ ఇండియా కంపెనీ యాజమాన్యం కాంక్రీట్‌తో పూడ్చివేశారు. మళ్లీ దానిపక్కనే రోడ్డు మధ్యలో రంధ్రం ఏర్పడింది. ఇది పడి నెల రోజులు అవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యం భారీ వాహనాలతో నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై ప్రమాదం జరగకుండా ఏర్పడిన గుంతను పూడ్చే చర్యలు చేపట్టాలని వాహన చోదకులు, స్థానికులు కోరుతున్నారు.

## జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

సోంపేట, మార్చి 31 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ మండలం మాకన్నపురం పంచాయతీ పరిధిలో గల ఉప్పరిపేట, కొర్రాయిపేట, కటియా గ్రామాల్లో ఇంటింటా ఎన్నికలు ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, అభివృద్ధి రాష్ట్ర వ్యాప్తంగా చేస్తూ జనరంజకమైన పాలన అందిస్తున్నారు. మళ్లీ రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా మరొకసారి అవకాశం ఇస్తే ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉంటారని రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని అన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాకన్నపురం పంచాయతీ పరిధిలో ఉప్పరిపేట, కొర్రాయిపేట, కటియ గ్రామాల్లో గడపగడపకు వెళ్లి ప్రలకు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మన దాస్, మండల పార్టీ అధ్యక్షులు శిలగాన భాస్కరరావు, మండల జెసిఎస్ అధ్యక్షులు బుద్ధాన శ్రీకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు రౌతు విశ్వనాథం, సర్పంచ్ అభ్యర్థి బతకల సతీష్, ఎంపీటీసీ అభ్యర్థి బతకల పాపారావు, మాజీ సర్పంచ్ బదకల మోహనరావు, ఎన్.తులసీరావు, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చెన్నాయుడుకు మాతృవియోగం

కోటబొమ్మాళి, మార్చి 31 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు కింజరాపు అచ్చెన్నాయుడు మాతృమూర్తి కళావతమ్మ (90) ఆదివారం తన స్వగృహం నిమ్మాడలో అనారోగ్యంతో మృతి చెందారు. శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు ఈమె నాన్నమ్మ. ఈమెకు దివంగత నేత ఎర్రన్నాయుడు, హరివరప్రసాద్, ప్రభాకరరావు (పోలీస్ అధికారి) అచ్చెన్నాయుడులు కుమారులు. ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. సోమవారం ఉదయం నిమ్మాడలో దహన సంస్కారాలు జరుగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈమె మృతి పట్ల తన స్వగ్రామంతో పాటు పరిసర ప్రాంత గ్రామాలన్నీ శోకసముద్రంలో మునిగిపోయాయి.

1-4pg10.qxd:1-4pg10.qxd 1/1/02 6:00 AM Page 1



# సన్‌రైజర్స్‌పై గుజరాత్ టైటాన్స్ విజయం

## అనూహ్యంగా తడబడిన హైదరాబాద్ జట్టు



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా జరిగిన 12వ మ్యాచ్‌లో మరో ఐదు బంతులు మిగిలి ఉండగానే సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 6 పరుగులు, 7 వికెట్ల తేడాతో 168 పరుగులు చేసి గుజరాత్ టైటాన్స్ జట్టు విజయం సాధించింది. దీంతో గుజరాత్ టైటాన్స్ రెండో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. సొంత మైదానంలో గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు దంచుకున్నారు. లక్ష్య ఛేదనకు దగిన గుజరాత్ ప్రారంభం నుండి పక్కా ప్రణాళికతో ఆడింది. ఓ వైపు రెండు కీలక వికెట్లు పడినా బౌండరీలతో విరుచుకుపడ్డారు. ఇంపాక్ట్ ప్లేయర్ సాయి సుదర్శన్ 36 బంతుల్లో 45 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్, డేవిడ్ మిల్లర్ 27 బంతుల్లో 44 పరుగులు, 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో ధాటిగా ఆడి అద్భుత ఇన్నింగ్ ఇచ్చారు. సన్‌రైజర్స్ హైదారాబాద్ నిర్దేశించిన 162 పరుగుల ఛేదనలో ఓపెనర్లు శుభ్‌మన్ గిల్ 28 బంతుల్లో 36 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్, వృద్ధి మన్ సాహాలు 13 బంతుల్లో 25 పరుగులు, ఒక ఫోరు, 2 సిక్స్‌లతో ధనాధన్ ఆడారు. అచ్చొ చ్చిన మైదానంలో గిల్ మరింత ప్రమాదరకంగా కనిపించాడు. ఇద్దరూ తొలి వికెట్‌కు 36 పరుగులు జోడించారు.

ఆ తర్వాత కాసేపటికే గిల్‌ను మయాంక్ బుట్టలో వేసుకున్నాడు. తదుపరి విజయశంకర్ 11 బంతుల్లో 14 పరుగులు, 2 పోర్లు చేసి 168 పరుగులతో సన్‌రైజర్స్ హైదరాబాద్ లక్ష్యాన్ని ఛేదించారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలోనే రికార్డు స్కోరు కొట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు గుజరాత్‌తో పోరులో మాత్రం అనూహ్యంగా తడబడింది. బ్యాటింగ్‌కు స్వర్గధామమైన అహ్మదాబాద్ పిచ్‌పై పరుగులు చేయడానికి అవస్థలు పడింది. ఏ ఒక్క బ్యాటరూ 30 పరుగులు దాట లేక వెల్లకిల్లపడ్డారు. అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్ ప్రారంభించింది. తొలి నుండి సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తడబడుతూనే బ్యాటింగ్ చేసి యువ బ్యాటర్లు చివరి వరకూ పోరాడటంతో అతి కష్టం మీద 8 వికెట్ల నష్టానికి 162 పరుగులు మాత్రమే చేయగలిగింది. గుజరాత్ టైటాన్స్ బౌలింగ్‌ధాటిని ఎదుర్కోలేక టాపార్డర్ చేతులెత్తేశారు. 34పరుగులకే మయాంక్ 16 పరుగులతో ఔట్ అయినా, అభిషేక్ జతగా హెడ్ 19 పరుగులు మాత్రమే చేశాడు.

దాంతో పవర్ ప్లేలోనే కమిన్స్ సేన వికెట్ నష్టానికి 56 పరుగులు చేసింది. ఆ తర్వాత నూర్ అహ్మద్ సూపర్ డెలివరీతో హెడ్‌ను బౌల్డ్ చేశాడు. అక్కడతో వికెట్ల పతనం మొదలైంది. కమిన్స్ సేకు షాక్ తగిలింది. విధ్వంసక ఆటగాళ్లు అభిషేక్ శర్మ 29 పరుగులతోను, క్లాసెన్ 24 పరుగులు, మర్క్రమ్ 17 పరుగులతో సరిపెట్టడంతో భారీ స్కోరు చేయలేకపోయారు. చివర్లో కుర్రాళ్లు అబ్దుల్ సమద్ 29 పరుగులతో నాటౌట్‌గాను, షహబాజ్ అహ్మద్ 22 పరుగులు చేసి పోరాడారు.



# మియామి ఓపెన్ టెన్నిస్‌లో బోపన్న ఆల్ టైమ్ రికార్డు

## 44 ఏళ్ల వయసులో 1000వ టైటిల్ సాధించిన ఘనత

**న్యూఢిల్లీ:** భారత్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న అద్భుతాలు చేస్తూ విజయాల బాటలో పరుగులు పెడుతున్నాడు. తాజాగా డబుల్స్ విభాగంలో మియామి ఓపెన్ టైటిల్‌ను సొంతం చేసుకుని బోపన్న ఆల్ టైమ్ రికార్డును సృష్టించాడు. సహచరుడు మాథ్యూ ఎబ్డెన్‌తో కలిసి మియామి ఓపెన్ ఫైనల్‌లో క్రొయేషియా ప్లేయర్ ఇవాన్ డొడిక్-అమెరికన్ ప్లేయర్ ఆస్టిన్ క్రాజిసెక్‌పై 6-7, 6-3, 10-16 తేడాతో విజయం సాధించాడు. దీంతో 44 ఏళ్ల వయస్సులో 1,000 టైటిల్ సాధించిన ఆటగాడిగా రోహన్ రికార్డు నమోదు చేశాడు. కొద్ది నెలల క్రితమే మాథ్యూ ఎబ్డెన్‌తో కలిసి ఆస్ట్రేలియా ఓపెన్ టెన్నిస్ మెన్స్ డబుల్స్ టైటిల్‌ను కైవసం చేసుకున్న భారత్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న ఇప్పుడు ఈ విజయంతో మరోసారి రికార్డులకు ఎక్కాడు. అంతేకాకుండా లియాండర్ పేస్ తర్వాత తొమ్మిది ఏటీపీ మాస్టర్స్ 1,000 ఈవెంట్ల ఫైనల్స్‌కు చేరిన రెండో భరత్ టెన్నిస్ ఆటగాడిగాను బోపన్న నిలిచాడు. కాగా మియామి ఫైనల్‌లో రోహన్ జోడీకి గట్టి పోటీనే ఎదురైంది. డొడిక్-ఆస్టిన్ మొదటి రౌండ్‌ను గెలిచారు. అయినా సరే ఎలాంటి వత్తిడికి గురి కాకుండా రెండో రౌండ్‌లో రోహన్-ఎబ్డెన్ దూకుడుగా ఆడి 10-6 తేడాతో మూడో రౌండ్‌లో విజయం సాధించి టైటిల్‌ను పట్టుకున్నాడు. ఈ మధ్యే ఆస్ట్రేలియా ఓపెన్ టెన్నిస్ మెన్స్ డబుల్స్ టైటిల్‌ను భారత్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న కైవసం చేసుకున్నాడు. ఫైనల్లో ఆస్ట్రేలియన్ ప్లేయర్ ఎబ్డెన్‌తో కలిసి ఆడిన బోపన్న, ఇటలీ జోడి సిమోన్-వాహసోరి జోడిపై జయభేరి మోగించారు. తద్వారా తొలిసారి పురుషుల డబుల్స్ గ్రాండస్లామ్ టైటిల్ నెగ్గిన ఆటగాడిగా భారత్ వెటరన్ ఆటగాడు బోపన్న నిలిచాడు. అతి పెద్ద వయస్సులో ఆస్ట్రేలియా గ్రాండ్ స్లామ్ నెగ్గిన ఆటగాడిగానూ 43 ఏళ్ల బోపన్న రికార్డులు తిరగరాశాడు. 60 ప్రయత్నాల్లో విఫలమైన బోపన్న ఇప్పుడు అందరినీ ఆశ్చర్యపరుస్తూ 61వ ప్రయత్నంలో మెన్స్ డబుల్స్ టైటిల్‌ను సాధించాడు.

# ఏప్రిల్‌లో టి-20 వరల్డ్ కప్‌కు భారత్ జట్టు ఎంపిక




**న్యూఢిల్లీ:** వెస్టిండీస్, అమెరికా వేదికలుగా జూన్ నెలలో జరిగనున్న ప్రతిష్టాత్మక టీ 20 ప్రపంచ కప్ టోర్నీ కోసం సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఈ వరల్డ్ కప్ టోర్నీ కోసం ఏప్రిల్ ఆఖరి వారంలో భారత్ జట్టును ఎంపిక చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. జట్టు ప్రకటనకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ మే నెల 1వ తేదీని చివరి తేదీగా ప్రకటించింది. ఒక వేళ టీమ్‌లో ఏమైనా మార్పులు, చేర్పులూ చేయాలనుకుంటే మే 25వ తేదీ వరకూ అవకాశం కల్పిస్తూ నిర్ణయించింది. ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తో సెంట్రల్ కాంట్రాక్టు ప్లేయర్లతో పాటు, పలువురు యువ క్రికెటర్లు బిజీగా ఉన్నారు. ఏప్రిల్ నెలాఖరుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో తొలి దశ మ్యాచ్‌లు పూర్తవుతాయి. అప్పటి లోగా క్రికెటర్ల ప్రదర్శన, ఫిట్‌నెస్, ఫామ్‌ను పరిగణనలోకి తీసుకుంటూ జట్టు ఎంపిక ఉంటుందని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ వర్గాలు వెల్లడించాయి.

# పాక్ క్రికెట్ జట్టుకు కొత్త కెప్టెన్‌గా బాబర్ ఆజం

## బాధ్యతలు చేపట్టిన స్టార్ బ్యాటర్

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ క్రికెట్ జట్టులో మరోసారి కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. పాక్ మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ బాబర్ ఆజామ్ తిరిగి జట్టు కెప్టెన్‌గా నియమిస్తూ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బాబర్ తిరిగి జట్టు కెప్టెగా బాధ్యతలు స్వీకరించినట్లు పాక్ క్రికెట్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. సెలక్షన్ కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేసిన మీదట బాబర్ ఆజామ్ తిరిగి జట్టు సారథిగా నియమించినట్లు తెలియచేసింది. దీంతో జూన్‌లో ప్రారంభమయ్యే టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో పాకిస్థాన్ జట్టును ముందుకు నడిపించడంలో బాబర్ కీలకంగా వ్యవహారించనున్నాడు. టీ 20 ఫార్మాట్‌తో పాటు, వన్డే ఫార్మాట్‌కు సైతం తానే నాయకత్వం వహించనున్నట్లు వెల్లడించింది. కాగా ఇటీవల జరిగిన వన్డే వరల్డ్ కప్ టోర్నీలో పాకిస్థాన్ పేలవ ప్రదర్శన చేసింది. దానికి బాధ్యత వహిస్తూ బాబర్ అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీని వదులుకోవాల్సి వచ్చింది. మెగా టోర్నీ వైఫల్యంతో బాబర్ స్థానంలో టీ 20లకు కెప్టెన్‌గా ప్రధాన పేసర్ షాహిన్ ఆఫ్రిది కెప్టెన్సీలో న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లిన పాకిస్థాన్ అక్కడ టీ 20 సిరీస్‌లో 4-1తో దారుణంగా ఓడిపోయింది. మరోపక్క షాహిన్ ఆఫ్రిది కెప్టెన్సీలో పాకిస్థాన్ సూపర్ లీగ్‌లోనూ పూర్తిగా విఫలమయ్యాడు. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తీసుకున్న కెప్టెన్సీ మార్పు నిర్ణయాలపై అప్పట్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే పాకిస్థాన్ క్రికెట్ బోర్డును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తదుపరి పరిణామాల నేపథ్యంలో ఇటీవల పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు కొత్త చీఫ్‌గా మొహ్సిన్ నఖ్వీకి పగ్గాలు అప్పగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. మరో రెండు నెలల్లో ప్రారంభం కానున్న టీ 20 వర్డ్ కప్‌ను దృష్టిలో ఉంచుకుని బాబర్ ఆజామ్‌కు తిరిగి కెప్టెన్సీ బాధ్యతలను అప్పగించారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దు కోవాలని సూచిస్తూ జట్టు కూర్పు, కెప్టెన్సీపై కొత్త నిర్ణయాలను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. సెలక్షన్ కమిటీ సిఫారసు మేరు బాబర్ ఆజామ్‌ను వన్డే, టీ 20 లకు పాకిస్థాన్ క్రికెట్ జట్టు తరపున నాయకత్వ బాధ్యతలు అప్పగించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది.





# స్పెయిన్ వేదికగా మెరిసిన భారత్ గ్రాండ్ మాస్టర్ ప్రణీత్

**న్యూఢిల్లీ:** స్పెయిన్ వేదికగా జరిగిన ఫెజర్నెస్ స్లో బ్లిట్జ్ చెస్ టోర్నీలో భారత యువ గ్రాండ్ మాస్టర్ ఉప్పాల ప్రణీత్ టైటిల్ విజేతగా నిలిచాడు. ఈ టోర్నీలో ప్రణీత్ 6/7 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచాడు. చాంపియన్ షిప్‌లో ఓటమి ఎరుగని ప్రణీత్ అద్భుత ప్రదర్శన కనపరచాడు. ఐఎమ్‌లు గున్నార్, అక్సెల్ 5.5/7 స్కోర్లతో ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. మరోవైపు టీమ్ చాంపియన్ షిప్‌లో జీఎం ప్రణీత్, సిద్దాంత్ మహాపాత్ర, దుష్యంత్, మోక్ష్ అమిత్‌తో కూడిన భారత బృందం రెండో స్థానంలో నిలిచింది.

# నేటి నుంచి మారనున్న క్రెడిట్ కార్డు రూల్స్

**ముంబై, మార్చి 31:** నేటి నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమైంది. మార్చి 31తో 2023-24 ఆర్థిక సంవత్సరం ముగిసిపోయింది. ఈ క్రమంలో బ్యాంకింగ్ రంగంలో కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి. కొన్ని నియమాలు, నిబంధనల్లో మార్పులుంటాయి. ఈ క్రమంలోనే భారతదేశంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి ప్రధాన క్రెడిట్‌కార్డు జారీదారులు తమ విధానాలకు, ముఖ్యంగా రివార్డ్ పాయింట్లు, లాంజ్ యాక్సెస్ ప్రయోజనాలకు సంబంధించి గణనీయమైన మార్పులను తీసుకువస్తున్నట్లు ప్రకటించాయి. ఇతర ప్రైవేట్ బ్యాంకులు కూడా మార్పులు చేసే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో ఎస్‌బిఐ, ఐసిఐసిఐ, ఎస్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డుకు సంబంధించిన కొత్త మార్గదర్శకాలు ప్రకటించాయి. భారతదేశపు అతిపెద్ద బ్యాంకు ఎస్‌బిఐ తన క్రెడిట్ కార్డు రివార్డ్ పాయింట్ విధానాన్ని మార్చింది. బ్యాంకు అందించే క్రెడిట్ కార్డుల శ్రేణి కోసం ఛార్జీల చెల్లింపులపై రివార్డ్ పాయింట్‌లు కొత్త ఆర్థిక సంవత్సరం అంటే ఏప్రిల్ 1 నుంచి నిలిచిపోనున్నాయి. ఇలా ఛార్జీల చెల్లింపులపై రివార్డులందించే కార్డుల జాబితాలో ఆరమ్, ఎస్‌బిఐ ఎలైట్, సింప్లీ క్లిక్ ఎస్‌బిఐ వంటి కార్డులున్నాయి. కాంప్లిమెంటరీ ఎయిర్ పోర్ట్‌లాంజ్ యాక్సెస్ కోసం ఐసిఐసిఐ బ్యాంకు నిబంధనలను మార్చింది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే త్రైమాసికంలో రూ.35వేల థ్రెషోల్డ్ ఖర్చు చేసిన తర్వాత మాత్రమే వినియోగదారుడు ఆ తర్వాతి త్రైమాసికంలో కాంప్లిమెంటరీ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్‌కు అర్హులు అవుతారు. కొత్త నియమాలు కోరల్ క్రెడిట్ కార్డు, మేక్ మై ట్రిప్ ఐసిఐసిఐ బ్యాంకు ప్లాటినం క్రెడిట్‌కార్డుతో సహా వివిధ ఐసిఐసిఐ బ్యాంకు క్రెడిట్‌కార్డులకు వర్తిస్తాయి. ఎస్ బ్యాంకు కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి దేశీయ లాంజ్ యాక్సెస్ ప్రయోజనాలను అందించే విధానాన్ని కూడా మార్చింది. రాబోయే త్రైమాసికంలో లాంజ్ యాక్సెస్ పొందడానికి క్రెడిట్ కార్డు కస్టమర్లందరూ ప్రస్తుత త్రైమాసికంలో కనీసం రూ.10వేల ఖర్చు చేయాల్సి ఉంటుంది. యాక్సిస్ బ్యాంకు తన మాగ్నస్ క్రెడిట్ కార్డు రివార్డ్ ఆదాయాలు, లాంజ్ యాక్సెస్‌కి సంబంధించిన నియమాలను మార్చింది. మాగ్నస్ కార్డ్ వార్షిక రుసుములో మినహాయింపు ఇప్పుడు రద్దు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం బీమా, బంగారం, ఇంధన వర్గాలపై ఖర్చు చేయడానికి రివార్డు పాయింట్లు ఇకపై అందుబాటులో ఉండవు. ఇది మాత్రమే కాదు, దేశీయ విమానాశ్రయాల లాంజ్ యాక్సెస్ ప్రోగ్రామ్‌లో కూడా బ్యాంకు మార్పులు చేస్తుంది. దీని కింద గత మూడు నెలల్లో కస్టమర్లు కనీసం రూ.50వేల ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ కొత్త నిబంధనలు ఏప్రిల్ 20 నుంచి అమల్లోకి వస్తాయి. దేశీయ, అంతర్జాతీయ లాంజ్‌ల కోసం కాంప్లిమెంటరీ గెస్ట్ సందర్శనల సంఖ్య కూడా కేలండర్ సంవత్సరానికి 8 నుంచి 4కి తగ్గించింది.




# పెరుగుతున్న నిరుద్యోగిత రేటు: ఐఎల్‌ఒ

**ముంబై, మార్చి 31:** ప్రపంచవ్యాప్తంగా ఆయా కంపెనీలు తమ సిబ్బందికి లేఆఫ్స్ ప్రకటిస్తున్నాయి. ఖర్చులు తగ్గించుకోవాలని భావించడమే కాకుండా ఉద్యోగుల్లో నైపుణ్య లేమిని కారణంగా చూపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జాబ్ మార్కెట్లో ఆఫర్లు లేక వేతన జీవులు సతమతమవుతున్నారు. కాగా ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ తాజాగా రిలీజ్ చేసిన రిపోర్ట్ దేశంలో పరిస్థితి తీవ్రతకు అద్దంపడుతోంది. భారత్‌లో ఉన్నత విద్యావంతులు ఎక్కువ శాతం నిరుద్యోగులుగా మారే ప్రమాదం ఉందని ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ ( ఐఎల్‌ఒ) హెచ్చరించింది. ఎటువంటి పాఠశాల విద్యలేని వారి కంటే బాగా చదువుకున్న యువకులే కొలువు విషయంలో తీవ్ర నిరుత్సాహపడాల్సి వస్తుందంటూ కీలక నివేదిక విడుదల చేసింది. దేశంలో గ్రాడ్యుయేట్ల నిరుద్యోగిత రేటు 29.1 శాతంగా ఉన్నట్లు ఐఎల్‌ఒ పేర్కొంది. సెకండరీ విద్య కలిగిన యువకుల్లో ఇది 18.4 శాతం ఉన్నట్లు తెలిపింది. అయితే చదవడం లేదా రాయడం రాని వారిలో నిరుద్యోగిత రేటు కేవలం 3.4శాతం మాత్రమే ఉన్నట్లు లెక్కగట్టింది. అంటే ఉన్నత విద్యావంతులు దాదాపు 9రెట్లు ఎక్కువగా ప్రమాదాన్ని ఎదుర్కోనున్నట్లు స్పష్టం చేసింది. 'ఇండియా యువతలో ప్రధానంగా నిరుద్యోగం ఒక సమస్యగా ఉంది. ప్రత్యేకించి సెకండరీ స్థాయి లేదా అంతకంటే ఎక్కువ విద్యను కలిగి ఉన్న కాలక్రమేణా తీవ్రమైంది' అని ఐఎల్‌ఒ ఆందోళన వ్యక్తం చేసింది. శ్రామికశక్తి నైపుణ్యాలు, మార్కెట్లోని ఉద్యోగాల మధ్య చాలా అసమతుల్యత ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. పాఠశాల విద్యావ్యవస్థలో డొల్లతనం కాలక్రమేణా ఆర్థిక అవకాశాలకు ఆటంకం కలిగిస్తుందని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రాఘురామ్ రాజన్ చేసిన హెచ్చరికలను ఐఎల్‌ఒ రిపోర్టు సమర్థించింది. 'దేశీయ యువతలో నిరుద్యోగం రేటు ఇప్పుడు ప్రపంచస్థాయిలో కంటే ఎక్కువగా ఉంది. కొత్తగా విద్యాభ్యాసం పూర్తి చేసుకుని ఉద్యోగం కోసం సిద్ధమైన యువతకు వ్యవసాయేతర రంగాలలో తగిన వేతనంతో కూడిన ఉద్యోగాలను భారత ఆర్థిక వ్యవస్థ సృష్టించలేక పోయింది. పెరుగుతున్న నిరుద్యోగ రేటుకు ఇది ప్రముఖ కారణంగా తయారైంది' అని ఐఎల్‌ఒ పేర్కొంది.





# ఇపిఎఫ్ విత్‌డ్రా చేసి హోమ్ లోన్ చెల్లింపు..

**ముంబై, మార్చి 31:** గృహ రుణం అనేది లాంగ్ టర్మ్ లోన్. సాధారణ రుణాలతో పోలిస్తే ఇది ఎక్కువ కాలం కొనసాగుతుంది. దీంతో సహజంగానే రుణదాలకు తిరిగి కట్టాల్సిన వడ్డీ భారీ మొత్తంలో ఉంటుంది. సాధ్యమైనంత త్వరగా లోన్ తిరిగి చెల్లించి విముక్తి పొందాలని అందరూ భావిస్తారు. సాధ్యమైనంత త్వరగా లోన్ తిరిగి చెల్లించి విముక్తి పొందాలని అందరూ భావిస్తారు. ప్రావిడెంట్ ఫండ్‌ను ఉద్యోగుల డీఫాల్ట్ సేవింగ్స్‌గా భావించవచ్చు. ఎందుకంటే సిబ్బంది వేతనంలో 12శాతాన్ని ప్రతి యజమాని నేరుగా ఇపిఎఫ్‌ఒకి జమచేయాల్సి ఉంటుంది. దీనిపై ఉద్యోగులకు వడ్డీ లభిస్తుంది. దీని ఉద్దేశం రిటైర్‌మెంట్ అయినప్పటికీ గృహ రుణం చెల్లింపు వంటి ప్రత్యేక పరిస్థితుల్లో కొంతమొత్తాన్ని ఉపసంహారించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. సాధారణంగా గృహ రుణాల ముందస్తు చెల్లింపుల కోసం చాలా మంది ఈ ప్రావిడెంట్ ఫండ్‌ను వినియోగిస్తుంటారు. అయితే 10యేళ్ల పాటు చందా చెల్లిస్తేనే ఇలా చేసేందుకు అర్హత లభిస్తుంది. ఐదేళ్ల తర్వాత విత్‌డ్రాచేసే మొత్తంపై పన్ను కూడా విధించబడదు. అయినప్పటికీ పిఎఫ్ కార్పస్‌ను ఉపయోగించే ముందు అన్ని అంశాలనూ పరిగణ లోకి తీసుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. పిఎఫ్ వినియోగంపై నిర్ణయం విషయంలో ఉద్యోగి వయసు కీలక పాత్ర పోషిస్తుందని గమనించాలి. 30 యేళ్ల వ్యక్తి ఆ మొత్తాన్ని ఉపయోగించుకున్నా తిరిగి తన రిటైర్‌మెంట్ లోపు మరలా కూడబెట్టే ఆప్షన్ ఉంది. కానీ వయసు పెరిగే కొద్దీ ఈ అవకాశం సన్నగిల్లుతూ ఉంటుంది. అయితే ఇపిఎఫ్‌పై వడ్డీ రేటు హోమ్ లోన్ వడ్డీకి సమానంగా లేదా ఎక్కువ ఉంటే కార్పస్‌ను కదిలించకపోవడం మంచిది. హోమ్‌లోన్ విషయంలో ఎదురవుతున్న ఆర్థిక సవాళ్లను ఎదుర్కొనేందుకు ఫిక్స్ డిపాజిట్లు వంటి ఇతర మార్గాలను ఉపయోగించడం మంచిది. పిఎఫ్ అనేది జీవిత చరమాంకంలో ఆర్థిక స్వాతంత్ర్యం కోసం ఉద్దేశించినది కావడంతో దాన్ని చివరిప్రయత్నంగా మాత్రమే చూడాలి. గృహ రుణాల వడ్డీరేట్లు నిరంతరం పెరుగుతున్న క్రమంలో మాత్రం ఇదొకచక్కటి ఎంపికగా నిలుస్తుంది అనడంలో సందేహం లేదు. అయితే ఏవైనా ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకునే ముందు మీ ఫైనాన్షియల్ అడ్వైజరీ సలహా తీసుకోవడం మంచిది.




# ఎలక్ట్రానిక్ పద్ధతిలో బీమా పాలసీలు

**ముంబై, మార్చి 31:** భారతీయ బీమా నియంత్రణ సంస్థ (ఐఆర్‌డిఎఐ) నుంచి ఓ కీలక అప్‌డేట్ వచ్చింది. ఏప్రిల్ 1 నుంచి అన్ని బీమా పాలసీలు ఎలక్ట్రానిక్ పద్ధతిలో జారీ చేయబడతాయని ప్రకటన వెలువడింది. ఇ-ఇన్సూరెన్స్ ఖాతాగా పిలువబడే సురక్షితమైన ఆన్‌లైన్ అకౌంట్‌లో ఎలక్ట్రానిక్‌గా మీ బీమా ప్లాన్‌లను నిర్వహించనుంది. రాత పని లేకుండా కావాల్సిన సమయంలో డౌన్‌లోడ్ చేసుకునేలా దీన్ని రూపొందించారు. ఈ విధానంలో డాక్యుమెంట్స్ పోగొట్టుకోవడం, కాగితాలు చిరిగిపోవడం వంటి ఇబ్బందుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇఐఎలో ఒకసారి వివరాలను అప్‌డేట్ చేస్తే పాలసీ వివరాలు, పునరుద్ధరణ తేదీలను సులభంగా ట్రాక్ చేయొచ్చు. 'దరఖాస్తు పద్ధతితో సంబంధం లేకుండా అన్ని పాలసీలు ఎలక్ట్రానిక్ రూపంలో జారీ చేయబడడం ఇప్పుడు తప్పనిసరి. ఈ సౌలభ్యంతో పాలసీదారుల పోర్ట్‌ఫోలియోల భద్రత, నిర్వహణ అవసరం గణనీయంగా పెరుగుతుంది' అని నిపుణులు పేర్కొన్నారు. మెజారిటీ ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు మరియు నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలు ఇఐఎ మెకానిజంను ఆమోదించినట్లు తెలిపారు.




# ఐపిఒకు కెనరా రోబెకో అసెట్ మేనేజ్‌మెంట్!

**ముంబై, మార్చి 31:** కెనరా బ్యాంకు మ్యూచువల్ ఫండ్ సబ్సిడరీ పబ్లిక్‌ను తీసుకోవడం ద్వారా కెనరా రోబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (సిఆర్‌ఎఎంసి)లో 13శాతం ఈక్విటీ షేర్లను విక్రయించాలని యోచిస్తోంది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ ద్వారా 13శాతం వాటాను తగ్గించే ప్రక్రియను ప్రారంభించేందుకు ఆమోదం తెలిపినట్లు ఎక్చేంజీలకు దాఖలు చేసిన ఫైల్‌లో ప్రభుత్వ రంగ రుణదాత తెలిపింది. ప్రతిపాదిత ఐపిఒ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం నుంచి ఆమోదానికి లోబడి ఉంటుంది. కెనరా బ్యాంకు గత డిసెంబర్‌లో తన మ్యూచువల్ ఫండ్ అనుబంధ సంస్థను ప్రారంభ వాటా విక్రయం ద్వారా జాబితా చేసే ప్రక్రియను ప్రారంభించడానికి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. కెనరా రోబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ బోర్సులలో లిస్ట్ అయితే ఐదవ లిస్టెడ్ మ్యూచువల్ ఫండ్ హౌస్ అవుతుంది. హెచ్‌డిఎఫ్‌సి అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ, యుటిఐ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఎఎంసి, నిప్పాన్ లైఫ్ ఇండియా అసెట్ మేనేజ్‌మెంట్ ఇప్పటి వరకు లిస్టెడ్ కంపెనీలుగా ఉన్నాయి. కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్ భారతదేశంలో రెండవ పురాతన మ్యూచువల్ ఫండ్‌గా ఉంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.